ఆంధ్రనాటకములు.

కనకతారనాటకం చం॥ శే॥	1- 4	పారిజాతాపహరణము చి॥ ల॥	0- 8
సంగీత లంకాదహనం త్రి॥ సు॥	1-10	ప్రసన్న యాదవము	0- 8
పాదుకా పట్టాభిషేకము	0-12	చతుర చంద్రహాస	0- 8
వేశ్యాహితబోధిని	1- 0	స్వప్న వాసవదత్త	0- 6
వేశ్యామధురం పా॥ III	0- 8	పార్వతీ పరిణయం	0- 6
పాండవజననము రా॥ నా॥	0-10	సంగీత సావిత్రి చ॥ మా॥	1- 0
పాండవప్రవాసము ,,	0-12	సంగీత ప్రహ్లాద	0-12
పాండవోద్యోగము ,,	0-12	కర్ణవిజయము	1- 0
పాండవ విజయము ,,	0-12	పద్మవ్యూహము	1- 0
పాండవాశ్వమేధము ,,	0-12	శ్రీకృష్ణ రాయబారము	0-14
అహల్యాశాపవిమోచనము ,,	0-12	సంగీత శ్రీపాదుకము	0-12
శాంతామతి ,,	0-12	భూలోకరంభ	1- 0
సంపూర్ణ రామాయణము కో॥ సు॥	1- 4	చంద్రకాంత	0-10
సంపూర్ణాంజనేయము ,,	1- 0	శ్రీరామ జననం తి॥ సీ॥	0- 8
బిల్వమంగళచింతామణి చ॥ మా॥	1- 0	[illegible] సారంగధర	1- 6
సంగీత గుణోబరాణి ,,	1- 0	పాదుకాపట్టాభిషేకము	1- 4
విజయభాస్కరము జ॥ ల॥	1- 0	పాంచాలీస్వయంవరము	1- 4
శ్రీరామపట్టాభిషేకము ,,	1- 0	సోమ వార కీచక	1- 4
జయంతజయపాలము బ॥ కో॥	0- 8	ప్రమీలార్జునీయము	1- 4
కుశలవ పట్టాభిషేకము దా॥ గా॥	1- 0	చంద్రహాస	1- 4
పాంచాలీమానసంరక్షణం	1- 0	సావిత్రిచరిత్రము	1- 4
సంగీత మార్కండేయ	0-12	మోహినీ రుక్మాంగద	1- 4
భక్తరామదాసు కే॥ కే॥	1- 0	వరూధిని	1- 4
సంగీత కృష్ణలీల సం॥ కం॥	1- 0	బృహన్నల	1- 4
సంగీత కృష్ణలీల చ॥ మా॥	1- 0	చిరకారి	1- 4
ఊర్వశీశాపవిమోచనము	1- 0	లవకుశ శే॥ కే॥	1- 8
కంఠాభరణము పా॥ ల॥	1- 0	రామదాసు చి॥ గో॥	1- 4
మానవ[illegible]	0-12	చతురచంద్రహాస తో॥ సీ॥	0- 8
గయోపాఖ్యానం చి॥ ల॥	0- 8	పాండవాజ్ఞాతవాసం	0- 8

కందుల గోవిందం,

బుక్సెల్లర్సు అండ్ పబ్లిషర్సు,

బెజవాడ, కృష్ణాజిల్లా.

శ్రీరస్తు.

రాధాకృష్ణ

[నా[illegible] [illegible]స్త్వ [illegible] నాటకము [illegible]చితము.]

ప్రకటనకర్త:

కందుల గోవిందం,

[illegible]

OFFICE OF THE REGISTRAR
5 - JUN 1925
MADRAS

మొదటికూర్పు 1000 ప్రతులు

కాకినాడ.

కొటమర్తి చినరఘుపతిస్వామిగారిచే
కాకినాడ ముద్రాక్షరశాలయందు
ముద్రింపంబడియె.

1925.

కాపీరైటు.]

[వెల రూ 1—0—0

ఈనాటకమునందు వచ్చు పాత్రలు

పురుషులు.

సూత్రధారుడు.

శ్రీకృష్ణుడు—కథానాయకుడు.

నారదుడు.

సునందుడు—శ్రీకృష్ణుని చెలికాడు.

విశారదుడు—పురుషవేషము గైకొన్న శారద.

వృద్ధకంచుకి.

సేవకుడు.

స్త్రీలు.

నటి.

రాధ—కథానాయకురాలు.

శారద }
లలిత } రాధ చెలికత్తెలు.

సత్యభామ—శ్రీకృష్ణుని భార్య.

మంజరి—సత్యభామ చెలికత్తె.

కృతి.

అర్ధాంగీ!

పతిపదాంబుజ సేవయే మోక్షమార్గ మని భావించి, కష్టసుఖములు నాతో సమముగఁ బంచుకొంటివి. నా కేమియుంబున కేదికావలయునో యని, నిరంతరము నా చిత్తము నెఱుంగుచుఁ, బురాకృతకర్మవశమున రెండు సంవత్సరములనుండి, నను వదలకుండఁ దగులగా, ఐశ్వర్యసౌఖ్యభాగ్యభోగంబులకు దూరుఁడనై యున్న నా యవకాశము శక్తిగాకుండ-నీ దేహపాటవము నా సేవకై ధారవోసితివి. సౌశీల్యాది సుగుణంబుల యందుఁ బోడి భామామణులకు శిరోమణి యనిపించుకొంటివి. తల్లిదండ్రుల కిట్టిపుత్రిక, సోదర సోదరీమణుల కిట్టిసోదరి, భర్త కిట్టిసతి, బిడ్డల కిట్టితల్లి, సేవకుల కిట్టిసేవ్యురాలు, నేస్తకత్తెల కిట్టినేస్తకత్తె, లేదని జనవినుతిఁ గాంచితివి. నా శరీర దుర్బలత్వమును, నా కష్టములను, నా దారిద్ర్యమును, మఱచిపోవ నన్ను నిరంతరామోద పరిపూరిత మనస్కునిగఁ జేసిన నీ నిర్మల మోహానురాగలతలను త్రెంపివేసి, నన్ను మఱచిపోయి చి॥ సౌ॥ నా పుత్రిక సీతమ్మను జూచుకొనుచు జీవయాత్రను వెడలదీయుమని తెలిపి, యశాశ్వతములగు నిహలోకసౌఖ్యములు విడిచి, (రక్తాక్షి సం॥ భాద్రపద బ 30, 28 సెప్టెంబరు 1924 ఆదివారము) శ్రీహరి సన్నిధి కేగితివి.

సాధ్వీమణీ! సహస్రజన్మములకైన నీ ఋణము నేను దీర్పఁజాలను. భవదీయ విమలనామ మాచంద్రార్కతారావనీధరస్థాయిగఁ జేయ ఈ "రాధాకృష్ణ" నాటకమును రచించి నీ కంకిత మిచ్చుచున్నాను. గ్రహింపుము.

భూతలంబునఁ బ్రాకిన భవత్కీర్తిలతలు విబుధలోకమునఁ గూడ నల్లుకొని, సప్తర్షిమండలంబును దాటి యావల ధ్రువమండలమువఱకుఁ గూడ నాఁ ప్రాకుఁగాక! శ్రీమన్నారాయణుఁడు నిన్ను మహానందపదమునం దుంచుఁగాక!

ఇట్లు, ద్రోణంరాజు సీతారామారావు.

భూమిక.

ఇంతకుఁబూర్వమే "రాధాకృష్ణ" యను పేర నొక నాటకమును సుప్రసిద్ధ కవీశ్వరులును, నాకు బంధుకోటిలోనివారును నగు మహారాజశ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు రచియించి యున్నారు. అయ్యది పెక్కుస్థలములయందు నాటక సమాజముల వారిచేఁ బ్రదర్శింపఁబడి యాంధ్రలోకమున ఖ్యాతివహించి యున్నదని చెప్పుటకు సందియము లేదు. అట్టి నాటకమునే నేను మరల నెందులకు వ్రాసితినని లోకులు సంశయమును బొందవచ్చును. రచనా విశేషమున శ్రీ పంతులువారిని మించవలయునని తలంపున నేను వ్రాయలేదు. ఈనాటకము వ్రాయుటకుఁ గారణము నాందియందు చదువరులు చూడఁగలరు. కవికల్పనలు అపారము. కవిహృదయము దురవగాహము. వారి నాటకరచనకును, ఈనాటక రచనకును మిగుల భేదము కలదు. ఆంధ్రులు నా నాటకమును సాదరమతిని చిత్తగించి సుగుణమున్న గ్రహింపఁగోరెదను. సుగుణమే లేదందురా! నా నాటకరచన శ్రీలక్ష్మీనరసింహారావు పంతులుగారి నాటకమునకు మఱింత వన్నెఁ దెచ్చును. ఏమయినను రసగ్రహణపారీణులగువారు సదయహృదయులై గుణదోషములను దెలిపినచోఁ బునర్ముద్రణమందు సవరించుకొందును. ఈర్ష్యాసూయాగ్రస్తులగు వారినోటనుండి వెలువడు నుడులకు మాత్రము ప్రత్యుత్తర మీయఁజాలను.

బెజవాడ,
16-3-25

ఇట్లు,
గ్రంథకర్త.

పీఠిక.

సంస్కృతభాషాయుక్తములై గంభీరభావయుక్తములై పండితేతర దుర్గ్రాహ్యములై యున్న ప్రబంధములకంటె సర్వజనసంవేద్యములై ముద్దు లొలుకు తేటతెలుంగునుడికారములతో శోభిల్లు దృశ్యప్రబంధములు (నాటకములు) బహుజనాదరణీయము లగుట వాని విస్తారవ్యాప్తియే వేనోళ్ళఁ జాటుచున్నది. ఈ నాటకరచన మహాకవి కాళిదాసు నాఁటి నుండియుఁ గలదు కాని నేఁడు నవీనముగా వెలువడినది కాదు. ఇట్టి జనోపయుక్తములగు వీని మనపురాణములగు రామాయణ మహాభారతములలోని గాథలు తీసి చక్కని శైలితో నాధునికకవులు రచించుచున్నారు. అంతియేగాక నీతిబోధకములగు కథలను గూడ నాటకములుగ వ్రాసి మన ఆంధ్రభాషావధూటి కమూల్యములగు భూషణములు సమర్పించుచున్నారు. అట్టి ఆధునిక కవులలో శతాధిక గ్రంథకర్తలును నాటక సరస్వతి బిరుదాంకితులును సహజ కవితావిలాసులు నగు శ్రీ ద్రోణంరాజు సీతారామకవిగారు చేయు భాషాసేవ నిరుపమానము. వీరు భారతనాటకములకును సంపూర్ణరామాయణాద్యనేక నాటకములకుఁ గర్తలగుటయేగాక నీతిబోధకములగు పెక్కుగ్రంథముల రచించిరి. అవ్వాని గవర్నమెంటు - పాఠశాలలఁ బఠనీయగ్రంథములుగా నుంచఁబడుటచే వాని ప్రాశస్త్యము వేఱుగ వ్రాయఁబనిలేదని తలఁచెద.

నాక తాళీయముగ వారి యీ రాధాకృష్ణ నాటకమును వీరు రచించుకాలమున వినెడి భాగ్యము లభించెను. ఇందలి కథావస్తు

శృతియు రసపోషణము విస్తరించి చే లిఖించుటకు నానా మరింది గ్రహించి యానందింతురుగాక! శృంగారభక్తిరసములకుఁ బరస్పర విరోధమను లోకాపవాదమున కిసుమంతయు నెడమీయక వారి. నిజ పవమాన ప్రజ్ఞావిశేషమున మిగుల వందముగా జతకూర్చి చదువరుల కత్యానందము గూర్చునట్లు లిఖించిరి. ఇందలి రాధాకృష్ణుల సంభాషణ చదివినచో తీరవలెను. ఇంతకుమున్ను మహాకవి వచసిన ప్రభుసన్మానము లను బండిత సన్మానములను లిఖించి మీరు నిరుగు గ్రంథకర్తల్లే రసవత్తరగ్రంథసముదాయము లిఖించి భాషాసేవఁ జేయుటకుఁ బర మేశ్వరుఁడు వారికి నాయురారోగ్యైశ్వర్యముల నిచ్చుగాక యని కోరుచున్నాను.

శ్రీయుతులగు శనకాల గోవిందము ప్రభృతు లిట్టి యుపయుక్త గ్రంథములను ప్రకటింపఁజేయుచుండుట ప్రశంసనీయము. ఈ నాటకరాజము ప్రదర్శనార్హమై చదువరులకెల్లఁ బాఠకులకభిరుచిఁ గల్గించుట వాస్తవము.

బెజవాడ,
16-3-25.

ఇట్లు,
ప్రతాప వెంకటేశ్వరకవి,
శతావధాని.

నాంది.

తే. గీ. ప్రాణనాథుఁడ వీవె దైవంబ వీవె
యఖిలలోకగురుఁడ వీవె యనుచు భక్తిఁ
దను భజించిన జ్ఞాని రాధానభూటి
నేలు గోపాలబాలకుం డేలు మిమ్ము.

తే. గీ. మునిజనామర ఘనశిరోభూషణములు
దైత్యసంహారణములు రాధాలలామ
మానసాభరణము లట్టి మదనజనకు
చరణములు, మిమ్ము సతతంబు సాకుఁ గాత.

[నాంద్యంతమున]

సూత్ర—(ప్రవేశించి సభ్యులను జూచి తనలో) ఈ సభ్యులు కాలహరణమునకు సైరింపఁజాలని విధము తోఁచుచున్నది. కావున సత్వరముగ నేను కార్యముదెస వర్తింపవలయును. (తెరవంకఁ జూచి) ప్రేయసీ! నీయలంకార మింకను బూర్తికాలేదా?

నటి—(ప్రవేశించి) ఆర్యపుత్రా! ఆలస్యమునకు క్షమింపుఁడు.

సూత్ర—క్షమించవలసినంత దోషము నీయందేమున్నది. సభ్యులు మన నాటకప్రదర్శనమునకై నిరీక్షించుచుండుటం జేసి, నిన్నుఁ దొందర పెట్టితిని.

నటి—ఇప్పు డిచ్చటఁ గూడియున్న సభ్యు లందఱును సకలకలావిశారదులు. వీరి యుల్లములు రంజిల్లఁ జేయుట కష్టమే.

సూత్ర—నీవు చెప్పినమాట నిశ్చయమే. అదియుంగాక శృంగార భక్తిరససంయుతమైన నాటకము ప్రదర్శింపుమని వీరి యాజ్ఞ.

నటి—(నవ్వుచు) బాగున్నది. ఒకదాని కొకటి సంబంధము లేదే !

సూత్రి—అట్లంటి వేమి?

నటి—శృంగారభక్తిరససంయుత మన్న నవ్వు వచ్చినది. ఈ రెంటికిని మైత్రి యెట్లు కలుగును. శృంగారమునకు భక్తి దూరము- భక్తికి శృంగారము దూరము.

సూత్రి—వెఱ్ఱిదానా ! అట్లు దలఁపరాదు. శృంగార మపారమై- తుదకు భక్తిసాగరమున ముంచి వేయును సుమా !

నటి—ఓహో ! ఇందలి రహస్యమును నేను గనుఁగొనలేక పోయితిని. అట్లయిన నిప్పుడు మీరు ప్రదర్శింపఁదలఁచిన నాటక మేది?

సూత్రి—నాందియందుఁ గొంచెము సూచించితిని. చదువుకొన్నదానవు గ్రహింపలేక పోయితివా !

నటి—రాధ చరిత్రమా. ఏమీ! మిగుల శ్రీమనంది పేర్కొంటిరే. మంచి కథయే మీకు దొరికినది.

సూత్రి—రాధ విషయ మంత తృణీకరించితి వేమి?

నటి—

మ. అల బృందావనమందు నిచ్చలులు హాస్యంబాడినన్ వింతగాఁ
దలిదండ్రుల్ వలదంచుఁ బల్కినను జిత్తంబందు సిగ్గిల్లకే
బలుచందంబుల దేవకీసుతునితో వర్తించు రాధామహో
జ్జ్వలపాత్రీచరిత్రికా ! యిపుడు సభ్యశ్రేణి హర్షించుటల్.

రాధ మహాజారిణి యని కదా జనాభిప్రాయము.

సూత్రి—పాపము శమించుఁగాక ! రాధ చిత్తతత్త్వమును సామాన్యులెఱుంగఁ జాలక యట్లు పలుకుదురు. విద్యావతివి నీవుగూడ మూఢమతి వైనందులకు విచార మగుచున్నది.

మ. అలఘుప్రజ్ఞుల యోగమార్గముల సత్యర్థించు యోగీశ్వరా
వలి కైనన్ ఘనదుర్లభుం డయిన దేవ స్తవ్యచారిత్రి నా

జలజాతేక్షణ వరరాధికానతి మహా॥జ్ఞానప్రపత్తిక్రియన్
నిలుపన్ జాలెను జిత్తమాయమున సదా॥ నిర్నిద్రభక్త్యాత్మయై.

సర్వము శ్రీకృష్ణమయముగ భావించి తన సర్వస్వమును శ్రీకృష్ణభగవానున కర్పించి కృతార్థురాలయిన యారాధ చరిత్రము నిఖిలలోకపావనమైనదని యెఱుంగుము. ఆ రాధ భువనమోహనుండైన గోపాలదేవుని యెడలఁ జూపించిన- మోహము- అనురాగము- శృంగారము- వేయేల? సర్వము భక్తియుంచే భావింపుము. అట్టి పవిత్ర చరిత్ర కథనే నేఁడు ప్రదర్శించి సభ్యుల కానందము గలుగఁజేయుదము.

నటి—ఆర్యా! కవుల లేఖిని కడ్డము లేదు. జారిణి బతివ్రతగను, బతివ్రతను జారిణిగను జేయఁగలరు!

సూత్ర—అది వట్టిమాట.

తే. గీ. సహజముగ భక్తి విజ్ఞాన॥ సద్గుణాళి
జన్మతో రానివారు గా॥ చాల! యెవరు
కూర్చినాగాని నమ్మరే॥ కుజనులెవరు
మంచిబోధ యొనర్చిన విన॥రు! యనుఁగాక.

నటి—నాథా! మననాటకమునకుఁ గర్త యెవ్వరో వినవచ్చునా?

సూత్ర—నటీ! గ్రంథకర్త మనకుఁ జిరపరిచితుఁడే. శతాధికగ్రంథకర్తయని మనవా రాతనికిఁ బేరిడిరి. జ్ఞాపకమునకు వచ్చినదా!

నటి—ఓహో! మధ్వకుల సంజాతుఁడును, ద్రోణమరాజ వంశక్షీర జలధిపూర్ణసుధాకరుఁ డగు నారాయణరాయపుత్త్రుఁడును, వంకుమళ్ళ రాఘవరాయతనూజయగు సీతమాంబాగర్భముక్తాఫలంబును, తిరుపతి వేంకటేశ్వర కవీంద్ర ప్రియశిష్యుఁడును నగు సీతారామకవియా!

సూత్ర—అవును.

నటి—మఱచితిని. ఆర్యా! ఈనాటకము నిదివఱకే యొక సుప్రసిద్ధ కవీశ్వరుఁడు రచించి యున్నాడే. మరల నీవేల వ్రాయుట కేమి యవసరము వచ్చినది?

సూత్ర—నీ వెట్టిప్రశ్నమునకు నేను ప్రత్యుత్తర మీయఁజాలను; కాని దీనికిని దానికిని సంబంధ మేమియు లేదు. కవుల కల్పన లపారము; కవిహృదయము దురవగాహము. అయినను నిట్టిది, రచించుటకు నాకుఁ దెలిసిన కారణ మొకటి యున్నది. తనతోఁ బాటు కష్టసుఖములఁ బంచుకొనినకాంత- అరకాలు తడి గాకుండ యహర్నిశలు తన్ను సేవించిన భర్తృప్రియాచరణ- పక్షణుంగున కేది కావలయునో యని నిరంతరము తన మానసంబున మెలంగిన సుశీల- తన వ్రేళ్ళఁ జూపింపఁబడక యరుంధతి కీతి నొప్పిన పరమసాధ్వి- యర్ధాంగి, యైన యనంత లక్ష్మి నరసమాంబా వియోగమునకు వగచుచుఁ, దత్పవిత్ర నామము నాచంద్రార్కతారావనీశరధిస్థాయిగ వెలయఁజేయు, నీగ్రంథకర్త యీ నాటకమును వ్రాసి, యామెకుఁ గృతి నొసంగెను—(ఇంచుక యూరకుండి) ఇఁక కాలహరణము వలదు. నీవు రాధ పాత్ర ధరింపవలయును.

నటి—మీరాగు కృష్ణుఁడు కాగా!

సూత్ర—అది తరువాత—ముందు నీవు సిద్ధము కావలయును. పదము.

(నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

శ్రీరస్తు.

రాధాకృష్ణ

ప్రథమాంకము

రంగము:—బృందావనము.

[ఉద్యానవనమున రాధ ప్రవేశము.]

రాధ—(శ్రీకృష్ణుని నుద్దేశించి) హా! గోపాలకృష్ణా! సకలసద్గుణగరిష్ఠా! నీజననంబుచే ధన్యత వహించిన యీ బృందావనము- నీపాదాంకములచే బావనమైన యీ బృందావన ప్రాంత ప్రదేశములు- నీవిహారంబున కామోదమందుచు, నిరంతరము నీరాకకై! యెదురుచూచుచు, స్వాగతం బొసంగు యమునా నదీతీరస్థసైకతస్థలులు నీవు లేకుండుటచేఁ జిన్నఁబోయి యున్నవి. నీ వేణుగానము శ్రవణములయం దిప్పటికినిఁ బ్రతిధ్వనించుచునే యున్నది. నీ వెప్పుడు గోకులంబున కరుదెంతువు? ఎప్పుడీ రాధను గృతార్థురాలిగ నొనర్తువు? బాల్యమాదిగ తనచిత్తము నీపైన నిల్పియుంచిన యీరాధను- పరులు శంకించినను జంకుగొంకులు లేక, మనోవాక్కాయ కర్మములయందు నిన్ను నమ్మియున్న యీ రాధను- తోడికాంతలు పరిహాసమాడినను, లక్ష్య

ముసేయక నీవెంట నంటి తిరుగుచు నీలమేఘశ్యామసుందర దేహుండవగు భవదీయాలింగనసౌఖ్యమే మోక్షపదమని భావించిన యీ రాధను- నిరంతరము భవదీయదివ్యమూర్తి హృదయరత్నపీఠమున నిలుపుకొని పూజించుచుండు నీ రాధను- శైశవంబునఁగూడ నన్నుఁజుచు నిన్నుఁబాయక లీలలై నీవు గోపాలకబాలురం గలిసి బృందావనప్రదేశంబున గోవులఁ గాచుచుండు నప్పుడు, చాటుగనో మాటుగనో నీకడ కరుదెంచి, నీ దివ్యమంగళవిగ్రహమును సందర్శించి మోదమం దిన యీ రాధను- శరద్రాత్రులయందు నిన్నుఁ గూడి విహరించుచు, నీ మురళీగానామృతమును గ్రోలి బ్రహ్మానందమును బొందిన యీ రాధను—కృష్ణా! విడువ న్యాయమా? దేవా! నీయెడబాటునకు నే నోర్వఁగలనా? రాధాకృష్ణుఁ డను పేరు సార్థకముఁ జేసికొనవా?

తే. గీ. రాధకును మాధవునిపైన ♦ గాఁదు మధిక
మక్కు నా మీఁపై నలసితి ♦ నమ్మి యుంటి
ననుచు జగమెల్ల నాడు వాక్యంబు నిలుప
రావ? యేలవా? రాధికాప్రాణనాథ!

వసుదేవదేవకీతనయా! సకల కలుషహరణములు, నిఖిలామరమౌని శిరోభూషణములు, లక్ష్మీలలనాహృదయాభరణములు, ఖలదైత్యసంహరణములు, ఆశ్రితరక్షణములు నగు నీదివ్య చరణముల సేవ నాకుఁ గరుణించు రమ్ము. శీతాతపంబుల కోర్చి, మహారణ్యప్రదేశములయందుఁ గుటీరంబుల నిర్మించుకొని, యనేకవిధముల పరమ నిష్ఠలఁ బూని తపంబొనర్చు మహనీయు లగు మునులైనను నీమహామహిమ నెఱుంగ శక్తులుగారు. అట్టిచో అబలను- అజ్ఞానచిత్తను- అగు నే నెఱుంగ శక్యమగునా? జననమాదిగ నీవు మహాప్రభావము గలవాఁడవే!

శా. నందుం డాత్మసుతుండ వీ వనుచు నా♦నందించెఁ దా; నంతకున్
ముందే వావసుదేవుఁ డల్లి పరమా♦మోదంబునుం గాంచె; నీ
చందం బిద్ధర చిత్రలీల లివి ని♦స్సందేహ మెల్లాను గో
విందా! నీదగు మోహజాలములు కా♦వే బాలగోపాలకా!

సీ. పూతనావిషదుగ్ధ♦ములఁ గ్రోలి దానిని
యమునిఁ జేరఁగ బంపి ♦ నందువలనఁ
బహువాల్గు భువనముల్ ♦ ముదమూర నోటిలో
సమ్మతిఁ జూపించి ♦ నందువలన
గాళీయఫణిఫణా♦గ్రప్రదేశంబున
నాట్యంబు సల్పిన ♦ యందువలన
గోవర్ధనం బెత్తి ♦ గో గోప గోపికా
బృందంబు రక్షించి ♦ నందువలన

తే. గీ. కంసదానవుఁ జంపి లో♦కములఁ గాచి
యలఘుశౌర్యము జూపించి ♦ నందువలన
నాదినారాయణస్వామి ♦ వగుటఁ దెలిసె
భక్తసంత్రాణశీల! గో♦పాలబాల!

దేవా! నాకీ ప్రపంచసౌఖ్యములతోఁ బనిలేదు. బంధుజనములతోఁ బనిలేదు. కృష్ణుఁడే ప్రాణనాథుఁడు, కృష్ణుఁడే నాదైవము, అని నమ్మియున్న నన్ను రక్షింపుము. నిరంతరము నాహృదయమున వసింపుము.

మ. కలనైనన్ సులభంబుగాదు భవదా♦కారంబు వీక్షింప, న
న్నలినప్రోద్భవముఖ్యదేవతల కై♦నన్ దేవ! మల్లోచనో
త్పలసాఫల్యము గాఁగ సంతతము నీ♦ భద్రాయితాస్యేందుమం
డలిఁ జూపించుచునుండుమా కరుణ దీ♦నవ్రాతచింతామణీ!

కృష్ణా! "జననీజన్మభూమిశ్చ స్వర్గాదపిగరీయసి" యను వాక్యము నెఱింగిన మహానుభావుఁడవే. రాధయందుఁ బ్రేమ లేకపోయినను నీజన్మ

స్థల మగుగోకులమందైన నభిమానము లేకపోయెనా? జన్మభూమిని జూచుటకైన వచ్చి నాకు నీదర్శన మీయరాదా? సాక్షాద్భగవంతుఁడ వైన నీవు మధురయం దున్నను, బృందావనమున నున్న నా మొఱ నీకు వినుపించుచునే యుందును.

శా. గంధేభేంద్రుఁడు నీకు బ్రావఁగ మహాగ్రాహంబు తత్పాదముల్
బంధింపం ధృతిఁ దూలి ముక్తికితరోపాయంబు లేకే జగ
ద్బంధున్ నిన్నుఁ దలంపఁ జక్రమున నవ్వైరిన్ మహోదగ్రగ
ర్వాంధుం ద్రుంచి గజంబుఁ గాచితివి దేవా! దీనచింతామణీ!

ఎక్కడ వైకుంఠపురము! ఎక్కడ కరిరాజు మకరిచే బాధింపఁ బడిన ప్రదేశము! కరిరాజు పెట్టినమొఱ వినియే కదా నీవు రక్షింపవచ్చితివి? అట్లే మోహానురాగభక్తిపూరిత మైన మదీయప్రార్థనము నీకు వినిపించుట లేదా? వినిపించి, నీదర్శనము నాకొసంగఁదలంచ, రుక్మిణి మొదలగు కాంతలు వారించుచుండిరా? తక్కినవారి విషయ మెట్లుండి నను నిన్ను వారింపఁగల సామర్థ్యము సత్యభామయొద్దనే యున్నది నీవు సాత్రాజితీయాజ్ఞాపరిపాలకుఁడవు కదా! దుర్వాసునకుఁ దుల్య యగు సత్యభామ నిన్నసుగు కదలనీయదు కదా!

[శారద ప్రవేశించును.]

శార—(రాధను జూచి) రాధా! ఏంతపని జేసితివి?

రాధ—శారదా! వచ్చితివా! నే నేమి చేసితిని?

శార—చెప్పకుండ నెక్కడకు వచ్చుటయే. ఇంతకంటెఁ గావలసిన దేమున్నది?

రాధ—అది పొరబాటే మన్నింపుము. నా మానసచోరుఁడైన నంద నందనునిపై మోహ మిచ్చటకు నాబుద్ధి నీడ్చినది.

శార—బాగున్నది. గోపాలుఁడు వచ్చినాఁడా యేమి? అట్లయిన నేడీ?

రాధ—నా హృదయపీఠమున నున్నాఁడు.

శార—ఇది నీ వెప్పుడును జెప్పుచుండుమాటయేగా? శ్రీకృష్ణుఁ డిచ్చటకు వచ్చి యొకమాసమైనఁ గాలేదు. ఇంతలోన మరల వచ్చునా?

రాధ—నిశ్చయమే! అక్కడ అభినవదుర్వాసముని యగు సత్యభామ యనుజ్ఞ నీయవలయును కదా. (సత్యభామ నుద్దేశించి) సాత్రాజితీ! ఈ రాధయందు నీవయినఁ గరుణవహించి, ప్రాణేశ్వరుని నాకడ కొకసారి పంప రాదా? సపత్నీవిరోధముఁ బూని యుంటివా? అమ్మహాత్మునియందుఁ జిత్తముఁ జేర్చినది నే నొక్కతనే కాదు కదా? చెంచుకాంతను వరించెనని యెఱింగి నీవు సహించుకొనలేదా? సాగరకన్యామనోహరుండని యెఱింగి యూరకొనలేదా? వల్లవీజీవనపల్లవుండని గ్రహించి కోప ముడఁ-మకొనలేదా?

తే. గీ. బాల్యమాదిగఁ బల్లె ♦ వాడయందు
వర్తిలినవాఁడు నాదుభావము హరించి
నాదు నందుని పసివాఁడు ♦ నల్లవాఁడు
రాకయుండునె కృపఁ బూని ♦ రాధ నేల?

కృష్ణా!

తే. గీ. చిరతరాబాల్యవర్ధిత ♦ స్నేహ మైన
దలఁప వేల? ఈ రాధను ♦ దలఁప వేల?
చరణసేవకురాలిగ ♦ నరగ నన్నుఁ
బాలనము సేయ రావేల ♦ భవ్యశీల?

(చెలికత్తెను జూచి) శారదా! కృష్ణసంజ్ఞ లేని రాధతనువు కైరవాప్తుఁడులేని రాత్రియే సుమా! నే నంతయుఁ బొరపాటుఁ జేసితిని. మున్ను నామహనీయుఁ డిక్కడకు వచ్చి తన దివ్యమంగళవిగ్రహస్పర్శనముఁ నాకొసఁగి, మోము మోమునఁ జేర్చినప్పుడతని మొగంబెక్కడ

గంధమునో యని గట్టిగ ముద్దాడనైతిని. మృణాలపల్లవ విలాసమును మించు బాహువు లెక్కడ నలుగునో యని గాఢాలింగన మొనర్పనైతిని. భువనమోహనమూర్తి కెక్కడ దృష్టిదోషము తగులునోయని కన్నుల కఱవు దీరఁ దిలకింపనైతిని. చెలీ! నే నెంత మందభాగ్యురాల నైతిని. ఆ దివ్యకౌస్తుభాలంకృతకంధరుని, నిరంతరపరిమళమిళితవనమాలికా విరాజితుని, హార-కేయూర కటక కంకట మేఖలాంగుళీయకసముంచిత రమణీయ విభూషణవ్రాతభాసితుని, విమలస్నిగ్ధనీలకుంచిత కుంతలుని, తరుణచంద్ర చంద్రికావళి మందహాసుని, సంతతపరిపూర్ణ కరుణావిలాసుని, సకల దిక్పాలభాస్వత్కిరీటన్యస్తపద్మరాగారుణ పాదపీఠుని, నే నెప్పుడు చూడఁ గలను? నిరంతర మమ్మహాత్ముని దివ్యచరణారవిందసన్నిధి నివసించు భాగ్యము నాకుఁ గలుగునా?

లలిత—(ప్రవేశించి) కలుగ కేమి! తప్పక కలుగును.

రాధ—లలితా! నేను నీజాడ యిప్పటివఱకును గానిపింపలేదేమి?

లలి—మధురనుండి యేమయిన వార్తలు వచ్చినవేమో యని యడుగుటకు నందుని గృహంబున కరిగితిని.

రాధ—(ఆతురతతో) వచ్చినవా? మధురయందు నాప్రాణప్రియుఁడు, నాదైవము అగు శ్రీకృష్ణుఁడు కుశలియే కదా? అమ్మహాత్ముఁ డిక్కడకు వచ్చునా? రాధ ననుగ్రహించునా? వాసు దేవుని వార్తలు చెప్పుమా?

లలి—నేటివఱకును నేమియు వార్త రాలేదు. కాని, భగవానుఁ డిక్కడకు వచ్చునని చెప్పుకొనుచు నందయశోదలు సంతోషమందుచుండిరి.

రాధ—ఎప్పుడు వచ్చునో!

లలి—నేను జ్యోతిషమున నేర్పరి గాను. కొంత్తకాలమునకు వచ్చును.

రాధ—అబ్బా! ఆలస్యమున కీరాధ సైఁపఁగలదా!

లలి—సైపక చేయఁగలిగిన దేమున్నది? అతని కీ పోక్కు తెవేలా! ఎప్పుడును వాతని రాకనే కోరుచుందువు.

రాధ—లలితా! శ్రీకృష్ణునికన్న నాకుఁ బ్రియమైన వస్తువు ప్రపంచమున మఱియొందు లేదు.

తే. గీ. ఘనునిఁ జూడఁ గోరును చాతకంబు; ద్యుమణిఁ
గాంచ నెంచును చక్రింబు; కమలవైరి
రాకకై వేచును జకోరి; రమణి! నాదు
దేవుఁ దిలకింపఁ గోరు నా భావ మెపుడు.

లలి—సాక్షాత్ శ్రీమన్నారాయణుండగు వసుదేవసూతిని మనో వాక్కాయకర్మముల నమ్మియున్న నీ వెంతయు ధన్యురాలవు. నీకు నెచ్చెలులమై యున్న మేము గూడ ధన్యులమే.

శార—(రాధను జూచి) చెలీ! రాధా! నందనవనసన్నిభమగు నీయుద్యానవనమునఁ గొంతకాలము విహరింతము రమ్ము.

రాధ—వనవిహారమన్న జ్ఞాపకమునకు వచ్చినది. బాల్యమున,

మ. తలిదండ్రుల్ నలుదెంచుఁ బల్కినను జిత్తంబందు శంకింపకే
జలజాతాక్షుని పాదచింతనమె మోహంబుం బెంచు సద్భక్తితా
ంలు, గోపాలక బాలురం గలిసి పాటల్ గ్రీడలన్ దేలుచున్
లలితా! నే విహరించినా విపులాహ్లాదంబు సంధిల్లఁగన్.

లలి—రాధా! వివిధఫలంబులను మెక్కి శుకములును, లేమావిచివుళ్లను మెసి పికములును, పుష్పములయందు మకరందము ద్రావి మత్తిల్లి భృంగములును శ్రావ్యముగ మంగళగీతనాదములు సేయఁ దొడఁగినవి.

శార—అవిగో! చంచరీకమిధునము. రాత్రియంతయు సరసిజాగారంబులయందు నిద్రించి, మేల్కొని నర్మగర్భసంభాషణము సలుపుచున్నది.

లలి—ఆసంభాషణ మేమో నీకుఁ దెలిసినదా ?

రాధ—వానిసంభాషణ మన కెట్లు దెలియును ?

లలి—నాకుఁ బక్షిభాష వచ్చుటచేత గ్రహించితిని.

రాధ—ఏమని ?

లలి—ఏమనియా ! అవి యిప్పుడు విష్ణుగురించియే మాటలాడుకొను చున్నవి. రాధకు శ్రీకృష్ణునియం దత్యంతము మైనభక్తి యని చెప్పుకొనుచున్నవి.

రాధ—లలితా ! నీ చతురోక్తులు మానవు కదా ?

శార—చతురోక్తులతోడనే లలిత జన్మించినది. రాధా ! వసంతసమయమగుటచేత నీవనము మిగుల శోభ వహించి యున్నది సుమా !

లలి—అవును. కాని, రాధతో మాధవుఁడు గూడ నుండునేని యీవనము మఱింత శోభ వహించును.

రాధ—లలితా ! నీహాస్యసంభాషణ నాపి, నేఁ జెప్పిన చిత్రపటములు వ్రాసి తెచ్చితివా లేదా ?

లలి—నీవు చెప్పినపని సేయకయున్నఁ బ్రాణములు నిలుచునా ?

రాధ—అట్లయినఁ దెచ్చితివనియే తలంపనా ?

లలి—సంశయ మేమి యున్నది. ఇవిగో! (కొన్ని చిత్రపటములు ఇచ్చుచు).

రాధ—(చిత్రపటములను బుచ్చుకొని) నీ చిత్రపటరచనాకౌశల్యమెంతయు శ్లాఘ్యము కదా! (శారదను జూచి) శారదా ! ఈ యుషఃకాలమున భగవానుం డగు శ్రీకృష్ణునిఁ బూజించుటకుఁ బుష్పములను గోసికొనిరమ్ము. లలితా ! కృష్ణసంబంధమైన యీచిత్రపటముల నలంకరించుటకు గొన్ని పుష్పహారములను నీవు కట్టెదవా? (ఇంచుక యూరకుండి) వలదు వలదు. వాసు

దేవుని హారములను నేనే కట్టెద- పుష్పముల మాత్రము నీవు గూడఁ దెమ్ము. నేనీ సహకారభూజము క్రింద వాసీనవైయుం దును. (ఇంచుక నడచి) సఖులారా! చూచితిరా? చిగురు జొంపములఁ దిన నలసి కోకిలలు పైనుండి కూయుచున్నవి. గమగమ వలచు పూవుగుత్తులఁ గాంచి తుమ్మెదలు నాదసేయు చున్నవి. పలకఁ బారిన పండ్లను రుచిఁజూచి చిలుకలు ముద్దుగఁ బలుకుచున్నవి. నీడములను బసినిసువులను మేపుచు గువ్వలు ముద్దులాడుచున్నవి. కోటరంబుల ఘూకములు గుఱ్ఱువట్టు చున్నవి. ఈకారణమున నీసహకారభూజము తన నామమును సార్థకము జేసికొనుచున్నది.

లలి—అవునవును. మాధవాగమనముఁ గోరునీకుఁగూడ నీసహకారము సహకారియగుటకుఁ గోరుచున్నది.

రాధ—ఈసహకారము క్రిందఁ జంద్రకాంతశిలా వేదికపై నీచిత్రపటములఁ బెట్టెదను. మీరు సత్వరముగఁ బుష్పములఁ గోసికొని రండు.

(శారదా లలితలు నిష్క్రమింతురు.)

రాధ—(చిత్రపటములను నొక్కొక్కటి చంద్రకాంతశిలపైఁ బెట్టి) లలిత హస్తమునఁ జిత్రపటరచన కావిధాత వర్ణనాతీతమయిన లాఘవ ముంచినాఁడు తక్కినవాని మాటకేమి గాని, నామనో వల్లభుని శైశవక్రీడల పటములఁ జూడ, నిజముగా నిప్పుడు కన్నులయెదుట సకలము జరుగుచున్నట్లే చిత్రించినది.

[మునివేషమున నున్న శ్రీకృష్ణుఁడు ప్రవేశించును]

శ్రీకృ—(తనలో) ఆహా! ఈరాధ తనకంటికిఁ గనఁబడు సర్వవస్తు సముదాయమున నన్నే చూచుచు, నిరంతరము భక్తితో నన్నే సేవించుచున్నది. మేలు రాధా! మేలు. నీవు ధన్యురాలవు.

తే. గీ. మాధవా! యను దివ్యనామములఁ జెవిని
బడినయంతనె సర్వంబు ♦ విడిచి తన్మ
యత్వముం జెంది ననుఁ జూచు ♦ నాత్మయందు
బ్రహ్మమును జూడఁ గోరు తాపసుని భంగి.

తే. గీ. తనను నిర్మలమైన సద్భక్తిలతల
నన్నుఁ గట్టివైచెను మానసమున రాధ
భవ్యతప మాచరించి యా ♦ బాణుఁ డెలమి
శివునిఁ బురరక్షకుని గాఁగఁ ♦ జేర్చినట్లు.

(రాధను బరికింది)

తే. గీ. కాంత రాధికాదేహసంతాపమంతు లరరె
వనిఁ బ్రకాశింపఁ జేయుచుఁ ♦ బరగుచుండె
నట్టు పాపచూపి నింగికి ♦ యమితకాంతి
నెమ్మి, నూతన విద్యుల్లతిక విధాన.

[శారదా లలితలు పుష్పములతోఁ బ్రవేశింతురు]

శార—అమ్మా! రాధా! ఇవిగో పుష్పములు.

రాధ—ఇటు నిమ్ము. (పుచ్చుకొనును.)

లలిత—నీవు స్వయముగా దండ గ్రుచ్చెదవటే. అట్లు గ్రుచ్చిన దండ నే చిత్రపటమున కలంకరించెదవు?

రాధ—అన్నియును నాకుఁ గావలసినవే.

లలి—పోనిమ్ము. ఈపటమున కలంకరించెదవా? (దాచియుంచిన పట మిచ్చును.)

రాధ—(ఇంచుక కోపముతో) ఇది యేమి సాహసమే!

లలి—ఇందు నేఁ జేసిన సాహస మేమి యున్నది?

తే. గీ. రాధ యను పేరు విన్నచో ♦ మాధవునకుఁ
బ్రీతి, యమ్మాధవుని పేరు ♦ ప్రీతి రాధ;

కట్టులాటచే నిర్వార ♦ నిట్టు లోక-
చోటఁ జేర్పరాదే నాకుఁ ♦ జోద్య మేమి?

రాధ—(సిగ్గు నభినయించును.)

శ్రీకృ—(తనలో) ఓహో! ఈలలిత మమ్ముల నిరుపురను నొక్క-
పట్టమునఁ జిత్రించినది కాఁబోలు! అందుకని రాధ లజ్జఁబొందు
చున్నది.

తే. గీ. బాల్యమందు బృందావనిన్ ♦ బరమమునను
మీఱి నీనుహస్తంబు నా ♦ మెడను వైచి
నాథుఁడవు నీవె యంచును ♦ నన్నుఁ గూడి
సంచరించిన నీకు లజ్జ యిపు డేమి?

ఈ నారీమణికి నాయందు బాల్యమునుండియు భక్తి కలదు. హృదయ
పీఠమున నిరంతరము నామూర్తిని భావకౌలిపి యుంచును. రాధా!
పరమయోగీంద్రుల కయినను దుర్లభుండ నైన నన్ను- నీజగన్మోహన
రూపలావణ్యాతిశయములచేత, మోహానురాగముచేత, నద్వితీయమైన
భక్తిచేతఁ గట్టివేసితివి. నిరంతరము నాసాన్నిధ్యమున నుండఁగోరు నీ
రాధ- జగమెల్ల నన్నుగా భావించు నీరాధ- అలివేణీజనచూళికాభరణ
యగు నీరాధ- నిలచినను, గూరుచున్నను, శయనించుచున్నను, మేల్కొ
నియున్నను, నెవ్వరితోనైనఁ గలిసియుండినను, నొక్కర్తుక యుండినను
నన్నే స్మరించుచుండు నీరాధ- నాయెడబాటును సహింపలేక నన్ను
ధ్యానించుచుండఁగా, నెదుటనుండియుఁ బ్రియాంగన యభీష్టము దీర్పక
పోవుట ధర్మమా!

తే. గీ. ఏను కృష్ణుఁడ వచ్చినా ♦ నిదిగొ రాధ!
యనుచు నెదుటఁ బడినయంత ♦ నతివ హర్ష
జలధి మున్గదే? పరమసౌఖ్యము దనరంబు
సేయువాఁడు దైవమును వీక్షించినట్లు.

నే నీమెకు సాక్షాత్కరించెదఁ గాక. (ఇంచుక యూరకుండి) తొందర పడకూడదు. నాపైన నిక్కాంత తన చిత్తమును నేవిధమున నిలిపి యున్నదో, యట్లే నాప్రేమ కతరుణిగూడ పాత్రమైనది. కాని నే నీ వేషమున నీతలోదరిం జేరి, యాచిత్రపటములఁ దిలకించి, చిత్తము నొక విధముగఁ బరీక్షించెదఁగాక! (రాధ యెదుటకుఁ బోవును.)

రాధ—(శ్రీకృష్ణునిఁ జూచి) మహాత్మా! తమ రెవ్వరో మునీంద్రులవలె నున్నారు. ఈ సేవకురాలి వందనముల స్వీకరింపుఁడు. (నమస్కరించును.)

శ్రీకృ—అభీష్టావాప్తిరస్తు.

రాధ—మహాత్మా! తమవంటి మహనీయులను గౌరవించుట కియ్యది తగిన ప్రదేశము కాదు. దాసురాలియందుఁ గరుణించి యీచంద్రకాంతశిలపై నాసీనులు గాఁ గోరెదను.

శ్రీకృ—యోషామణీ! నెచ్చెలులతో నీవు వనంబునకు వచ్చితివి మార్గవశమున నిన్నిచ్చటఁ జూచితిని. నీ వినయ శీలాద్యది గుణములే నాకుఁ బరమామోదము ఘటించినవి. (ఆసీనుఁడై) నీవు వృషభానుని తనూజ వగు రాధవు కావా!

రాధ—మునీంద్రులు సన్నుతింతురు గాక!

శ్రీకృ—(చిత్రపటములఁ జూచి) అవియన్నియు నేవో చిత్రపటముల వలె నున్నవే. వనంబునకు వానిం గొని వచ్చితి వేల?

రాధ—మునివర్యా! ఇవి యన్నియు భగవల్లీలాసంబంధ మయినవి. పూజార్థమై తెచ్చితిని.

శ్రీకృ—భగవల్లీలాసంబంధ చిత్రపటములా! ఏవీ! ఒక్కసారి శ్రమ యనక నాకును జూపింపఁ గలవా?

రాధ—(చిత్రపట మొకటి చూపుచు)

శా. గారాబు బలరార నెత్తుకొని చక్కగా నిక్కి కూర్చుండి పా
ల్గారంగా స్తన్యమునిచ్చి మే నివురుచున్ ♦ గాంచెగా మహాచిత్రి మీ
నోర న్నాకముఖాదిలోకములం దక్కన్నుం గృష్ణునిం దల్లి క
న్నారంగా విస్మయమందె శ్రీధవునిచర్యల్ చిత్రిమా చూడంగగా.

శ్రీకృ—ఓహో! ఇయ్యది మృద్భక్షణవిశ్వరూప ప్రదర్శనము కాబోలు! బాగున్నది. అజ్ఞాను లిట్లే తలంతురు. కాకున్న కృష్ణుండు నోరు తెఱచు టేమి? అందులోం బదునాల్గు భువనము లను దల్లి చూచుటేమి?

రాధ—మునీంద్రా! మీవాక్యములు వింతగ నున్నవే. సాగరాచల వన భూగోళశిఖి దివాకర సుధాకర దిక్పాలాదికరంబ మైన బ్రహ్మాండ మంతయుం దనముఖంబునం జూపిన భగవంతుం డగు కృష్ణునిం గూర్చి యట్లు పలికితి రేమి?

శ్రీకృ—అదిగో అజ్ఞాన మంతయు నందులోనే యున్నది, కృష్ణుని భగ వంతుం డనుటలోనే. ఆ రెండవపట మేమి?

రాధ—సర్వము తెలిసిన మహనీయులగు మీరే యిట్లు చెప్పిన నేమనం గలను? నందనందనుని భగవంతుండు కాడని పలికిన మీ కా మహనీయుని తక్కిన పటములతోలి యేల? క్షమింపుండు.

శ్రీకృ—చూచిన దోష మేమున్నది?

రాధ—(మఱియొక చిత్రపటమును జూపి) మహాత్మా! ఇది గోపికా వస్త్రాపహరణము.

శ్రీ—ఛీ! ఇట్టి చిత్రమును రచించినవారు పాపమునకుంగూడ పాలు పడిరే! ఇది చూడం గూడదు. వినం గూడదు. అనంగూడదు. (పటమును జూచి) గోపికలు జలక్రీడా నిమగ్నలై యుండం, దద్వ స్త్రముల హరించి కృష్ణుండు వృక్షాగ్రము నారోహించి మురళి వాయించుచున్నాడే! ఆహా! ఏమిభగవల్లీల! దిగంబరులై యున్న

కాంతలను జూచుట కాఁ జారుఁ డైనట్టి యాకృత్యమును భగవన్మహిమగా భావించి నీవు భగవంతునిగాఁ బూజించుచున్నావా?

రాధ—మహాత్మా! భగవంతుఁ డగు వాసుదేవుని నీవిధముగాఁ బలికిన వానిని నెంతమును నేను జూడలేదు. అందులో నీవు మునీంద్రుఁడవు. ఇట్లు పలుకుటకు నీ చిత్త మెట్లు సమ్మతించినదో తెలియఁగఁజాలక యున్నాను. సకలమునీంద్రహృదయకర్ణికామధ్యసంస్థాపితచరణకిసలయుఁ డగుశ్రీకృష్ణుఁడు- నిరంతరభక్తరక్షణదీక్షా బద్ధకంకణుఁ డైనశ్రీకృష్ణుఁడు-సకలదేవతాసన్నుతుండైనశ్రీకృష్ణుఁడు-నందగోకులవిహారి యైనశ్రీకృష్ణుఁడు-లీలామానవదేహుఁ డైనశ్రీకృష్ణుఁడు- గోపాంగనామానసచోరుఁ డైనశ్రీకృష్ణుఁడు-దరహాసామృతపూరితవదనుండైనశ్రీకృష్ణుఁడు-కరుణాంభోరుహపత్రలోచనుం డైనశ్రీకృష్ణుఁడు- పీతాంబరధరుఁ డైనశ్రీకృష్ణుఁడు-భువనమోహనశ్యామసుందరవిగ్రహుం డైనశ్రీకృష్ణుఁడు- భగవంతుఁడు గాక జారుఁడనియు, గొల్లఁడనియుఁ బల్కు నీవు మునీంద్రుఁడవు గాక కేవలము నాస్తికవాదములోఁ జేరిన కుహనాయోగి వని తోఁచుచున్నది.

తే. గీ. నందగోకులమందు నానందమూని
చిత్రలీలలఁ జూపించి ♦ వెలుఁగెఁ గాని
మహితసద్గుణమూర్తి యౌ ♦ మాధవుండు
పసులఁ గాచెడి కాపరి ♦ పాటివాఁడె!

అహా! దిగంబరశరీరములఁ జూచు కోర్కతో గోపాలదేవుఁడు గోపికల వసనంబుల హరించి వృక్షమారోహించెననియా నీవు పలికితివి? ఎంతయజ్ఞానము! ఇందలి తత్త్వము ధ్యానించి గ్రహింపఁజాలకపోయినందుకు మిక్కిలి విచారించుచున్నాను. ఈ శరీరములు మాయాప్రాయంబులని తెలుపుటకు వస్త్రంబుల హరించినాఁడు. చెట్టుకొమ్మకుఁ దగిలించి,

ఇదిగో చూడుము! ఆ భగవంతుఁడైన శ్రీకృష్ణుఁడు!- నిరంతరము హృదయపద్మమున వసించు భృంగ మైన కృష్ణుఁడు!- ఏమిచేయుచున్నాఁడో చూడుము! వేణువునందు బ్రహ్మగాంధర్వగీతంబుఁ బఱఁగించుచున్నాఁడు-ఇట్టి జగన్మోహనకృష్ణుఁడు జారుఁడా? చోరుఁడా? భగవంతుఁడు కాఁడా? మహాత్మా! ఇదియు మహాప్రభావ మిట్టిదని బ్రహ్మాదులకయినను శక్యము కాదు.

శ్రీకృ—అవు నవును-నీవంటి యజ్ఞానము లందఱును నట్లే తలఁతురు.

రాధ—మునీంద్రా! శ్రీకృష్ణుని సాక్షాద్భగవంతునిగాఁ దలఁచి తదీయ దివ్యనామస్మరణమే మోక్షసాధకోపాయంబునకు సోపానమని నిరంతరము నతని సేవించి కృతార్థు లగుచుండు మునులెల్లరును నజ్ఞానచిత్తులేనా! నీవు మునిబృందములోనివాఁడవు కావా? నీవాక్యములతీరు జూడఁగ నొక కపటయోగివని తోఁచుచున్నది. కాకున్న విశ్వగర్భుండగు దేవకీతనయునిఁ గూర్చి యను

శ్రీకృ—రాధా!

సీ. నందగోకులమునఁ ♦ నాతీమణులఁ గూడి
యలరుట విష్ణులీ ♦ లాత్మకంబు
వల్లవీగృహములఁ ♦ బాలుఁ బెఱుఁగుఁ గొంట
భక్తాభిధాన ♦ ప్రాభవంబు
మసిబొగ్గువానను ♦ మలిచింది మించెను
ఆమెని పత్యాంతి ♦ శ్యామలంబు
అజ్ఞానచిత్తుల ♦ నలరించు నాలీల
లనఘ భాగవతకా ♦ ర్యాన్వితములు
తే. గీ. గానఁగఁ దలంచుచుందురు గాని ♦ కలిని గొల్ల
కులమునందు జన్మము నొంది ♦ కొంటెపనుల

చేసి; యుల్లక వంచన ♦ జేసినట్టి
యాదవుం డగుట యెట్లు ♦ మాధవుండు.

నిరంతరకాంతాజనసంగతుండు- దధి ఘృత నవనీత చోరుండు- ఆకృష్ణుండు భగవంతుండా! అతనిచర్యలు భగవల్లీలలా! ఆ రాసక్రీడలు- ఆజలక్రీడలు- ఆయమునాతీరమున గోపాంగనలంగూడి విహరించుటలు- దిగంబరులగు గోపీజనంబులం జూచి యానందించుటలు- అర్ధరాత్రికుక్కుటరవముం జేసి గోపాలురను మేల్కొలిపి వారుగోవులను దోలుకొని పోయినపిదప గృహంబులు ప్రవేశించి తత్కాంతలంగూడుటలు- అక్కటా! ఇవియన్నియు భగవంతుని కృత్యములా!

రాధ— ఓహో! జపతపవ్రతాదులచేనైనను వశపఱచుకొనంజాలని శ్రీకృష్ణపరబ్రహ్మమును తమ హృదయపీఠములం బాదుకొలిపి తమసర్వస్వము నమ్మహాత్మునికర్పించి సేవించుచు కృతార్థులగుచుండిరి. శరణాగతత్రాణపరాయణాంకితుం డగు వాసుదేవుండును వారిచిత్తములయందే వసించుచు; వారి కార్యములం దీర్చుచుండును. మునీంద్రా! కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యము లనునరిషడ్వర్గములను జయించి సత్కర్మరతుండయి, పుర నగర గ్రామంబులు బరిత్యజించి, పర్వతారణ్యముల సంచరించుచు, శరీర ధారణార్థంబు స్వల్పభోజనుండై మోదఖేదంబులు సమముగ భావించి నిర్జితేంద్రియుండై పవిత్రాంతఃకరణుం డైన యోగీశ్వరుండుగూడ నొక్కొక్క సమయమున వాసుదేవుని మహిమ నెఱుంగంజాలండు. శ్రీకృష్ణనామసంకీర్తనము జగన్మంగళము- జగన్మోహనము- జగజ్జేగీయమానము- నిఖిలపాపైకనిష్కృతి- సకలదుఃఖనివారణము- దారిద్ర్యవిచ్ఛేదకము- సమస్తమాయానిర్మూలకము- శ్రీకృష్ణపాదపద్మంబులను నిర్మలభక్తితో, నిష్కళంకహృదయముతో సేవించు

వారు పాపంబులఁ బొందరు. పరిహాసమునకైన వాసుదేవునిఁ బలుకని దుర్భాషితునితోడ, కలనైన మాధవచరణారవింద సందర్శనము జేయని వానితోడ, నవ్వులకైన శ్రీకృష్ణ కథా శ్రవణమునకు చెవియొగ్గని దుష్కథాభిరతునితోడ, నందనందనుని దివ్యచరణధూళి శిరమున ధరించుట ముక్తిమార్గ మని తెలియ నేరని మూఢమతులతోడ—మునీంద్రా! నేను భాషింపను. వేషమునకుమాత్రము నీవు మునీశ్వరుని వలెనే యున్నావు కాని, భగవంతుఁ డగు కృష్ణుని నిందించుచున్నావు. ఇంక నీతో ననవసరకాలయాపనము సేయుటకు నాచిత్తము సమ్మతింపదు. నీతో భాషింపఁజాలను. వాసుదేవుని పూజకు నాకుఁ గాలాతీత మగుచున్నది. నాపూజకు విఘ్నము కలిగింపక పొమ్ము. తాపసేంద్రా! పొమ్ము.

శ్రీకృ—(తనలో) నాపై నున్న యీమె యద్వితీయభక్తి యెంతయు శ్లాఘ్యము. రాధా! రాధా! నాపై నింత గాఢానురాగము—మోహము— నిర్మలమైన భక్తి యుంచి విలసిల్లు నీవు దివ్యయోగీంద్రులకైనను దుర్లభ మైన పదమును బొందఁగలవు. (ఇంచుక యూరకుండి) నే నిప్పు డీమెకు సాక్షాత్కరింపకుండ నిజరూపముఁ జూపి యంతర్ధానుఁడ నయ్యెదను గాక. (ప్రకాశముగా) రాధా! నీ భగవత్పూజకు నే నేల భంగ మొనరింపవలయును. ఇదిగో నే నేగుచున్నాను. (నిజరూపమును జూపి యంతర్ధానుఁ డగును.) (రాధ విస్మయముతోఁ జూచును.)

రాధ—హా! మహాయోగీశ్వరా! కృష్ణా! కృష్ణా! నన్నింత మోస పుచ్చితివి? నాయెడల నీ విట్టి మాయను బ్రయోగించుట కేమి కారణము? నా నిర్మలమైన [illegible] కైన హృదయము— నా మో[illegible] నా యను[illegible] పరీక్షించుట కిట్లు చేసి

తివా? నాచిత్తవృత్తి నీకు సంపూర్తిగాఁ దెలియునే! రాధా కృష్ణా! బాల్యమాదిగ ఈరాధ నీ చరణదాసియని యెఱుంగుదువే! నిర్మలభక్తిజ్ఞానవైరాగ్యచిత్తయని గోచరమే! విశ్వజన్మస్థితిలయంబులకు నీవుగారణంబని యెఱింగిన యీ రాధ యెడుట- నీ శుభనామచింతనము సంసారబంధమునుండి తొలఁగుటకు మార్గమని కనుఁగొనిన ఈ రాధయెడుట- నీ చరణభక్తి రజస్తమోగుణపరిభూతము లైన కామక్రోధలోభాముల నడంచివేయునని తెలిసికొనిన ఈరాధయెడుట- లోకులవాక్యములు పాటింపక బాల్యమాదిగఁ దన మనంబంతయు నీ యధీనముఁ జేసి తుదకు రాధ పేరుతో మాధవుని పేరుఁ గూడఁ గలిపి రాధాకృష్ణుఁడని యుచ్చరించునట్లు జేసికొనిన ఈరాధ యెడుట- నింతమాయఁ జూపితివేల? కృష్ణా! రాధాధరపానమోదితమనోభృంగా! పింఛమాలికాపరిభావిభాసితాంగా! విజితసంగా! అనుదినము- ప్రతి గంట- ప్రతి ఘడియ- ప్రతి నిమిషము- నీ దర్శనమునే కోరుచుంటినే! అట్టిచోఁ గుహనాయతీంద్రుఁడవై నాచిత్తముఁ బరీక్షించుటకు వచ్చి నిజరూపము మాత్రముజూపి భాషింపక- కౌఁగిలింపక- చరణసేవ నొసంగక- పరితాపమును దీర్పక- నందనందనా! ముకుందా! అరుగుదువా? యయ్యా? నేను నీయెడలఁ జేసిన యపరాధ మేమియున్నది?

శార—అమ్మా! రాధా! చిత్తము చలించినదా యేమి?

రాధ—చిత్తము చలించుటేమి? ఇప్పుడు మనము చూచిన కుహనాయోగీశ్వరుఁడే - నాపాలిటి దేవదేవుఁడు- నామనోనాథుఁడు- నా భాగ్యముల పంట- నా యానందమునకుఁ గారణుఁడు- గోపాలదేవుఁడు- నన్ను వంచించినాఁడు. అయ్యో! మీరయినను గ్రహింపలేకపోయితిరి కదా! కృష్ణస్వామియని నేను గుర్తించి

యుంటినేని, సనకసనందనాది మునిబృందపూజితుం డైన యమ్మ
హాత్ముని గట్టిగఁ బట్టుకొని, తదీయ దివ్యమంగళవిగ్రహమును
గట్టిగఁ బట్టుకొని యాలింగన మొనర్చి కృతార్థురాలను గాక
యుందునా? తదీయ చరణంబుల నెత్తి మదీయ హస్తములకుఁ
బవిత్రతఁ గల్పించుకొనక యుందునా? అమ్మహానీయునితో
మంజులసంభాషణ గావించి నోటికి బావనముఁ జేసికొనక
యుందునా? పక్షక్రమము వాయు సద్దేవాదిదేవునకుఁ బూవు
లతోఁ సురటిఁ గట్టి వీవకయుందునా? వాసుదేవా! నాకీ
భాగ్యముఁ గూర్పకుండ నంతక్రూరుఁడ వైతివేమి? నీవు రాధ
చిత్తము బరీక్షింప నవసరము లేదు. ఎప్పుడును రాధ నిన్నే
నమ్మియున్నది. బాల్యమున బృందావనమున నీరాధతోఁ
దాగుడుమూత లాడితివి. ఇప్పు డిట్లు సేయుచుంటివా? ఎప్పు
డును నీవు నాపాలిటికి బాలగోపాలుఁడవే. (చెలికత్తెలను
జూచి) సఖులారా! చూచెదరేమి? నాకాంతుఁ డగు కృష్ణుఁ
డెట్లుపోయెనో చూడుడి?

లలి—రాధా! ఇచ్చట నెవ్వరును రాలేదే. నీవిట్లు బలికెద వేల?

రాధ—రాకపోవుట యేమి! మునీంద్రుని మీరు చూచితిరి కదా!–
అతఁడు మాయమగుట చూడలేదా? అతఁడే నాజీవితేశ్వరుఁడు
ఇదిగో– ఇవి చూడుఁడు. పద్మాంకుశచాపచక్రమత్స్యరేఖాలం
కృతమైన మాధవుని పదములు– సనకాదియోగీంద్రహృదయ
సంస్థాపిత మైన పదములు– శ్రుతివధూసీమంతవీథులఁ జెన్ను
మిగులు పదములు– సమస్తకలుషవిభంగ యగు గంగాభవా
నికి జన్మస్థలం బైన పదములు ముక్తికాంతామనోమోహనం
బులైన పదములు– బ్రహ్మేంద్రాది బృందారకప్రముఖ కిరీట
రత్నరుచిదీపితములగు పదములు– వీసం బట్టియైన మాధవుఁడు
వచ్చిన జాడ గ్రహింపలేవ? (కృష్ణుని నుద్దేశించి) కృష్ణా!

మ. సరసీజాతభవాదిలేఖవరు లత్యాంతంబు సేవింపఁ బె
ల్లొంపై యుండు మహానుభావుఁడవు నీ వీ భంగి మాయాయుతి
శ్వరరూపంబున రాఁ బనేమి? నిజరూపస్ఫూర్తితో వచ్చినన్
బరమశ్రద్ధను దేవదేవ! నిను సంభావించి పూజింపనే?

పరిపంథమున నాకు నీసేవకంటె నన్య మేమియును లేదే? నీచరణంబు లాశ్రయించి- నీదాననైన నన్ను నకరుణావలోకనమునఁ జూడకున్న నేను జీవింతునా? నందనందనా! ఎందుఁ బోయెదవు? గోవిందా! నిలువుము. పద్మమాలికాలంకృతా! నీసేవ సేయుటకు నేనుగూడ వచ్చుచుంటిని. పద్మసంకాశచరణా! దీనురాలిని విడువకుము. నీ వెక్కడ నున్న నేనును నక్కడకు వచ్చెదను. శారదా! లలితా! నా కీప్రపంచములోఁ బనిలేదు. నాకు గోపాలసన్నిధియే కావలయును. నే నిప్పుడాతని నే చూడవలయును. నా కా దేవదేవుని జూపింపుఁడు. అతఁ డే మార్గముననే పోయియుండెను భక్తురాలి మొఱ నాలకింపఁడా! నిలువఁడా! ఒకస్త్రీ- అందులో నిర్మలజ్ఞానవైరాగ్యచిత్త- తన సర్వస్వము నతని కర్పించిన భక్త్యాత్మ- బాల్యమాదిగఁ దన్ను వలచి ప్రాణేశ్వరుఁడనియు, దైవంబనియు, జగద్గురుండనియు, మాటలచేతఁ బనులచేతఁ దన్ను సేవించుచుండిన ప్రియభామ- వెంట వచ్చుచున్నదని తలంపఁడా! ఇదిగో- పోవుచున్నాను. కృష్ణా! నిలువుము. రాధ వచ్చుచున్నది.

(నిష్క్రమించును.)

శార—లలితా! ఇదియేమి! ఈ మాయయునిని యేమి! కృష్ణుఁడేమి! రాధ చిత్తము భ్రమించినది. ఈ వెళ్లుట యెక్కడికో! మన మరిగి నెమ్మదిగా నామెను గృహమునకుఁ జేర్చుదము రమ్ము.

లలి—నేనును నదియే చూచుచున్నాను రమ్ము.

(ఇరువురును నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రథమాంకము.

శ్రీరస్తు.

రాధాకృష్ణ

ద్వితీయాంకము

రంగము:—[మందిరమున రాధ ప్రవేశము.]

రాధ—(కృష్ణుని నుద్దేశించి)

సీ. కోప మేటికిఁ జూపఁ • జూప వేటికి మోము
పాపమా నాయది • గోపబాల?
ధర్మమా యిది నీకు • కర్మమా నాయది
మర్మ మేటికిఁ జూప • నిర్మలాత్మ?
పంతమా నాతోడ • చింతఁ జేర నదేల
శాంతిమూర్తివి క్షీర • జలధిశయన?
నేరమా నాయందు • భారమా నీ కేను
కరుణఁ జూప వదేమి • కమలనయన?

తే. గీ. నిఖిలలోకైకరక్షణ • నియతి నుండు
వాఁడ వగుటచే నన్నుఁ గా • పాడుము మని
ప్రార్థియించితిఁ గావ • దేవాదిదేవ!
మాధవా! రాధికాధవా! • మహితచరిత!

గోపాలకృష్ణా! నేను నిన్నె పొందుమన్న సంతోషము నీ వెఱుంగక యుంటివా? నాకు నీ దివ్యసందర్శన మొసంగకయున్నచో దాళం గలనా? నిన్నుం జూడనిదినము నాకు దుర్దినమే కదా! గోవిందా! నీవు నన్నుం జూడ రాకయుంటివేని నాప్రాణములు నిలువవు. నాప్రాణములు పోయినపిమ్మట నీవు వచ్చిననేమి రాకున్ననేమి? సమస్తప్రాణులకు రక్షకుండుగా నుండియు, రాధప్రాణములు పోంగొట్టె నను నింద నీకు వచ్చుననియైన శంకింపవలదా? నందకిశోరా! బృందావన విహారిశౌరీ! మాధవు కరుణం గాంచినరాధ భాగ్యమే భాగ్య మని జనులు చెప్పుకొనుచుందురే! నేనును, సత్య నీవు నిరంతరము నాయందుందువని సంతసించుచున్నాను. ఇట్టిచో నా మొఱల నీ వేల కరుణింపవు?

తే. గీ. కపటముని వేషమును బూని • గారవంపు
భంగి యట్టె యేతెంచి యౌవ్వనమునందు
నాకుం బొడసూపి యంతలో • నన్ను మాయ
ముంచి చనుట ధర్మమె నీకు • మురవిదారి?

కృష్ణా! రమ్ము. మధుసూదనా! నిన్ను నమ్మిన మానినిమనసు నిట్లు సంతాపముపాలు సేయుట ధర్మము కాదు. భవదీయ గాఢాలింగన సౌఖ్యాబ్ధిని నన్నోలలాడించి పరితాపమును బాపుము.

మ. సకలప్రాణుల కంతరాత్మ వగుటన్ • సర్వాత్మ! యింకెల్ల కో
రికలెల్లన్ సమకూర్చుచుండెదవు ద • ర్శింపంగ నద్యా...
ఓరి నే నేమని విన్నవించెదను నీ • వే జూడ నీ కాక నా
యకలంకాత్మ! మనోభిప్రాయ మెఱుంగ రావా? కావవా? మాధవా!

శా. నే నే జన్మము లెత్తుచుండినను నీ • న్నే నమ్మియుండన్ ముకుం
దా! నాచిత్తము నాకు దీవు, కృపరా • దా! వాడ నాఁడే! రా

ధారాళీమణి ప్రార్థనంబు వినఁ జేరావా! సత్యయున్ వీడవా?
మా నారీహృదయాబ్జబంభర! యిఁకన్ ♦ మన్నింపవే మాధవా!

మ. వనజాతేక్షణ సత్యభామ వినఁ దా ♦ వారించెనుగాక; నా
యనుఁగు న్నెచ్చెలి రాధఁ జూడవలదా ♦ యంచున్ దగంబల్కి, నా
కనుమోదంబు ఘటింప విన్యోజకు రా♦వా? ప్రేయసింగావ; నీ
ఘనపాదాంబుజసేవఁ గోరుచుకదా ♦ కల్యాణగోపాలకా!

శా. శ్రీయువతీమనోహర! యశేషగుణాకర! యప్రమేయ! రా
వే! యికనైన బ్రోవ నరవిందదళేక్షణ! భక్తరక్షణా!
నీ మొకఁబాయ నైపుణులు నే! లలనన్ విడ కోరితాను; కృ
ష్ణా! యురవంత పాపఘ! ప్రితాఘనివారణ! వారణావనా!

మ. ఘనమాత్స్యంబు నీ వెఱుఁగవిది లే ♦ దావంతయున్ నన్నునున్
ఘనకారుణ్యముతోడఁ జూతువని వే♦డ్కన్ బాల్యమందే మనం
బును నీయందునఁ జేర్చి సంతతము సం♦పూర్ణానురాగంబునన్
దినముల్ బుచ్చుచునుంటిఁ గాదె సకలా♦ర్థిప్రార్థిత చింతామణీ!

ఆ గోపాలదేవుఁడు కుహనాయువైయె నన్ను వంచించి యరిగెనే! నేనెప్పుడా మనోహరమూర్తి సందర్శింతును? ఎప్పుడా సుందరాకారుని చరణసేవ సేయుదును? కర్ణంబులకు భూషణంబులును, పాపపేషణంబులును, హృదయపోషణంబులును, కల్యాణవిశేషణంబులును నగు మాధవుని భాషణంబుల నెప్పుడు విందును? నాచిత్తమునఁ గలిగిన పరితాపము మాధవపదారవిందసందర్శనమునఁ గాని చల్లారదు.

తే. గీ. విరహతాపానలంబున ♦ వేఁగు నాదు
హృదయ మామాధవుని కృపా♦వృష్టిచేతఁ
గాని చల్లార దిప్పు డ♦ఖండమైన
యగ్ని యుదకంబుచేఁ గాని ♦ యారనట్లు

(ఆకసమువంకఁ జూచి) ఓహో! ప్రాచీదిశాంగనాముఖంబున భాసిల్లు సింధూరతిలకమువలె, విరహుల ధైర్యలతలను ద్రెంపుటకు మదనుఁ డెత్తిన చక్రము గతి నలరారుచుఁ, జంద్రుఁ డుదయించినాఁడు. ఇప్పు డితని రాక నాకెంతయు సమ్మోదము. మధురానగరంబున నున్న నాదేవదేవుఁడు- ప్రాణనాథుఁడు- అగు గోపాలమూర్తిఁ గూర్చి యీతని క్షేమయిన దెలియునేమో యడిగెదఁ గాక! ఓ సుధాకరా! పొత్తుల శిశువై యున్నప్పుడే పురుటింటియందు గరళస్తని యగు పూతనను జంపిన మాకృష్ణుఁడు మధురయందు సుఖముగ నున్నాఁడా? మూఁడు నెలల బాలకుఁడై శకటాసురుని నంతకనికటస్థునిగాఁ జేసిన గోపాలునకుఁ గుశలమే కదా? వ్రేతలు చెప్పు వాక్యముల నాలించి ముద్దుల కొమరుని మద్దులకుఁ గట్ట, నావృక్షంబులఁ గూల్చి గంధర్వుల శాపము వాపిన శౌరికి క్షేమమే కదా? తన వదనాంభోజము నందు నానాలోకజాలములను దల్లికిఁ జూపిన విశ్వగర్భునకు భద్రమే కదా? యమునానదీప్రాంత హ్రదంబున డాగి యా జలపానముచే జనులను గోవులను మృతినందించుచుండు కాళియాహిఫణాగ్రంబుల దాండవం బాడి వాని నటనుండి వెడల నడిపిన యదుసింహునకు మంగళంబే కదా? అరణ్యమున గోపకు లొకరాత్రి నిద్రను మునింగి యుండ, వారిని దావానలము చుట్టుముట్టికొన, వారు లేచి భయభ్రాంతులై "కృష్ణా! మమ్ము రక్షింపు" మని వేడ, వారి నందఱను గన్నులు మూసికొనుఁడని తెల్పి, దావాగ్ని మ్రింగిన పద్మాక్షున కానందమే కదా? ఇంద్రుని మాయచే గురియుచున్న కఠిన పాషాణ వర్షమున తాళఁజాలక గోపకు లెల్లరు వేడ, గోవర్ధన పర్వతమును పూగుత్తిచందమున కెంగేల ధరించి గో గోప గోపీజనమును రక్షించిన భగవంతునకు సౌఖ్యమే కదా? శరదాగమారంభమునఁ బండు వెన్నెల కన్నులపండువు సేయు నొకరాత్రి, బృందావన వీధియందు

ముఖచంద్రికాపములు గోపాంగనానయనోత్పలంబుల కానందముఁ గూర్ప, మురళీగాన మొనర్ప, దద్గానమునకు మోహితాత్మలై, గోపిక లెల్లరు నమ్మహానుభావునిం జేర, వారిం గలిసి రాసక్రీడల సలిపిన వేణుగోపాలునకు సంతోషమే కదా ?

ఉ. చాలిన చల్దిమూటను భుజంబున దాల్చి వనాళి కేగి, య
య్యాలల నల్లఁ బచ్చికబయళ్ళకుఁ దోలి, యనంతరంబు గో
పాలక బాలురం గలిసి ♦ పావనవాహినిఁ దాన మాడు గో
పాలక బాలకాగ్రణికి ♦ భద్రమె? యామధురాపురంబునన్.

శా. బృందారణ్యతరుప్రదేశముల గోబృందంబులన్ మేపుచున్
మందంబౌ మురళీరవంబు నచటం ♦ బల్మారు గావించు గో
విందుం జూచితె? సౌఖ్యమే యతనికిన్ ♦ విందున్ గృపన్ బల్కుమా?
యిందూ! అమ్మధురాపురంబుఁ గని నీ ♦ వేతెంచితే యిప్పుడున్.

చ. మనసు హరించె శాల్యమున ♦ మానిని కెవ్వతె కీయనట్టి యా
చనువు నొసంగె నాకుఁ దను ♦ సంతస మేర్పడ; రాధికామనో
వనజహితుం డటంచు జన ♦ వాక్యము గాంచెను; నాకు దైవ మా
యనఘుఁడు నందసూతి సుఖమా ? మధురాపురిలో సుధాకరా!

ఒగి కౌఁగిటకుఁ గాని, యోగిజనచిత్తాబ్జములకుఁ గాని, శ్రుతులకుఁగాని చిక్కక, ఈ రాధాకాంత కౌఁగిటకుఁ జిక్కిన మహానుభావుఁడు- సర్వేశుఁడును, సర్వాత్ముఁడును, సర్వగతుండును, సర్వమయుండును నైయుండి, బృందావనమున నీరాధ నెప్పుడును నెడఁబాయక యుండిన దయాసాగరుఁడు- శరద్రాత్రులయందు యమునాతీరమున జగన్మోహనంబగు వేణుగానంబున నాచిత్తమును బారవశ్యముఁ బొందించుచు నన్నుఁగూడి మెలంగిన శ్యామసుందరమూర్తి- ఆ శ్రీకృష్ణుఁడు- నా మనోవల్లభుఁడు- రుక్మిణీమానసాంభోజాత దినాకరుఁడు- సాత్రాజితీ

యాజ్ఞాపరిపాలకుఁడు- జగన్నాటకసూత్రధారి- గోపాంగనాజారుఁడు- దధిఘృతనవనీతచోరుఁడు- సుధాకరా! క్షేమముగ నున్నాఁడా? ఈ రాధను- దన సేవకురాలిని- బృందావనవీథులయందుఁ దనతో మహానందమును గూర్చిన ప్రియకాంతను- ఎప్పుడైనఁ దలఁచునా చెప్పుమా? సత్యముగాఁ జెప్పుమా? నన్నుఁ జూచుట కింక నియ్యెడకు వచ్చునా? నాపరితాప మార్పునా? వేగ వచింపుమా? చంద్రా! వచింపుమా?

శారద—(ప్రవేశించి) చెలీ! రాధా! ఇంకను నీవు నిద్రింపలేదా?

రాధ—తే. గీ. చిత్త మంతయు హరిపైనఁ జేర్చి యతని
దర్శనము గోరు నాకు నిద్ర యెట్లు వచ్చు
నిజ విభుని రాకకై వేచు నీరజాక్షి
యరయఁ రాకుంటఁ బాయునే యతివ యన్న !

(ఆకసమువంకఁ జూచుచు) సఖీ! చూడుము. నా దేవాదిదేవునిఁ గూర్చి చెప్పుమని యెంతయడిగినను నాయంకజన్ముఁడు మాటలాడక యున్నాఁడు. మాటలాడక పోవుటయేగాక నాకు మఱింత తాపమును గూర్చుచున్నాఁడు. సుధాకరుఁ డనుటకన్న నితనిని దోషాకరుఁ డనుటయే మేలు. గౌరవముంచి దగ్గఱకుఁ బిలిచినందుల కతఁడు శంభుని తలపై నెక్కినాఁడు. తనకు సమస్త విద్యల నేర్పిన గురునికాంతఁ గూడినాఁడు. తనకు రాజుగాఁ జేసికొనిన చక్రవర్తికి వెతఁగొలిపినాఁడు. శారదా! ఈచంద్రునకు రాజశబ్దము నేతిబీరకాయవిధము సుమ్మా! (కృష్ణుని నుద్దేశించి) కృష్ణా! ఈలోకమున నాకు నీవు గాక మఱియొకఁడు గనిపించుట లేదు. అహర్నిశలు నీమూర్తినే తలపోయుచుందును. కన్నుల యెదుట నీరూపమునే చిత్రించుకొంటిని. కమలముల నిరసించు నీ నేత్రములతో- నిరంతరము భక్తసంతతిని కృపంజూచు నేత్రములతో- క్షీరసాగరకన్యక కానందమైన నేత్రములతో- నన్ను వీక్షించి శరత్కాల చంద్రికారుచుల దెగడు నీమందహాసము నాపయిం బఱపి,

నన్నుఁ గౌఁగలింపుము- కృష్ణా! కౌఁగలింపుము. వాసుదేవా! ఈ రాధను నీవు మఱచినను- నిన్ను రాధ మఱువదు.

శార—రాధా! ఈ యారాటమేల? కృష్ణుఁడు ఈరాత్రి యిక్కడకు వచ్చునని వార్త తెలియవచ్చెను గదా!

రాధ—ఏమీ! నానాథుఁడు- పరమాత్ముఁ డీరాత్రి వచ్చునా! నిశ్చయముగా వచ్చునా! శారదా! నీకెవ్వరు చెప్పిరే-చెప్పుమా?

శార—అమ్మా! నీకు జగమంతయుఁ గృష్ణమయముగనే కనిపించుటచే నెవ్వారిమాటలును శ్రవణరంధ్రములఁ బ్రవేశింపక యున్నవి. మధ్యాహ్నము వాసుదేవుని చెలికాఁడగు సునందుఁడు చెప్పలేదా?

రాధ—చెలీ! మఱచితినిసుమా! ఆ సునందుఁడిప్పు డెచ్చట నున్నవాఁడు?

శార—నందుని గృహమున ముకుందాగమనంబునకు నిరీక్షించుచున్నాడు. కృష్ణుఁడు తప్పక విచ్చేయును. నీ విట్లుండుట పాడి కాదు. సమస్తభూషణాలంకారశోభితవై యాతని రాక కెదురు చూచుచుండుము.

రాధ—ఏమే శారదా! నా నాథుని కృత్రిమాలంకారములచేతనా వశపఱచుకొనుట! నా నిర్మలమైన భక్తి- యనురాగము- అతఁ డెఱుఁగును. అతఁడు నాయందుఁ గృపఁ బూని యుండును.

శార—అదికాదమ్మా! కృష్ణునకు నీయందు మోహానురాగము లున్నవనుటకు సందియము లేదు. అయినను నిట్టి యలంకారము లోకసహజము. నామాట వినుము. సమస్తాభరణములను ధరించి యుండుము. భువనమోహనమూర్తి యగు నాతఁడు నిన్నుఁజూచి- చూచినంతనే- ఆనందానుభవముతో నొక నిముషమైన తెప్పు సేయక- సంతతము భక్తుల కభయ ప్రదానములైన కరముల చేత, షోడశసహస్రగోపికా నాగాధాలింగితమున నలరారు కర

ములచేత, కుబ్జవక్రతఁ బాపి, యామెను జగన్మోహనఘుటికగా నొనర్చిన కరములచేత, నిన్నుఁ గౌఁగిలించుకొనును.

రాధ—నీపరిహాస మాపుము.

శార—ఇందుఁ బరిహాస మేమియున్నది. కృష్ణపరిరంభణసౌఖ్యము నీక నొకగడియలోన గాంచఁగలవు కదా!

రాధ—హా కృష్ణా!

శార—ఇంతలోన తొందరయా?

రాధ—(కృష్ణుని నుద్దేశించి)

మ. గడచెన్ పక్షయుగంబుగాఁ గడిపితిన్ • కంజాయతాక్షా! యికన్
గడుపన్ జాలను వేగవచ్చి నను నీ • కారుణ్యవారాశి సాం
ప్రదమౌ ముందు ముదంబుగూర్పుము సముద్యద్భక్తిఁ బ్రార్థింతు నీ
పడఁతిన్ సేవకురాల యాదవమణీ! • భక్తాఘచింతామణీ!

శార—(నిష్క్రమించి వెంటనే ప్రవేశించి) రాధా! ఈభూషణంబుల నలంకరించుకొనుము. పోనిమ్ము. నే నలంకరించెదను. (అట్లు చేసి) ఇప్పుడు దర్పణమునఁ జూచుకొనుము.

రాధ—(అద్దమునఁ జూచుకొని) శారదా! ఈయలంకార మంతయుఁ జూచి నాథుఁ డాగ్రహింపఁడు కదా! కంగిరెద్దుమెడనుండు గంటలవలె నున్నవని పరిహాసించునేమో! పోనిమ్ము. ఇవియన్నియుఁ దీసివేయుదునా?

శార—చాలు. చాలు.

రాధ—(మరల నద్దమునఁ జూచుకొని) శారదా! ఈచీర—

శార—నేనును నదియే చెప్పఁ బోవుచున్నాను. ఇది విడిచి- మల్లెమొగ్గల చీర ధరింపుము. రమ్ము. (ఇరువురును నిష్క్రమించి వెంటనే ప్రవేశింతురు).

శార—నాటకములోని వేషము పూర్తియైనది. ఇఁకఁ గృష్ణునియొద్ద నెట్లభినయింతువో?

రాధ—ఏమే! నీచమత్కారవాక్యములు! (ఇంచుక యూరకుండి) శారదా! నాప్రాణసహాయుఁ డింకను రాఁడేమే! వచ్చునని నీవు చెప్పుటచే యేనిముషమునం దా మహనీయుని దర్శింతునాయని చిత్త మువ్విళ్లూరుచున్నదే. చెలీ! ఆగ్రహింపక నందునిగృహమున నున్న సునందుని నొకసారి తోడ్కొని వచ్చెదవా? శ్రమ యిచ్చితినని తలంపవలదు. పొమ్ము. సత్వరముగ రమ్ము.

శారి—(నిష్క్రమించును).

రాధ—నాసామిఁ డింతవఱకును రాకుండుట కేమికారణము? వచ్చెదనని సునందుని ముందు పంపినవాఁడు రాకయుండునా? ఒకవేళ వచ్చినపిదప నందుని గృహమునఁ గుశలప్రశ్నవిచారణంబున నాలస్యమైనదేమొ?

[శారదయు సునందుఁడును ప్రవేశింతురు.]

శారి—రాధా! సునందుఁడు వచ్చినాఁడు.

రాధ—అయ్యా! బ్రాహ్మణోత్తమా! సునందా! నా దైవమేడీ? నా గోపాలకృష్ణుఁడేడీ? మధురనుండి వచ్చినాఁడా? ఇప్పుడు నందునిగృహమం దున్నాఁడా?

సునం—(కన్నులు నలుపుకొనుచు నూరకుండును).

రాధ—అయ్యో! మాట్లాడవేమి? కృష్ణుఁడు రాలేదా?

సునం—అబ్బా! నిద్రమత్తుమీఁద నాకు మాటలు వినిపించుట లేదు. మార్గాయాసమున డస్సియున్న నేను చక్కమాలినతోఁటలోఁబడి యెంగిలి దేవునిగా తినునప్పటికి తిన్నదే తడవుగా, నుసలు తెలియకుండ నిద్ర వచ్చినది. సుఖముగా నిద్రపోనియ్యకుండా యమదూతవలె నీశారద సిద్ధమై ఓసునందా! ఓసునందా! ఒక

సునందా! అని మేల్కొలిపి యిచ్చుకొనివచ్చినది. ఇక్కడకు వచ్చినా ననుమాటయే గాని యెప్పుడు వచ్చినాడో నాకే తెలియదు.

రాధ—సునందా! నే నడిగిన మాటకుఁ బ్రత్యుత్తర మీయవేమి?

సునం—నీమాట నేను వింటకదా! నా మనస్సంతయు నిద్రమీఁదనే యున్నది.

రాధ—నావల్లభుఁడైన కృష్ణుఁడు వచ్చినాఁడా?

సునం—వచ్చి చాలాసే పయినది.

రాధ—ఆహా! ఏమి నాభాగ్యము! నాస్వామి వచ్చినాఁడా! ఇప్పు డెక్కడ నున్నాఁడు?

సునం—ఆసంగతి నా కేమి తెలియదు.

రాధ—వచ్చెనని చెప్పితివే!

సునం—వచ్చెను గావునఁ జెప్పితిని.

రాధ—నందుని గృహమున నున్నాఁడా?

సునం—నందుని గృహమునకు వచ్చుటయు వెళ్ళుటయుఁగూడ నైనది.

రాధ—అక్కడనుండి వెళ్ళినాఁడా! హా కృష్ణా! కృపాసాగోపాలా! ఎంత మాయకాఁడవు. బృందావనమునకు వచ్చి నందుని మందిరమున నుండి ఈరాధను జూడకుండ నరిగితివా? ఎప్పుడు నీదర్శనభాగ్య మబ్బునో యని గడియ యొకయుగము గాఁ గడుపుచున్న ఈరాధను- భవదీయబాహాపరిరంభణసౌఖ్యాబ్ధి నోలలాడ నువ్విళ్ళూరుచున్న ఈరాధను- ఇక్కడ! మానపుచ్చి యరిగితివా? శారదా! ఈ నగలన్నియుఁ దీసివేయుము. నాకు వీనితో నేమిపనియున్నది. మఱియొక చీరెఁ దెమ్ము. ఈశృంగారము, ఈయలంకారము, ఈసౌందర్య మంతయు నెవరికొఱకు! సునందా! కృష్ణుఁడు లేని బృందావనంబున నీవ్రతమేల యుండవలయును.

పోమ్ము. సత్వరమ్ముగ మధురఁ జేరికొనుము. నీవా నందనందనుని గాంచి "నీవువచ్చి యెంతయో సంతసము గూర్తువని గంపెడాసతో నెదురుచూచుచున్న దీయువిదయగు రాధను- నిరంతరము నీపాదసేవఁ జేయఁ గోరు రాధను ఎప్పుడును నీ బాల్యక్రీడలు, బృందారణ్యవిహారము, యమునానదీసైకతప్రదేశసంచారముఁ దలంచుకొని యానందమందు రాధను — యీరీతి వంచించినందులకు సంతసించితివని చెప్పుము. కృష్ణుని యనుగ్రహమునకుఁ బాత్రురాలు కాని రాధ- ఇఁకఁ గృష్ణునకు దూరమగునని పలుకుము. దూరమగుట యేమి! ప్రాణములు విడుచునని యే చెప్పుము. పోమ్ము, పోమ్ము.

సునం—పోవుట యెక్కడికి?

రాధ—మధురకు.

సునం—ఎందుకు?

రాధ—శ్రీకృష్ణునిఁ జూచి నామాటలు చెప్పుటకు.

సునం—కృష్ణుఁడు మధురయందు లేఁడు గదా!

రాధ—మఱి యెక్కడ నున్నాఁడు?

సునం—ఇక్కడనే యున్నాఁడు.

రాధ—ఇక్కడ లేఁడని చెప్పితివి కదా!

సునం—నందునిగృహమున లేఁడని చెప్పితిని.

రాధ—మఱియెచ్చటి కేగి యుండును?

సునం—అమ్మా! రాధా!

తే. గీ. కుముదహితు రాకఁ గోరు చకోరియట్లు
నందనందన దర్శనానంద మంద
వేచి యున్న వారిని గారవించి యిటకు
వచ్చెఁ గాఁబోలు గోపాలవల్లభుండు.

రాధ—ముఖ్యమైనవారు నాయశోదయే కదా?

సునం—అంతకంటె ముఖ్యమైనవారు లేరా?

రాధ—ఎవ్వరు?

సునం—ప్రాత చుట్టాలు.

రాధ—గోపికలనియా నీయభిప్రాయము?

సునం—అబ్బా! ఈమాటలన్నియు నాకెందుకు? నోరుజారితే పృథ్వి దాటును.

రాధ—మాధవుఁడు చంద్రావళి గృహమున కరిగెనా యేమి?

సునం—తీగ కదిపితే డొంకంతా కదలును, నానోరు మంచిది కాదు. నన్ను మాటలాడించవద్దు.

రాధ—(శారదను జూచి) శారదా! ఈసునందవి మాటలనుబట్టి నాథుఁడు చంద్రావళి గృహమున కేగినట్లు తెలియుచున్నది. సునందా! నీవు నాయందుఁ గృపవహించి చంద్రావళి గృహంబునకు—

సునం—సరిసరి. నాకొంపమీఁదికి దెచ్చిపెట్టకు. కర్మముచాలక నోరు జారినందుకే విచారించుచున్నాను. అక్కడనున్న కృష్ణునికడ కీసమయమున సందేశము గూడఁ గొనిపోవుదునని నాబ్రతుకు చెప్పనా?

రాధ—పోనిమ్ము. శారదా! నానాథుఁ డెక్కడనుండిన నాకేమి? నాకుసిగ్గేల? నాకు గావలసినది భగవంతుఁడే. నీవాచంద్రావళి గృహంబునకే పొమ్ము. నానాథుని వీక్షించి నేను చెప్పినట్లుగా నేమని చెప్పెదవు. ఇటువినుము. రాధాధరపానమోదిత మనోభృంగుండ వని తలంచినందుకు దానికి వ్యతిరేకముగాఁ జంద్రావళీయధరపానమోదితమనోభృంగుండవైనందుకు సంతసించితి ననుము. (ఇంచుక యూరకుండి) కాదు. కాదు.

ఆమాట వినినచో నాథున కాగ్రహము రాఁగలదు. అమ్మహా త్మునకుఁ గోపము గలిగింపరాదు. నే నాతని కృపకుఁ బాత్రురాలను. ఏవిధమునకైన నాతనిని సేవ బ్రసన్నుని జేసికొనవలెను. పోనిమ్ము. భక్తరక్షణదీక్షాబద్ధకంకణుఁడవగు నీకొఱకు- షోడశసహస్రగోపాంగనాలోలుఁడవగు నీకొఱకు- సత్యభామయాజ్ఞయైనఁ గాని బృందావనంబున నడుగుపెట్టుటకు శక్తుఁడవుగాని నీకొఱకు- కుహనాయోగివై యుద్యానవనమున వంచించిన నీకొఱకు- ఇదిగో, ఈయర్ధరాత్రి తప్పక విచ్చేయుదువను నాశతో ఈరాధ వేచియున్నది. సత్వరముగ రమ్ము అని చెప్పుము. (ఇంచుక యూరకుండి) ఉం. ఉం. 'రమ్ము' అను వాక్యప్రయోగములో నాజ్ఞ స్ఫురించుచున్నది. అది తప్పుగాఁబట్టునే! అతఁడు సేవ్యుఁడు. నేను సేవకురాలను. అమ్మహానీయున కాజ్ఞ నిచ్చుట కే నెంతదాన! నేనే కాదు. చతుర్దశభువనంబులయందును నాతని కాజ్ఞ నిచ్చువా రెవ్వరును లేరు. కావున, అట్లు తప్పక నీచరణదాసి యగు రాధ భక్తిపూర్వకముగ నీపాదసరోరుహములకు నమస్కరించి యొక్కసారి విచ్చేసి యానందమును గూర్పుమని పలికిన దని నుడువుము. చంద్రావళి గృహంబున నుండుటచే నసూయవహించి రాధ యిట్లు బంపినదని యాతని చిత్తమునకుఁ దోఁచునట్లు జెప్పకుము. పొమ్ము. ఇఁకను పోలేదేమి?

సున.—అమ్మా! రాధా! నీకుఁ గలికత్తైగాఁ జేసినప్పు డావిరించి ఈశారదకు మఱి రెండుకాళ్ళు వచనంబులకును- మనోజవమును గూర్పనందులకును విచారించుచున్నాను. అట్లున్నచోఁ దలఁచిన మాత్రములోనే కృష్ణుఁ దెచ్చుట నున్నది- నీసందేశమును నవలీలగఁ గొనిపోయి వచ్చుచుండెడిది కదా. (శారదను జూచి)

శారదా! రాధ చెప్పినది కదా యని ఎందరిగఁ బయగత్తు
కుము. దారియందు మొగలిపల్లములఁ జూమకొనుము అందులోఁ
జందావళి యుండియుండు పెద్ద గొయ్యి యున్నది.

రాధ—అయ్యో! నామనోహరుఁడు వచ్చినప్పుడు దానిని గని పెట్టి
వచ్చునో లేదో!

సునం—వాసుదేవున కీమార్గములు క్రొత్తవి కావు. నావనిభామని
యగు గోపాలునకు గోవులు- గోతులు అక్కవచ్చునా?

రాధ—శారదా! ఆలసించుచున్నావేమి? కాలహరణమునకు నాచిత్తము
సైరదు ఇన్నిమాటలేల? అధరవాతునిందో, నీవు రాకున్న
రాధ ప్రాణములు విడుచునని గట్టిగఁ జెప్పుము. (వెనకలో
మురళీరవము విని) ఆగుము ఆగుము. నా నాథుఁడు కాఁబోలు!
వచ్చుచున్నాడు.

తే గీ. భువనమోహనమైన యా ♦ మురళి యదిగో
మ్రోగుచున్నది వింటివా ♦ పొలతియున్న
కరుణఁ గానుచు నాపైన ♦ గమలనయనుఁ
డరుగుదెంచెడి నాకు ధన్యతను గూర్చి.

సునందా! నీకు వినఁబడుట లేదా!

సునం—నా చెవులకు నేను ఏమి వినఁబడుట లేదు. అదియుఁగాక
నేవ్యక్తిపైనను నాకేవిధముగ మనస్సుపెట్టుకొని యున్నవారికి
ఆవ్యక్తి ప్రత్యక్షముగ నున్నట్లును, వావ్యక్తికంఠస్వరము విన
వచ్చి నట్లుగను దోఁచుచుండును. కాని- మఱియొక విషయము
గూడఁ జెప్పవలసియున్నది. వాడుఁ గొంచెము చెవుడుగూడ
నున్నది. కొంచెమేమిటికి పూర్తిగనే యున్నది. ఎప్పుడయినను
సత్యాంగనస్నానముచేసి- చెవిలో చమురు పోసికొనియున్నచో
నాకీ యవస్థ లేకపోవును. నా కట్టి భాగ్యము లేదు.

శార—ఎందుచేత ?

సునం—ఏమని చెప్పుదును? 'ఇంటిగుట్టు లంకకుచే' టన్నారు. నా భార్య నాకుఁ బరిచర్య చేయునది కాదు. నాచేతఁ జేయించుకొనునదే. అందుచేత అభ్యంగనస్నాన మారుమాసముల కొకసారి యేర్పాటు చేసినది. ఇదేమనుటకు వీలులేదు. గట్టిగ మాట్లాడితినా నాగౌరవము దక్కదు.

(తెరలో వేణుగానము వినవచ్చును.)

రాధ—సునందా! ఇప్పుడయిన గోపాలదేవుని వేణుగానము వినవచ్చినదా? దీనింబట్టి యతఁడు వచ్చుచుండెనందువా ?

సునం—ఆ! ఇప్పుడు వినవచ్చినది.

రాధ—కృష్ణా! రమ్ము. రమ్ము. ఈ సేవకురాలు నీదర్శనమునకై వేచియున్నది. నీ మురళీరవము వినినయంతనే నాదేహము జలదరించుచున్నది. రాధా కృష్ణా!

తే. గీ. బ్రహ్మగాంధర్వగీతవిభాసితంబు
కలుషహారిణంబు మానసాకర్షణంబు
నైన మురళిని మ్రోగించుమా! మఱొక్క
సారి; విందు, ముదము గందు జలజనాథ.

(ఇంచుక యూరకుండి) అయ్యో! అమ్మహానుభావుఁడు వచ్చుచున్నట్లున్నది. శారదా! నీ వెదురేగి తోడ్కొని రమ్ము కాదు. కాదు. నేనే పోయెదను. (ఇంచుక నడిచి) ఏమిది! కానిపించదు. నా గోపాలకృష్ణుఁ డేడీ? నాజీవితేశ్వరుఁ డేడీ? ఇప్పుడిప్పుడే యిక్కడకు వచ్చుచున్నట్లు బొడఁగంటినే. నాథా! ఇంతలోనె మాయ జేసితివా ? (సునందనుఁ జూచి) సునందా! వేణుగానము నీ కిప్పుడు వినిపించ లేదా ?

సునం—వినిపించినది.

రాధ—అట్లయిన నా హృదయవల్లభుఁ డేడీ?

సునం—ఈసంగతి నేను ముందే చెప్పితిని కదా! అమ్మా! కృష్ణుడు సామాన్యుడుకాడు. కపటనాటకసూత్రధారి. ఇట్లు వచ్చుచు మరల నేగృహము జ్ఞప్తికివచ్చి పరుగెత్తినాడో!

రాధ—తే. గీ. వేణుగానంబు నాలించి ♦ విభుని వెదకు
బహుమనోహరమును బోలు ♦ భంగి వినిని;
కొండమావుల గమనించి ♦ యేగి, జలము
బడయలేక భంగపడిన ♦ పాంథుమాడ్కి.

(కృష్ణు నుద్దేశించి)
తే. గీ. విరహతాపానలంబున ♦ వేగుచున్న
చాతకం బైన రాధాఖ్య ♦ సతికి గృష్ణ
మేఘదర్శనంబున గాదె ♦ మిగుల ముదము
కలుగునే! ముకుందా! నెమ్మి ♦ నేలు మేల.

శ్రీకృష్ణుడు—(ప్రవేశించి)
తే. గీ. ప్రియ తలంచిన మాధవుం ♦ డిపుడు, మదికి
దాపమును గూర్చెదనటంచు ♦ బలుకకుండ
దప్పులెల్లను మన్నించి ♦ దయను బ్రోవ
గోలుకతో మ్రొక్కవచ్చిన ♦ లీల రాధ!

రాధ—స్వామీ! పరమాత్మా! నను పాలకృష్ణుడా! శ్రీహరీ! నా భాగ్యముఫలించినది. పీతాంబరధరా! నమస్కారములు; గోవర్ధనోద్ధారా! వందనములు; రాధామానసచోరా! ఇదిగో-నీచరణసరసీరుహంబులకు నా భక్తిపూర్వకప్రణామంబులు.

(కృష్ణుని పాదములకు నమస్కరించుచున్నది.)

సునం—ఓహో! మాధవా! నీకిచ్చుటకు పుచ్చుటకు నాలసించుట చేత మధ్య మేము నలిగిపోవుచుంటిమి. అక్కట! యింత యాలస్యము చేసితి వేమి?

రాధ—అక్కడ నుండఁగా చంద్రావళి గృహమున నునిచియా నీయభి ప్రాయము !

శ్రీకృ—సునందా ! చంద్రావళి గృహంబున కరిగితినని రాధ కెవ్వరు చెప్పిరి?

సునం—మిత్రమా! రాధయు, శారదయు పాతివ్రత్యులు గారు. ఏవం భావనతో కల్పించి నాకనుపుసందలి రహస్యములను జారదీయుదురు. నామాట నమ్ముంచుము. బాల్యదశాదిగ నీగుణాదిశేష ముగు గాచిపడవేసిన రాధావధూటికి నేఁడు నీవు శాత్రవాఁడవా !

రాధ—(కృష్ణునిఁ జూచి) నాథా ! చంద్రావళి నిన్నిచ్చటకుఁ బోవుటకు ననుమతించినదా ? పోనిమ్ము. ఎట్లయినను నాకు నీదివ్యమంగళ విగ్రహము జూపించితివి. నాకదియే చాలును.

సునం— తే.గీ. నీకుఁ గృష్ణార్పణ మటంచు ♦ నిజశరీర
మర్పణము జేసిన సుశీల ♦ యైన రాధ
మనసు సంతోష వార్ధిని ♦ మున్గ మఱియొ
ననఘ! భవదీయ దర్శన ♦ మబ్బుకతన
సంగజుని మామఁ గని వార్ధి ♦ పొంగినట్లు.

రాధ—(కృష్ణునిఁ జూచి) ప్రాణనాథా ! నీదర్శనమే నిరంతరము గోరుచుండు నీసేవకురాలి యెడల నింత నిర్దాక్షిణ్యముఁ జూపుట తగునా? నాచిత్తమును శోధించుట కిట్లు సేయుచుంటివా ? మహాత్మా ! నిన్నుఁ జూడకయున్నచో నేను జీవింపఁగలనా?

శ్రీకృ—రమణీ ! నేను నిరంతరము నీయొద్దనుండుట యంతకు మధురమగుచున్నను నాచిత్తము మాత్రము నిన్నెడఁ బాసి యుండదు. నిరంతరమున నన్నుఁ జేరకుండి దూరమునఁ దున్న నాయందు నీమోహము నాగము లెక్కువగ నుండును. ఆకారణమున నీ వెవ్వనిను

నన్నుఁ దలంచుచుండవలె. ననుఁ గోరి చేరిన యట్లు సేయుచుం దును. పరమనిష్ఠాగరిష్ఠులైన యోగీశ్వరులకైన నసుదుర్లభుఁడనైన నన్ను నీధ్యానముచే మనంబున బాధించి పట్టితివి. నీకు సకల సుఖములు నిత్యములై యుండు.

సునం— మిత్రమా! ఇన్ని పలుకులు పలికితివి. కాని నా కొక్క సంశయము గలుగుచున్నది. దానినిమాత్రము నీవు తీర్పవలయును. ప్రస్తుతము నీకథకు బృందావనమే రంగస్థలము కావున నిక్కడ నున్న రాధయందు నీ కెక్కువ ప్రేమయా? చంద్రావళియం దెక్కువ ప్రేమయా? నిష్కల్మషముగఁ జెప్పుము.

శార— వీరివారికిఁ గలహములు పెట్టుటకు నీవు పెండిన నారదునివలె నున్నాడవే.

సున— ఏదియైన సంశయము వచ్చినప్పు డడిగి నారించుకొనవలయును గదా!

రాధ— సునందా!

తే. గీ. గోపికా గోపకుల యందుఁ గోప్యలందు
సకలజీవులయందును బ్రహ్మమొకఁడు
తెలుఁగుచుండెడి లోకైక విభున కెట్లు
పిరుపా రసభేదంబు వెలయు సయ్య.

(కృష్ణుని సమీపించి) కృష్ణా! గోపాలకృష్ణా! ఆచెక్కుల్పై గంటులేమి? శరీర మరుణ కాంతి వహించిన దేమి?

సునం— పనిలేమియును లేదు. బృందావనమునకుఁ దఱచుగ వచ్చు చుండుటచే చంద్రావళి మాధవుని శిక్షించియుండును.

రాధ— శారదా! ఆచంద్రావళి యెట్టి పరుసురాలు! ఇంత పాట పరిపరా! అయ్యో! కష్టస్థితియందున్న గోపాలదేవుని ముఖ కమలము గని సహింపఁజాలను. నానాథుని శరీర మిట్లలయుం

మట నాచంద్రావళి చిత్త మెట్లు సమ్మతించినదో కదా! సప
త్నీర్ష్యచే నే నిట్లు బలుకుచుంటినట లేదు సుమా!

సుమం—సవతిపైఁ గోపమునఁ గానుట కెట్లు వీలున్నది? ఒకరిద్దరైనచో నట్లనుకొనవచ్చును. అవతల నెనమండ్రుగురు. ఇవతల పదిగోపికలు. మధ్య నీవు.

రాధ—నానాథున కేమి శ్రమకలుగునో యని మనసార నాతనితో మృదుమధుర వాక్యములైనఁ బలుకను. సుకుమారశరీర మెక్కడ గందునో యని కౌఁగిలింపక యుందును. కమలపత్రసన్నిభము లైన మృదుచరణములు. శారదా! నమ్మెదవో లేదో కన్నులనైనా రుచు భయమున గట్టిగ నొత్తను. ఇంకేల? పరదేశదృష్టిని నీలమేఘశ్యామునిఁ దిలకించినచో దృష్టిదోషము కలుగునేమో యని క్రీగంటనే చూచుచుందును. శారదా! చంద్రావళి నానాథుని ముఖకమలముపై నుంచిన యాదృష్టము పోవుటకుఁ జాలఁ జాలను. నిజముగాఁ జాలఁ జాలను. ఈవ్యాకులతనా ప్రాణముల నుండిరమణునకుఁ నొప్పగును.

(నిష్క్రమించును)

సుమ—(తనలో) శ్రీకృష్ణునియం దీమె కెంతభక్తి యున్నదో యంత మోహ మున్నది. ఈకాంతకెంతో తెలివి యపారము.

శ్రీకృ—(తనలో)

తే. గీ. పరమవిజ్ఞానసద్భక్తి • భావ మైన
రాధకు నసూయ లేదు చం • ద్రావళి పయి
జాలి వహియించి నాపైన • బేలయగుచు
గిరి నేగ మదనుని • చిలుకవోలె.

తే. గీ. తనదు మోహాంబుఁ బ్రకటించు ♦ విమల మౌని
కైనఁ గోరెంబుఁ జూపించు ♦ ప్రణుతనము
పతి కిమ్మక బాసి నమ్మోద ♦ జలధి మునుఁగు
నాథు పరిరంభణము కాదె ♦ సాధనంబు.

(నిష్క్రమించుదురు).

సుదా—ఆర్యా! కృష్ణా! నీకు నమస్కారము లిప్పుడు నువ్వేల నన్ను వచ్చెద. (పోవుచున్నాడు.)

శార—నీ వెక్కడ కేగెదవు?

సుదా—మా కృష్ణునింటికి.

శార—"వైదికుని చేతి విద్య" యని పెద్ద లిందుకే చెప్పినారు. చాలుఁ జాలు. కలుపును చల్లనాకు పిడప బాలకృష్ణునిఁ జూడవచ్చునులే.

సుదా—శారదా! నీ వన్నట్లు నాకు లౌకికజ్ఞానము తక్కువయే సుమా! నీమాత్రము జ్ఞానము నాకున్నచో, నా భార్య నన్ను ముప్పు తిప్పలు పెట్టుచుండునా?

శార—నీవు భార్యచేతి కోనివాఁడవేనా?

సునం—అంత మహారాజు కృష్ణుఁడంతవాఁడే సత్యభామ చేతిలోని కీలుబొమ్మ యైనప్పుడు, అతని మిత్రుఁడనైన నేనుమాత్రము మారకయుందునా? (ఆవులించుచు) అబ్బా! అవని నింతల కాగలేక యున్నాను. నిద్రయే దీనికి మందు.

(నిష్క్రమించును.)

శార—(ఎడమకుఁ జూచి) అదిగో! ఆలిని కావలసినది వచ్చుచున్నది.

(నిష్క్రమించును.)

ఇది ద్వితీయాంకము.

శ్రీరస్తు.

రాధాకృష్ణ

తృతీయాంకము.

రంగము.

[శ్రీకృష్ణుని మందిరము ముందు విశాఖయొక్క ప్రవేశము]

విశా—(తనలో) కృష్ణుఁడు బృందావనమునకు వచ్చి యొంటిమానసు లగుటచే, మా రాధ తొంగిచూచి ఏవిధముగనైన నమ్మహాత్మునిఁ గోపాక్రాంతునిగ నన్నుఁ బంపినది. సహజకోపస్వభావ యగు సత్యభామకు నే నేగితినని రాధయొద్దనుండి సందేశముఁ దెచ్చిన కాంత యని తెలిసిన నాగ్రహించునేమో యని పురుషవేషమును ధరింపఁజేసినది. ఇట్టికార్యము నెరవేర్చుట మిగుల కష్టము. మాయానటనచక్రవర్తి యగుగోపాలదేవుని సన్నిధియందుఁ బురుషవేషమున నే నెట్లు భరియింపఁగలనో యాలోచించుచున్నది.

సీ. తరుణి నగు నేను వేషంబు • దాల్చి పురుషుఁ
డనుచు భ్రమియింపఁజేయుఁగా • నగుదు గాని
కంఠరవ మెట్లు మార్చఁగఁ • గలుగుదాన
నెట్లు కార్యసిద్ధిని బొంది • యేగుదాన.

కానిమ్ము. ఈవేషమున నింతదూరము వచ్చి యాలోచించినందువలనఁ బ్రయోజన మేమియున్నది? ఒకవేళ నా వేషము వాసుదేవు నెదుట బయలుపడినచో నష్ట మేమియు లేదు. రాధ యొనర్చినకృత్యమునకు సంతసించును; కాని సత్యభామ యెఱింగినచో నాప్రాణములు దక్కవు. (తన శరీరమును జూచుకొని) వేషము సరిపోయినది కదా! ఏమియు మఱచిపోలేదుకదా! ఇంక నమ్మదిగా మందిరప్రవేశ మొనర్చెదను. (కొంచెము నడిచి) అహో! మందిరసమీపమునకుఁ జేరితిఁ గాఁబోలు! (ఎదుటఁ జూచుచు) ఓయీ! ద్వారపాలకా! భగవంతుఁడగు శ్రీకృష్ణుఁ డేమిసేయుచున్నాఁడు?

[వృద్ధకంచుకి ప్రవేశించును.]

కంచు—(తనలో) అబ్బా! వృద్ధత్వమునఁ గాలము వెడలఁదీయుట మిగుల కష్టము. అందులో సేవకావృత్తి కష్టము చెప్ప నలవి కానిది.

తే. గీ. వార్ధకవిశేషమునఁ దేహ ◆ పటిమ తఱిఁగె
దృష్టిమాంద్యంబు గలిగెను ◆ స్మృతి నశించె
దానఁ జిరపరిచయు ◆ లైనవారి
దూరమున నున్న గుర్తింప ◆ నేర నైన.

భగవంతుఁ డగు వాసుదేవుఁడు గాన నా ముసలితనమును జూచి గ్రహించి నన్ను ద్వారపాలకునిగా నియమించినాఁడు.

విశా—(కంచుకిని జూచి) కంచుకీ! మాట్లాడ వేమి? శ్రీకృష్ణభగవానుఁ డేమిసేయుచున్నాఁడు?

కంచు—ఈతఁ డెవ్వఁడో! మాధవునిఁ జూచుటకు వచ్చియున్నాఁడు కాఁబోలు! కూర్చున్నదే తడవుగా నమ్మహాత్మునిఁ జూచుట కెవ్వరో యొకరు వచ్చుచుందురు. విసుగు లేకుండ నమ్మురవైరి

కూడ వచ్చినవారి కెల్లఁ దనదర్శన మిచ్చుచునే యుండును. ఏమయినను సరే, కొంచెమునే పూరకుండును . గాక !
(కూర్చుండును.)

విశా——ఈతఁడు నామాట వినిపించుకొనలేదు. బధిరుఁడు కాఁబోలు !
(బిగ్గఱగా) యాదవస్వామి యేమిసేయుచున్నాఁడు?

కంచు——పుణ్యకవ్రతము పూర్తియైనదా యని యడుగుచుంటివా? ఆ! నిన్నటితోడనే పూర్తి యైనది.

విశా——(తనలో) ఇదియేమి! నే నొకటి యడిగినఁ దా నొకటి చెప్పుచున్నాఁడు. పుణ్యకవ్రత మేమి? ఈతని మాటలఁజూడఁగఁ బుణ్యకవ్రత మనునది యొకటి వాసుదేవుని గృహమునఁ జేయఁబడినట్లు గాఁదోఁచుచున్నది. (ప్రకాశముగా) కంచుకీ! పుణ్యకవ్రతమని పలికితివే? అది యెట్టిది?

కంచు——పుణ్యకవ్రతమెట్టిదో నీకుఁ దెలియదా! దానిని సత్యభామాదేవిగారు చేసినసంగతి నెఱుంగవా? నీవు మధురకుఁ గ్రొత్తవానివలె నున్నావే!

విశా——మధురకుఁగాని- మధురనాయకునకుఁగాని నేను క్రొత్తవాఁడను గాను. కాని నేను మధురకు వచ్చి యొకసంవత్సర మైనది. మాది బృందావనము. మాధవసందర్శనార్థమై యరుదెంచితిని.

కంచు——ఓహో! మా గోపాలకృష్ణుని శైశవక్రీడకు రంగస్థల మైన బృందనుండి వచ్చినవాఁడ వగుటచే మాకుఁ బూజ్యుఁడవు.

విశా——అయ్యో! పుణ్యకవ్రతమును గూర్చి చెప్పవైతివే !

కంచు——నారదప్రబోధితురాలై సత్యభామ యావ్రతమును జేసినది. అందు పతిని దాన మిచ్చుట ముఖ్యాంశము.

విశా——ఇది యెట్టికత! పతిని దాన మిచ్చువ్రత మెచ్చటైనఁ గలదా?

అక్కటా! సాత్రాజితి కృష్ణుని వ్రతార్థమై దేవర్షికైన దాన మిచ్చినదా యేమి?

కంచు—ఇచ్చుటయుఁ దెచ్చుకొనుటయుఁ గూడ నైనది.

విశా—ఇచ్చిన దానమును మరల గ్రహింతురా?

కంచు—నిజమే కాని- వ్రతారంభమునకుఁ బూర్వమే దాన మిచ్చిన భర్తను మరలఁ గైకొనుట కతనియెత్తు బంగారముగాని, వానికి బ్రీతియగు మఱియొక వస్తువుగాని యియ్యవచ్చునని పలికెను. శ్రీకృష్ణుని దానముగా గ్రహించుట కెవ్వరును సాహసింపలేదు.

విశా—తే. గీ. అఖిలజగముల కధిపతి ♦ యైనవాని
నాదిమధ్యాంతములు లేక ♦ యలరువాని
నవని లీలకై యాదవుం ♦ డైనవాని
దానముగఁ గొన నెవ్వరు ♦ బూనఁగలరు.

కంచు—తుదకు నారదుఁడు గ్రహించినాఁడు. తరువాత నారాయణుని నా కిమ్మని సత్యభామ యతనిని బ్రార్థించినది. ఆ మాట కాతఁడు మాధవునితో సమముగ తూగు హేమ మొసఁగి తీసికొను మని చెప్ప- సత్యభామ తులయందు శ్రీకృష్ణు నుంచి తనమందిరమునఁ దక్కిన కాంతలమందిరముల నున్న హేమ రాసులు, అమూల్యభూషణములు వేసి తూఁచినను మాధవు నితో సమము కాలేదు. అంతట రుక్మిణీదేవి వచ్చి యా హేమ రాసులఁ దీసివేసి శ్రీహరికి బ్రీతికరమైన తులసిదళ మొక్కటి వేసి తూఁచినంతనే తులభారము సరిపోయినది.

విశా—ఏం హాస్యము! నగునాకును నెక్కువదను పుట్టి కార్యముల నే చేయుచుండుదును. ఓయీ! నారదుఁ డపరిమితము సత్యభామచే నెందుకుఁ జేయించెనో నిపు గ్రహింపఁగలిగితివా? సా తూ దిండరాదేవి యుకు రుక్మిణికన్న దానే యధికురాల

నను గర్వమును భంగముసేయుటకు సుమా !

కంచు—మనబోంట్లామాటఁ గట్టిగాఁ జెప్పఁగూడరాదు.

విశా—నిజము. నిజము. (ఇంచుక యూరకుండి) కంచుకీ ! నే నిచ్చటఁ దడయరాదు. మరల బృందావనమునకుఁ బోవలయును. నారాక నిప్పుడిగా వాసుదేవున కెఱింగించెదవా ?

కంచు—(నిష్క్రమించి వెంటనే ప్రవేశించి) ఓయీ ! శ్రీకృష్ణుండు మందిరమున మాత్రము లేడు. మందిరోద్యానవనమున కరిగి యుండును. ఇప్పుడే రాఁగలఁడు. మాధవదర్శనార్థమై బృంద నుండి యెవ్వరో వచ్చినారని సత్యభామాదేవిగారు విన్నంతనే, సత్వరముగ నిన్నుఁ గొనిరమ్మని యాజ్ఞాపించినారు రమ్ము.

విశా—(తనలో) ఇప్పుడు నే నేమిసేయుదును. కానిమ్ము జాగ్రత్తగా మాటలు చెడఁ గాక !

(ఇద్దరును నిష్క్రమింతురు.)

ప్రదేశము:—సత్యభామాంతఃపురము.

[ప్రవేశము—సత్యభామ, మంజరి.]

సత్య—ఇంతమాత్రమునకే గర్వము వహించినదిగా రుక్మిణి !

మంజ—సందర్భము లన్నియు నట్లు సమకూడినవి. లేకున్న నట్లుండునా ? నారదు బోధతో నగు పుణ్యకవ్రతము నీవు సేయుటయే!

సత్య—ఏమయినను సరే, కలహాశనుం డగునారదుని వాక్యము లింక విని యేకార్యమును జేయరాదు. సఖీ ! తోడికాంతలలో నా కింతచిన్నతనము వచ్చినదే ! కానిమ్ము. మించినదాని కిప్పుడు యోచించినందువలనఁ బ్రయోజన మేమి యున్నది? కాని యెవ్వరుగాను నా ప్రాణేశ్వరుని చిత్తముమాత్రము ద్రిప్పఁజాలరు. ఆ భీష్మకనృపాలపుత్రి యొనరించు పరిచర్యలకు సంతసించుఁ

గాక ! జాంబవతీమధురగానరసాబ్ధిలో మునింగి యుండుఁగాక !
కాళిందీతరుణీకమనీయభాషణంబులకు మోద మందుఁగాక !
భద్రావతనూటీసౌందర్యమునకు మురియుచుండుఁ గాక ! మిత్ర
విందతో మైత్రిం దగిలి యుండుఁ గాక ! సుదంతాలతాంగుల
గాఢాలింగనములపై భ్రాంతి వహించియుండుఁ గాక ! నానా
థుఁడు నామాట జవదాటకయుండును. ఎవ రేమనుకొన్న
నేమి ! నాకుఁ గావలసిన దదియే.

మంజ—నీప్రమాత్రి మన్నన సంతసించుచున్నావు ! నీనాథుఁడు చేయువ
లసిన పని చేయకున్నను. స్వవిషయము నీకు గోచరము
చున్నదా ?

సత్య—ఏవిషయమైనను నానాథుఁడు నాతోఁ జెప్పి చేయుననియే నా
యభిప్రాయము. ఇంతయేల ? ఇంతకుముందు బృందావనము
నకుఁ బోవుటయన్న నన్విల్లాడుచు చెప్పినవాఁడు. ఎందాల కను
కొంటివి ?

మంజ—పూజ్యులగు నందయశోదలను జూచుటకు.

సత్య—కాదు. కాదు. ఎత్తి పెంచి తనకుఁ దనకుఁ దక్కించుకొందమని
చూచుచుండు అత్తకొడుకు !

మంజ—రాధయా !

సత్య—మఱెవ్వ రనుకొంటివి ? కాని, అతివృద్ధ యగు ఆరాధిక-
నానాథునిపై నిట్టిభ్రాంతి వహించియుండుటకుఁ జిత్త మెట్లు
సమ్మతించినదో ! సిగ్గెల లేక పోయినదో !

మంజ—అమ్మా ! మోహమునకుఁ జిన్నలు లేవు. కాముకులకు
యుక్తాయుక్తవిచారణ ముండదు కదా !

సత్య—నీవు చెప్పినది నిజమే యగుఁ గాక ! మంచిచెడ్డలు తెలియక-
తెలియకేమి ! చిన్నపిల్లవా ! ముదిసిన తెంక! మాధవునిఁ

పోయినదిగాక! ఈతఁ డామెకోరిక కేల యంగీకరించుచుండవలయును. ఇఁక నొకవిశేషము- ఎప్పుడును బాలగోపాలాకృతిని నాథుఁ డామెకుఁ బ్రసన్నుఁ డగుచుండవలయునఁట! ఈసంగతి నీవు వింటివో లేదో?

మంజ—వినకేమి! అమ్మా! క్రొత్త ఆవకాయ మీఁద నున్న భ్రాంతి-ప్రీతి దానిపై నుండదు కదా!

సత్య—ఆబృందావనమునుండి వచ్చిన పురుషుఁ డింకను రాఁడేమి!

[తెరలో] ఇదిగో! వచ్చినాఁడు.

[విశాఖుఁడు—ప్రవేశించును.]

మంజ—ఇదుగో! బృందావనమునుండి వచ్చిన దూత!

సత్య—ఓయీ! నీవు బృందావనమునుండియే వచ్చితివా? నీ వెవరు?

విశా—అవును. నా పేరు విశాఖుఁ డందురు.

సత్య—ఇచ్చటికి నీ వరుదెంచిన నిమిత్త మేమి?

విశా—భగవానుఁ డగు శ్రీకృష్ణుని సందర్శించుటకన్న వేఱునిమిత్త మేమియును లేదు.

సత్య—(రహస్యముగా మంజరితో) నిజముగా నితఁడు రాధచేఁ బంపఁబడియుండినను నాసంగతిం దెలుపఁజాలఁడు సుమా!

మంజ—మాటలసందర్భమున నారహస్యమును మనము గ్రహింపలేక పోవుదుమా!

సత్య—విశాఖుఁడా! బృందావనమున రాధ కుశలముగ నున్నదా?

విశా—పూజ్యు లగు నందయశోదలను గూర్చియుఁ దక్కిన వృద్ధులను గూర్చియు నడుగకముందు రాధసంగతినే యడిగితి రేల?

మంజ—అడిగిన దోషమా?

విశా—దోష మేమి యున్నది.

సత్య—వాసుదేవపరబ్రహ్మమును దన యపూర్వలావణ్యశృంగారపాశములచేతఁ జిత్తమునఁ గట్టివేసిన దని పేరుగాంచిన దగుటచే నడిగితిని.

విశా—అపూర్వలావణ్యశృంగారపాశములచేతఁ గాదు- ఇట్టి దని వచింప వలవి కాని భక్తిచేత.

సత్య—ఓహో! అదియంతయుఁ గేవలము భక్తియేనా!

విశా—సామాన్యభక్తి కాదు. నిశ్చలమైనభక్తి- నిష్కళంకమైన భక్తి.

సత్య—ఇప్పు డాభక్తిని గూర్చిన విమర్శనముతో నేమిపని యున్నది. ఇంతకును నామెకుఁ గుశలమే కదా!

విశా—(సంశయించుచు) ఆ! కుశలమే.

సత్య—సంశయించుచుఁ బలుకుచుంటి వేమి? ఆమె కేమైన నస్వస్థత యొదవినదా యేమి?

విశా—గోపాలదేవుని దర్శనము గలుగుచుండకపోవుటయే యస్వస్థత. ఆమె నిరంతరము భగవత్సాన్నిధ్యమునందే యుండఁ గోరుచుండును గదా!

సత్య—(మంజరితో) వింటివా! ఈమాటలవలన నీ వేమి గ్రహించితివి?

మంజ—ఏమున్నది? ఏదియో రాధాసందేశము నితఁడు గొనివచ్చెనని తెలియుచున్నది.

సత్య—అందుల కేమియు సంశయము లేదు. ఈమధ్య రాధ రోగము బాగుగనే కుదిర్చితిని.

మంజ—నీ వేమి చేసితివి?

సత్య—ఆరుమాసములనుండి నాథుని బృందావనమునకుఁ బోనీయక యుండుటయే.

మంజ—ఇప్పుడు బృందావనప్రయాణము మాత్రము తప్పదని నా

యభిప్రాయము. ఎన్నియంతరాయములు గలిగించినను వాగదు.

సత్య—కానిమ్ము. (విశారదునిఁ జూచి) విశారదా! నే నెప్పుడును రాధను జూచి యెఱుఁగను. ఆమె యెట్లుండునో యెఱుఁగ వచ్చునా?

విశా—ఎట్లుండును? అందఱివలెనే.

మంజ—ఆసంగతి యందఱికిఁ దెలియును. సౌందర్యమును గూర్చి యీమె యడుగుచున్నది.

విశా—ఓహో!

తే. గీ. వాక్పతి రచితోత్కృష్టానుభవవిశేష
భావకవితశృంగార ప్రబంధమట్టు
లలరు నిరుపమలావణ్యజలధి సుమ్ము
మాధవానురాగసదన రాధ దేవి.

సత్య—(మంజరితో) చెలీ! వింటివా! ఆ రాధ మాధవానురాగసదన యఁట! (విశారదునితో) విశారదా! మాధవానురాగ సదన ఆరాధ యొక్కతెయే కాదు. బృందమం దున్న గోపిక లందఱును మాధవానురాగసదనలే.

విశా—భగవంతుఁ డగు వాసుదేవున కట్టిభేదము లేదు. కాని రాధ శ్రీకృష్ణుని వశ్యునిఁ జేసికొనిన ట్లెవ్వరును జేసికొనఁజాలరు.

సత్య—మంజరీ! గ్రహించితివా? వేశ్య కుండవలసిన గుణము లన్నియు నామెయొద్ద నున్నవనుట కాఁబోలు! అందుకనే నాప్రాణేశ్వరుఁ డాయమాయవలపులు, మోహచేష్టలు, మృదుమధురవాక్చా తుర్యము మొదలగునవి చూచి మోసపోయి దానికి దాసుఁడై నాడు. (విశారదునితో) ఓయీ! వాక్పతిరచితోత్కృష్టాను భవవిశేషభావకవితశృంగారప్రబంధముతో రాధ లావణ్య

ము తు బోల్చితివి. కాని, ముందు చెప్పవలసినది మొగము కదా. దానినిఁ గూర్చి చెప్పలే దేమి?

విశా—అమ్మా! రాధా దరహసితానన ముత్ఫుల్లాబ్జభ్రాంతి నలరు చుండును. ఇంత యేల? ఆ శ్యామసర్వాంగసౌందర్యము నేత్రోత్సవప్రదర్శినియై సకలసౌభాగ్యగరిమ నలరుచున్న దని చెప్పక తప్పదు. ఎంతసౌందర్యము తనకు లేకపోయిన నో సాటిదిది రానాథుఁ డగు గోపాలుని వశ్యునిఁ జేసికొనుటకు శక్తురా లగునా?

మంజరూ—ధవుఁడు వశ్యుఁ డగుట కేమి? కుబ్జకు వశ్యుఁడు గాలేదా?

విశా—కుబ్జ నను గ్రహించుట వరప్రదానముగ భావింపఁబడినది. (ఇంచుక యూరకుండి) అమ్మా! నే నరిగి యాముందిరంబున శ్రీకృష్ణుని రాకకై ప్రతీక్షించుచుందును.

సత్య—స్నానార్థమై యరిగిన యతఁ డిప్పు డిక్కడికే వచ్చును. (మంజరితో) చెలీ! ఈతఁడు రాధాసందేశముఁ గొనివచ్చినా డనుట సత్యము. నాధుఁ డెట్లు యిచటు బృందావనమున కరుగక మానఁడు. ఇందుల కేమి యుపాయము?

మంజ—ఇట్టిసమయమున నీవు ప్రయత్నముఁ జేసినను విఫలమగును.

సత్య—నా కొక్కయుపాయము తోఁచినది. నాథుఁడు బృందావన మున కరుగుట సత్యమైనచో నతనికిఁ దెలియకుండ మనముగూడ వెంట నరిగి, రాధా మాధవుల సంభాషణ విని వత్తము. (ఎదుటఁ జూచి) అదుగో!- నాథుఁడు సునందునితో వచ్చు చున్నాడు.

[శ్రీకృష్ణుఁడు, సునందుఁడు ప్రవేశము]

సునం—మిత్రమా! స్నానము చేయలేను, చలి యని యెంతచెప్పి

నను విసక బలవంతముగా నన్ను స్నానముఁ జేయించితివి కదా !

శ్రీకృ—ప్రాతఃకాలస్నాన మారోగ్యప్రదము. అందులో నీవు బ్రాహ్మణుఁడవు. బ్రాహ్మణుల కుదయస్నానము ధర్మశాస్త్రముల యందుఁ జెప్పఁబడియే యున్నది కదా. దీనివలన నీకు వచ్చు నష్ట మేమి యున్నది?

సునం—నీ వట్లే చెప్పుదువు. ఈ శీతలస్నానము వలన నాకు జలుబు చేసినచో మాగృహిణి యుపచారము చేయునది కాదు. నావలె నీ కుపచారము విషయమైన బెంగ యేమియు లేదు. ఎన మండుగురు భార్యలు నీ నోటివెంట నేవిధమైనయాజ్ఞ యెప్పుడు వచ్చునా యని రెప్పలు వాల్చకుండ శ్రవణరంధ్రములను బెద్దవిగఁ జేసికొని కనిపెట్టి యుందురు.

సత్య—(శ్రీకృష్ణునిఁ జూచి) ఆర్యపుత్రా ! నమస్కారములు.

శ్రీకృ—దీర్ఘసుమంగలీభవ.

విశా—వాసుదేవా ! వందనములు.

సునం—మిత్రమా ! ఈతఁ డెవరో క్రొత్తవానివలె నున్నాడే !

సత్య—నీకంటికిఁ గ్రొత్తవాఁడేమో కాని నాథునికిమాత్రము క్రొత్త వాఁడు కాఁడు. (శ్రీకృష్ణుని ముఖముఁ జూచి) అదిగో ! అటుఁ జూడుము. ఈరాయబారి మొగముఁ జూచినంతనే వాసుదేవుని మొగ మెట్లు వికసించినదో ! అక్కడనుండి వచ్చినవారినిఁ జూచినచో నాథునకుఁ గలుగునానందమునకు మేర లేకయుండును.

సునం—అమ్మా ! నీమాటలు నా కర్థమగుట లేదు. అక్కడనుండి యని చెప్పితివి. అది యేమి?

సత్య—నీ స్నేహితునినే యడుగుమనుము.

శ్రీకృ—(విశారదునిఁ జూచి) ఓయీ! ఎక్కడనుండి నీరాక?

విశా—(ఊరకొనును).

సత్య—విశారదా! ఊరకొననేల? గయ్యాళి సత్యభామ యున్న దనియా సంశయించుచుంటివి. బృందనుండి యని చెప్పలేవా?

సునం—కృష్ణా! ఇప్పటికిఁ దేలినది. బృందావనమునుండి వచ్చినాఁ డఁట! పేరు విశారదుఁడని సత్యభామ పిలుపునుబట్టి గ్రహించితిమి కదా! కాని, యొక్కసంశయముమాత్రము కలిగినది. నీతో నేను బృందావనమునకు—

సత్య—నీవు లేకుండ నాథుఁడు బృందావనమున కరుగునా? ఆసంగతి నే నడుగనక్కఱలేదు.

సునం—అమ్మా! నా వాక్యము పూర్తిగాకుండనే యేదియో చెప్పితివి.

సత్య—నీవాక్యపూర్తి యవసరము లేదు. గ్రహించితిని గదా!

సునం—ఏమి గ్రహించితివి?

సత్య—నీతో బృందావనమునకు నేనుగూడ వచ్చెదననియే కదా నీవు చెప్పఁదలంచితివి?

సున—ఆడవాళ్ళదగ్గఱ నున్నగుణమే యిది. ఎదుటమనిషి నోటినుండి మాట పూర్తిగ రాకమునుపే తమకుఁ దోఁచిన దెల్లాగున మాటలాడుదురు.

సత్య—అట్లయిన నీవు చెప్పఁదలఁచినమాట యేమి?

సునం—నీతో నేను బృందావనమునకుఁ బెక్కుసారులు వచ్చితిని. నీబాల్యస్నేహితుల నందఱినిఁ జూచితిని. ఈ విశారదునిమాత్ర మెచ్చటను జూడలేదని చెప్పఁదలఁచితిని. (కృష్ణునితో) మిత్రమా! చూచితివా? ఈ విశారదుని. శిఖండిజాతి పురుషునివలె నున్నా డేమి?

విశా—(తనలో) ఈ సునందుఁడు, బోడిజుట్టునకును, కాలి బొటవ్రే
ల్లికిని ముడివెట్టువాఁడు. నా వేషమును నానవాలుపట్టినచోఁ
గొంపతీయును. వచ్చినపని త్వరగాఁ దీర్చుకొని యావలఁ బడ
వలయును.

శ్రీకృ—మిత్రమా! నీపరిహాసవాక్యము లొక్కింతకాల మాపుము.

తే. గీ. బృందనుండి యేతెంచె నా నందమున, ని
తండు నన్నుఁ జూడ; నచట నా తల్లిదండ్రు
ల కుశలంబు నే నడిగి యాహ్లాద మొంద
వలదె, మానసంబున నిప్డు పరమసఖుఁడ!

సత్య—తల్లిదండ్రుల మాట కేమి, ముందు ముఖ్యమైనవారి సంగతిఁ
దెలిసికొనుము.

సునం—అంతకంటె ముఖ్యమైనవా రెవ్వ రచ్చట?

సత్య—రాధాదేవిగారు!

శ్రీకృ—(తనలో)

తే. గీ. రాధ యనుపేరు నాదు కర్ణములఁ బడిన
యంతనే మానసము హర్షజలధి మగ్న
మౌచుఁ బొంగు గంగాపగామహితజలము
పోసినంతనె గాలిమి పొంగినట్లు.

(విశారదునిఁ జూచి) విశారదా! బృందావనమున నాతల్లిదండ్రు లగు
నందయశోదలు సుఖముగ నున్నారా? న న్నెప్పుడయినఁ దలఁచుచుం
దురా? నన్నుఁ జూచుటకుఁ దొందరపడుచు రమ్మని చెప్పి పంపిరా?

సత్య—నిన్నుఁ జూచుటకుఁ దొందరపడునది రాధ గాని నందయశో
దలు గారు.

విశా—మాధవా! నీవు లేని బృందావనము అమవసనిశివిధమున
నుండును. నందయశోదలు నీ చెప్పు డుడుదెంతువాయని కన్నుల

వత్తులు పెట్టుకొని చూచుచుండిరి.

సుమం—విశారదా! గోపకాంతల సంగతి కూడఁ జెప్పుము. మా గోపాల కృష్ణుఁ డచ్చట లేక పోవుటం జేసి, గోపకులు తమ సంసారమును గోపికలతో సుఖముగాఁ జక్కపెట్టకొనుచున్నారు కదా!

శ్రీకృ—(నవ్వును).

సత్య—నాథా! గోపికల సంగతిఁ జెప్పిన నంత నవ్వు వచ్చినది! (విశారదునిఁ జూచి) విశారదా! అంతయుఁ జెప్పితివి. మాకృష్ణుని వలపుల సాని యగు రాధను గురించి కూడఁ జెప్పుము. నే నుంటి నని సంశయించుచుంటివా? నే నావలకుఁ బోదునా?- మంజరీ! ఈతఁడు రాధ సందేశమును నాథునకు రహస్యముగఁ జెప్పునుగాఁబోలు! మన మిక్కడ నుండకుండవలయును. నే నిచ్చట నుండుట నాథుని సంతోషమునకుఁ గూడ భంగము. రమ్ము పోవుదము. (పోఁబోవును).

శ్రీకృ—(సత్యభామ చేయిఁ బట్టుకొని) రమణీ!—

సత్య—ఎందుకు? ఈ రమణి యిచ్చట నుండుట మీకుఁ గార్యభంగము. ముందు రాధకుశల మారసి ఉబ్బి తబ్బిబ్బై పడవఁ గదా నీకు సత్యభామ కావలయును.

విశా—(తనలో) స్త్రీచిత్తములను విరించి యదియెట్టి విధముగ సృజించినాడు కదా!

తే. గీ. తనకొఱకు సెంత యనురాగ ♦ ఘనతఁ జూపు
చుండినను- గాంత యది యేమి ♦ చోద్యమో! ని
జేశ్వరుఁడు పరకాంతతో ♦ ననసి నేని
యోర్వ సహియింపక యసూయ ♦ నొందుచుండు.

(ప్రకాశముగా) కృష్ణా! ఆ రాధారమణి—

సత్య—వాసుదేవుని సత్వరముగఁ దోడ్కొనిరమ్మని నీకుఁ జెప్పినదా యేమి? నీవు వచ్చిన కార్య మదియేకదా! రాధామాధవసంయోగనాటక మాడించి పుణ్యముఁ గట్టుకొనుము.

శ్రీకృ—విశారదా! "ఆరాధారమణి" యని యేదియో చెప్పఁబోయి యాపివేసితివి.

విశా—ఏమున్నది. నిరంతరము నీ నామస్మరణము - నీ దివ్యమంగళవిగ్రహసందర్శనవాంఛ - తప్ప నామె కన్యచింతనము లేదు. ఎప్పుడును నీసన్నిధియం దామె యుండఁ గోరుచుండును.

సునం—ఇక్కడ నున్న భార్య లెనమండుగురును జాలకా - ఆమెకూడ నిచ్చటకు రాఁదలఁచినది! చాలు నాయనా! దూరముగ నుండుటయే యామెకు శ్రేయస్కరము. ఇక్కడకు వచ్చెనేని మా సాత్రాజితీదేవి గారు—

సత్య—సునందా! నా పే రెత్తుచుంటి వేమి? రాధ యిక్కడకు వచ్చినచో నే నసూయఁబొందుదు నని చెప్పుటకా యేమి? అట్టి యసూయతో నా కేమిపని యున్నది. ఆముద్దులముదితయందనురాగముఁ జూపువాఁ డితఁడు - ఈతనివలన సౌఖ్యమును గాంచునది యామె - మధ్య నాకేమి?

శ్రీకృ—విశారదా! జగమంతయు నన్నుగ భావించు, ఆరాధ—

సత్య—విశారదా! ఆరాధనుగూర్చి యెంతచెప్పినను నీతని తనివి తీరదు. ఈసందేశ మోములకుఁ గొనితెచ్చితివి? ఇంతకంటె నామె నిచ్చటికే తోడ్కొనివచ్చినచో బాగుండునే!

శ్రీకృ—(నవ్వును.)

సునం—అమ్మా! రమ్మని పలికినచో మన మధురకారాధ తెక్కలు గట్టుకొని వాయువేగమున వాలఁగలదు. కాని, నీయాజ్ఞ లేనిదే యట్టిది జరిగెనేని బ్రదుకుదెరు వుండునో లేదో యని

మాకృష్ణుఁడు సంశయించుచున్నాఁడు.

సత్య—ఏమీ! శ్రీకృష్ణునకు నాయాజ్ఞ కావలయునా? ఔరా! ఏమి మాయకాదు! ప్రతివిషయము నాతోఁడఁ జెప్పియే చేయుచుండెనా? అబ్బా! సత్యభామను జూచిన మాధవున కెంత భయము! (కృష్ణునిఁ జూచి) నీవు నన్నుఁ గాంచి భయ మంద నక్కఱ లేదు. ఆరాధను. నీవు జన్మించిననాఁటనుండియు మనస్సు నీమీఁదనే నిలిపియుంచిన రాధను. బాల్యక్రీడలను జూచి మోహించి పెద్దవాఁడ వైనపిమ్మటఁ దన కనుకూలునిగఁ జేసికొనవలయునని, "ముద్దు" అనునెపమున చంకఁబెట్టుకొని చరించుచు, నప్పటి కేదోవిధమున మోహమును దీర్చుకొనిన రాధను. మహారాజాధిరాజుల తనూజలకన్న నసమానవిలాసవతి యని నీచేఁ దలఁపఁబడుచున్న రాధను. నీకును నాకుకును నున్న వయసుతారతమ్యమును గాంచి లోకులు జూచి నవ్వుదురని యైనఁదలఁపక- సంశయింపక-సిగ్గునొందక- ఈమాటఁ జెప్పుటకు నాకే సిగ్గగుచున్నది; నిన్నుఁ బతిగాఁగోరిన మునలి గొల్లదొరసాని యగురాధను—మధురకుఁ బిలిపించుకొనుటకు నాయాజ్ఞ యేలకావలయును! అట్టికోరిక యున్నచో- నిప్పుడో కాదు- ఇప్పుడే- ఈక్షణముననే పిలిపించుకొనుము. వాయువేగమునఁ బోవు నశ్వములు బూన్చినరథము బంపుము.

సునం—అమ్మా! అట్టి వేమియుఁ బంపనక్కఱలేదు. ఆమె యిప్పుడిక్కడ లేదా?

సత్య—ఏమి! ఇక్కడనే యున్నదా? అవురా! ఎంతమాయ! నాథా! ఆమె నీపురముననే యొక్కడనో దాచియుంచి పైకిట్లు నటించుచుంటివా? రాధయనిన నీ కింతప్రేమయా? ఇంత యనురాగమా? ఇంత మోహమా? అక్కటా! నేను నీచే వంచింపఁ

బడితిని. నాయందు నీకు నిష్కళంక మగుప్రేమ యున్నదని తలంచితిని. మహారాజులకన్న నెక్కుడు భాగ్యవంతుఁ డగు సత్రాజిత్తుతనూజ నగు నాకన్న - సౌందర్యవిలాసములయందు నాకీజనచూళికాభరణ మనిపించుకొనుచున్న నాకన్న - శ్రీకృష్ణునకుఁ గడుఁబ్రియముఁగూర్ప నెఱఁదియని జనవినుతిఁగన్న నాకన్న - ఆహా! దధిఘృతక్షీర విక్రయమునఁ బొట్టబోసికొను వారికిఁ బుత్రికయైన యారాధ. బృందావనంబున జొన్నకూడు దినుచు, నగరముఖ మెన్నఁడు నెఱుఁగక, నాగరికతయన్న నేమో తెలియక యున్న యారాధ - అసమానరూపలావణ్యములయందు సహస్రాంశమైనను నన్నుఁబోలని యారాధ - తన ముసలితనమును దెలియనీయకుండుటకై వన్నెచిన్నెలు గలిగించుకొని, మెఱుఁగురంగులు బూసికొని, నిన్ను వంచింప వశ్యునిగాఁ జేసికొనిన యారాధ - అహా! నీ కెక్కువ యయ్యెనా! సరే! ఇఁక సత్యభామ యెందుకు? రాధ యుండినఁ జాలును గదా! ఆరాధయే నీకు సంతోషము! ఆరాధయే నీకు సౌఖ్యము! ఆ రాధయే నీకు మోక్షము! నీకు సమస్తము రాధతోడనే యున్నది ప్రపంచమున నెక్కడఁ జూచినను నీకు రాధయే కనిపించుచుండును. హమ్మ. రాధయొద్దనే యుండుము. ఆబృందావనమున రాధతోడనే కాపురము సేయుము. సత్యభామను మఱచిపొమ్ము. (చెలికత్తెను జూచి) మంజరీ! మాతండ్రి మాధవునిమాయలోఁ బడినాడు. గోపాలుని హృదయము కళంకయుతమైన దని తెలియక - అసమాన విలాసవతులగు భార్యలను జూడక - పల్లెటూరివాఁడు గొల్లపడుచులఁగూడు జారుఁడని యెఱుంగక - ఐంద్రజాలికునివిధమున నందఱు నాడించు కుహనాగోపాలుఁ డని యెఱుఁగక - యాతనికి నన్నిచ్చినాడు.

సునం—దేవీ! సాత్రాజితీ! రాధ యిక్కడనే యున్నదని నేను చెప్పుటచే నాశుధారగా నింతకావ్యముం జెప్పితి వమ్మా! రాధ యిక్కడనే యున్నదనినమాట కంతరార్థము నీవు గ్రహింపలేకపోతివికదా? రాధ నిరంతరము మాధవుని హృదయమునందే యున్నదని నా యభిప్రాయము.

సత్య—(కృష్ణునిం జూచి) రాధ నామమును నెప్పుడు హృదయమునందుంచుకొని బెంగఁ గొనుచుండుటకంటె, నామెనే వీపునకుఁ గట్టుకొని తిరుగుచుండుట మంచిది. నాథా! నీచిత్త మామెయం దింతలగ్నమై యుండుట కాఁబోలు నేమిమంత్రములు ప్రయోగించెనో కదా!

సునం—అమ్మా! ఇదేదో పెట్టుమందుసంబంధమని నాతలంపు

సత్య—పెట్టుమందుకాకున్న నా నాథున కా రాధికయందలి యనురాగ మింతగాఁ దలకెక్కునా?

సునం—ఆ పెట్టుమందు నీతనిచేఁ గ్రక్కించుటకు నే నుపాయముం జెప్పుదునా ?

సత్య—సునందా! ఉపాయ మేదైనం దెలిపి పుణ్యముం గట్టుకొనుము. ఆరాధతో మేము వేగలేకయున్నాము. వార్తలమీఁద వార్తలు! రాయబారులమీఁద రాయబారులు!- అబ్బా! ఒక్క నిముసమైన మధురయం దుండనీయదే. ఎప్పుడును నాథుం దననెత్తిపైఁ బెట్టుకొని యూరేగవలయునని యనుకొన్నది కాఁబోలు! అగ్నిసాక్షిగ నీతనిం గైకొన్న యర్ధాంగులము మే మేమైపోవుదుమని తలంచెనదో! మాదరిసకు నీతనిఁ జేరనీయకుండఁ జేసి- తానొక్కతె యీతనిం గూడి కులుకఁ దలఁచినది కాఁబోలు!

శ్రీకృ—(నవ్వుచు) రమణీ! నీ యనవసరమైన వాగ్వ్యయముం జూచి నాకు నవ్వువచ్చుచున్నది.

సత్య—అవునవును. రాధ సంగతిఁ జెప్పిన నవ్వు- నావిషయముఁ జెప్పిన విచారము- రాధికామాయామోహపాశబద్ధుఁడవై నన్నింత యెల్లిదంబుగఁ జూచెదవా! ఇట్టికపటాంతఃకరణుఁడవని యెన్నఁడును దలంపనైతినే. ఆహా! మాయ లిక్కడ- మాట లక్కడ, తలఁపు లిక్కడ- వలపు లక్కడ, పొందిక యిక్కడ- చిత్తమక్కడ, కపట మిక్కడ- యనురాగ మక్కడ.

సునం—అంమలకనే- ఆపెట్టుమందుకు విఱుగు డిప్పటికి నాకుఁ దోఁచినది. రాధ తలఁపునకు వచ్చినప్పుడు, ఈతఁడు బృందావనమునకుఁ బోయి వచ్చుచుండుటయే.

శ్రీకృ—(సునందునితో)

తే. గీ. జగమునం దోఁచు ప్రతివస్తు ♦ సమితియందు
గలఁడు వాసుదేవుఁ డటంచుఁ ♦ దలఁచి నన్ను
భజన జేసెడివారికి ♦ వశుఁడ నేను
పెట్టుమందుల పనియేమి ♦ చెలసఖుఁడ!

తే. గీ. బాల్యమాదిగ నాసేవ ♦ పరమమోక్ష
మంచు మదిని భావించి య♦హర్నిశలును
నన్నె చూచుచుండెను కార♦ణమున! సఖుఁడ!
వశుఁడ నైతిని రాధికా♦వనిత కేను.

సత్య—మంజరీ! వినుచుంటివా? నాథుని పలుకులు! ఆరాధిక యాతనియందసమానభక్తిని బూని యహర్నిశ లీతని నే చూచుచుండుటచేత నామాయలాడికి వశ్యుఁడైనాఁడఁట! రాధకున్న భక్తి నాకు లేదని చెప్పుటకే కద యాతఁ డిట్లు బలికినాడు! (కృష్ణునిఁ జూచి) ఆహా! రాధముందు నేను బనికిరానిదాననైతినా? ఆనామమున కింత యాధిక్యత్వ మీయవలయునా? నాకు నీచస్థానమా! నలుగురిలోఁ నాకుఁ దలవంపులు ఘటిల్లఁ

చేయుదువా? ఇందులకేనా సత్యభామను వివాహమాడినది? (మంజరినిం జూచి) మంజరీ! నే నిచ్చట నుండఁజాలను. పోవుదము పద. ఈతఁడు రాధం దలఁచి, సంతోషపారావారనిమగ్నుఁడై నన్నుం జూడకయున్నాఁడు. రమ్ము. (పోఁబోవును.)

శ్రీకృ—(సత్యభామను వారించి)

మ. నను వీక్షించిన మోముఁ ద్రిప్పఁ దగునే ♦ నామాట లాలించి నా
గనుబొమ్మల్ ముడివేసి యీగతి మహోగ్రంబైనదృష్టిన్ ననున్
గినుకన్ జూచెదవేల? సత్కృప నిఁకన్ ♦ వీక్షించి, పద్మాస్య! య
ల్కను వీడంగదె! చేతనైనయెడలన్ ♦ గంజాస్త్రు వారింపవే!

(చేయిం బట్టుకొనుచున్నాఁడు).

సత్య—(చేయి వదలించుకొని) అందుకు రాధ యున్నది. కావలసిన యభీష్టము లన్నియు నామె తీర్చును. నీమన్ననఁ గాంచిన దా రాధికయే కదా! సత్వరముగ బృందావనమున కరుగుము. నీకొఱకు రాధ వేచియుండును. నాతోడి నీకేల? సత్యభామ యేమయిన నీకేల? ఈసత్యభామ శరీరమునుండి కొంచెము ప్రాణము లేచిపోయినచో- హాయిగ- శాశ్వతముగ- రాధతో వినోదించవచ్చును. అప్పుడు నిన్నడ్డుపెట్టువా రుండరు. ఇట్లు పలుకుచుండుటచేతనే కదా గయ్యాళిసత్యభామ యని నాకుం బేరు వచ్చినది!

శ్రీకృ—పద్మేందువదనా! ఈ యకారణకినుక యేల? నా ముద్దుల భార్యవైన నీ కేమికొఱఁత యున్నది? తనమనోధన మంతయుం నీకొసంగిన కృష్ణుఁడు- నీయాజ్ఞ నెప్పుడును దాఁటియెఱుఁగని కృష్ణుఁడు- ఎట్టి దుర్లభమయినకోరిక లైనను నవలీలగాఁ దీర్చి నీకృపకుం బాత్రుఁ డగుచుండు కృష్ణుఁడు ఇదుగో- చేతులు కట్టుకొని నీయెదుట నిలిచియున్నాఁడు. కటాక్షవీక్షణంబులఁ

బ్రిపరింపఁ జేయుచు. (బ్రతిమాలుట నటించును).

సునం— భార్యాభర్తల కలహమునందు- భర్త భార్యను బ్రతిమాలుట దోషముకాదని ధర్మశాస్త్రమునందుఁ జెప్పఁబడి యున్నది. ఇది యుఁగాక 'పట్టిగోడ్డుపకు వార్పు లెక్కువ' యనునట్లు సాత్రాజితీదేవి పై కింతతీవ్రముగ మాటలాడుటయేగాని, యంతరంగమున నావంతయు నీపైఁ గోపము లేదు.

శ్రీకృ— నీ వన్నమాట నిశ్చయమే.

తే. గీ. కోప మెక్కువగాఁ జూపు ♦ కుందరదన
యాత్మఁయం బ్రేమకు నిలయు ♦ మాఁచు నుండు
తన్నునట్టి గోడ్డే కదా ♦ తప్పకుండఁ
బాలు వృద్ధిగా నిచ్చును ♦ వరసఖుండ!

సత్య— గోపాలుఁడ వగు నీ కీవిషయము పూర్తిగాఁ దెలియును.

శ్రీకృ— నారీమణీ! నీ వకారణముగ నాపైఁ గినుక వహించి యిట్లు పలికెదవు గాని, నేను నీయెడలఁ జేసిన దోష మేమి యున్నది? నీకంటెఁ దక్కినకాంతలయందుఁ జూపిన గౌరవ మేమియున్నది?

తే. గీ. అమరనంతతి కసుభీతి ♦ నంద మొన్న
నుగ్రరణమునను బల్మిమై ♦ నోర్చి, పారి
జాతమహిజాతమును దెచ్చి ♦ పడఁతి! నీకు
పెరటిచెట్టుగఁ జేయుట ♦ మఱచినావె.

రాధ యను పేరు విన్న నాకు మహానంద మని పలికితివి. నీకంటె సకాంతయందుఁ జూపిన యనురాగ మేమి యున్నది? రాధకంటె నీవె గొప్పదానవు.

సత్య— మాటల కేమి? ఎన్నియైనఁ బలుకవచ్చును.- జారచోరచేష్టలు- మాయమాటలు- నీ కుగ్గుపాలతోఁ బెట్టఁబడిన వేగా! నీవు రాధకంటె గొప్పదానవని పలికినంతమాత్రమున- నేను

సంతసింతువా ? నాయం దట్టియనురాగ మున్నచో- వాగొల్ల సుందరినిఁ జూచుటకు- అబ్బా- నెలకుఁ బదిసారులు- తల్లిదండ్రులను జూచుటకని వంకఁబెట్టుకొని బృందావనమునకుఁ బోవుచుండవలె ? ఎట్టికార్యము చేసినను నీవు సమర్థించి తప్పించుకొనఁజూతువు. పరసత్వమునందు ననుభవజ్ఞానము విశేషముగ నున్న యీపల్లవకాంతకంటె నేను గొప్పదాన నగుట యెట్లు?

శ్రీకృ—

తే. గీ. భక్తి విజ్ఞాన వైరాగ్య ♦ భావవాశ
మానసమునఁ గట్టఁగలెదు ♦ పొలఁతి రాధ
యిట్టి వేమియు లేని, నీ ♦ కేన కట్టు
వడితి సౌందర్యమునఁ జూచి ♦ వాదిదాక్షీ !

సునం—స్వామి! తమరు చెప్పిన మాటయం దసత్యమేమియు లేదు.

శ్రీకృ—(విశారదునితో) విశారదా ! పూజ్యు లగునందయశోదలు నన్నుఁ జూడఁదలఁచుచున్నారా ! కుమారులకైఁ దల్లిదండ్రుల కుండుప్రేమ వర్ణనాతీతము కదా !

మంజ—(సత్యభామను జూచి) అమ్మా ! భగవానుఁ డగు వాసుదేవుండు నేఁడు బృందావనమున కరుగునా యేమి ?

సత్య—రాధయొద్దనుండి వార్త వచ్చినపిదప యొక్కనిముస మీతనికి మధురయందుఁ గాలు నిలచునా ? హృదయమంతయు నీతనికి రాధావధూటితోడనే యున్నది.

శ్రీకృ—రాధా—

సత్య—రాధమీఁద నున్న మోహ మెదట నున్న వ్యక్తి నెవ్వరో గాంచ గుర్తింపనీయకున్నదే ! నీకంటికిఁ గనఁబడినవా రెల్లరును రాధలే యగుచుంటిరా ? ఇదిగో- చూడుము. నేను, రాధను గాను. జారచోరశిఖామణివయు, మాయమాత్రలంత్రి

విద్యావిశారదుఁడును నగు వాసుదేవుని- అగ్నిహోత్రుని సాక్షిగ వివాహమాడిన సత్యభామను- నీ కల్లబొల్లిమాటలను నమ్మి తన సర్వస్వము నీ కర్పించిన సత్యభామను- నీ కపటానురాగమునకు సంతసించి యొడలు పరవశముఁ జేసికొను చుండు సత్యభామను- శ్రీకృష్ణునకుఁ దక్కిన కాంతలకంటె నాపైననే యెక్కువ యనురాగము- [illegible] నాకే జనలోకంబునఁ బాటు నను సత్యభామను—నాథా! తెలిసినదా!

శ్రీకృ—సాధ్వీమణీ ! నే నవఁదలఁచిన మాట పూర్తిగ వినకుండనే యట్లు బలికిన నే నేమనఁగలను !

సత్య—నీ వనఁదలఁచిన మాట యేమి ?

శ్రీకృ—ప్రపంచమంతయు నీకొఱకె రాధావశమాత్రము గాదు. సత్యభామయందనే యున్నది యని చెప్పఁబోయితిని.

సత్య—సత్యభామయందె యున్నది కనుకనే యిట్లున్నది. ఆడువారికే కాఁబోలు. పుడిపుడికి బృందావనమునకుఁ బరుగెత్తుట! నిద్రియందుఁగూడ రాధికను జూచినట్లు కలవరించుట! అహా నాగోపాలా ! ఎంత శ్రుతిహితముగాని మాటలు !- ఎంత నీయబద్ధములు !- ఎంత నీకల్లప్రేమ !- (మంజరినిఁ జూచి) మంజరీ ! ఇతఁడు బృందావనమున కరుగుచు- రాధతోఁ గులుకును.

శ్రీకృ—(స్వగతమున) మిత్రమా !

తే. గీ. నన్నుఁ జూడంగ బృందావ • నమున రాధ
సజ్జనారాధ్య పరితాప • జలధిఁ గూలి
వేచియున్నను గావున • వెడలవలయు
నడ్డగించిన సత్య కోపంబు • బెనఁగుచున్న.

తే. గీ. సత్యకును వాగ్విహా మొదవ ♦ సలుపఁజాల
విద్విమోహిని రాధను ♦ విడువఁజాల
నుభయతారకమార్గ మేదో! సఖుండ!
సరగ వచియింపుమా నాకు ♦ సంతసముగ.

తే. గీ. రాధ పేరు విన్న తోడ ♦ క్రోధరసము
వ్యక్తిరూపముఁ దాల్చును ♦ భామయందు
మృదుమధుర వాక్యఘుటికచే ♦ సదమలాంగి
స్వాంతమున శాంతమును గూర్చి ♦ చనఁగవలయు.

సునం—నిజమే- వ్యాపారము రసాభాసు కాఁగూడదు.

సత్య—(కృష్ణునిఁ జూచి) సత్యభామయం దున్న ప్రేమ యిదే. అనురాగ మిదే. కారుణ్య మిదే. అహా! ఏమిసారస్యము! అగ్నిహోత్రిసాక్షిగ నిన్నుఁ బైకొన్నయర్ధాంగి- యొకప్రక్క నుండ- ఎక్కడనో గొల్లపల్లెలో నిన్ను వలచి విడాఁదఁబడిన గొల్లసాని కుశలవార్తల నరయుచు- గోదమీ దపిల్లి వాటముగ నెమ్మదిగా బృందావనమునకుఁ బోవుటకుఁ జూచుచుంటివా?- ఇప్పుడు నీవు బృందావనమున కరుగుదువా? ఎందుకొఱకు? ఆ! మఱచితిని- బృంద కేగుటకుఁ గారణ మేమియున్నది. ఎప్పుడును నిన్ను చలిదిమూటవలె భుజములపైఁ బెట్టుకొని యూరేగఁదలఁచిన రాధకొఱకు- భక్తి యను నెపముఁ గల్పించుకొని, నిన్ను మోహసముద్రమున ముంచివేసిన రాధకొఱకు- కట్టుకొన్న భార్యల నందఱిని విడిచి, అఖిలభాగ్యభోగంబులఁ బరిత్యజించి, మధురానగరనివాసము విడిచి, బృందావనమునకు వచ్చి యహర్నిశలు తన్నుఁ గనిపెట్టుకొనియుండమని నీకు బోధించు రాధకొఱకు- మాయవలపులు జూపి తక్కిన భార్యలయందు నిన్నుఁ బ్రేమకు దూరముగఁ జేసిన రాధకొఱకు!-

నాథా! ఏమందువు?- అందుకే కద నీవు పోవుట! పొమ్ము. పొమ్ము.

శ్రీకృ—తరుణీ! ఇటు వినుము. నేను బృందావనమునకు—

సత్య—విననక్కఱలేదు తెలిసినది. నేను బృందావనమునకుఁ బోయెదనని నాతోఁ జెప్పనేల? నాయాజ్ఞతోఁ నీ కేమిపని యున్నది? నీ విక్కడ- పేరునకుమాత్రి మీసత్యభామయొద్ద నున్నను, యింతకుమున్నే నీమానసపతంగము బృందయందు వ్రాలినది.

శ్రీకృ—ప్రేయసీ! ఆగ్రహింపక యిటు వినుము.

తే. గీ. బృంద యనిన నాకుఁ బరమ ♦ ప్రీతి; బృంద
యందుఁ గలవారలెల్ల నా ♦ కాప్తులబల!
దానిచే బృంద కేగుట ♦ తప్పదయ్యె
ననుమతింపుము పోవఁగఁ ♦ గినుక విడిచి.

సత్య—అవు నవును- బృందావనమున రాధ యుండుటచే నీకుఁ బ్రీతియే బృందావనమే కాదు- రాధ యెచ్చటనున్న నాప్రదేశము నీకుఁ బ్రీతికరమే. రాధయొద్దకుఁ బోవుటకు నాయాజ్ఞ యెందుకు? ఆగొల్లముదుసలితోఁ గులుకుటకు నాయాజ్ఞ యెందుకు? ఆవలపుటకత్తెతో సరసల్లాపములాడి మైమఱచి యుండుటకు నాయాజ్ఞ యెందుకు? నీ వడిగిన నేమి! అడుగక యున్న నా కేమి!- బృందావనమున కరుగుదువు కాఁబోలు!- రాధను జూచి యానందింతువు కాఁబోలు! రాధాపరిరంభణసౌఖ్యంబున నొడలు మఱచి గంతులిడెదవు కాఁబోలు! బృందావన మంతయు శ్రీకృష్ణమయము జేయుదువు కాఁబోలు! గోపికాయువతుల గృహము లన్నియు గిగ్గోలుపెట్టించెదవు కాఁబోలు!-ఏమైనను సరే!-ఒక్కమాటమాత్రము క్షమింపుమా

నుచుకొనుము. కావలసినంత సావకాశము గలిగించుకొని యారాధతో మాట్లాడుదువు కదా!- రాధతో మాటలాడు సమయమున నీవు ప్రపంచమునే మఱచిపోవుదువు. నన్ను విస్మరింతువు. రాధావ్యామోహమునఁ బడి-యామెతో నన్నుఁ గూర్చి యేమైన భాషింతువేమో! ఆమెయొద్ద నా పేరైన నెత్తవద్దు- నాయందు చెడ్డల నిరూపించ నవసరము లేదు. అట్టి దానికవకాశము నేను సైరింపజాలను సుమా! తెలిసినదా! మఱచిపోయెద వేమో! మఱువ వలదు. మంజరీ! రాధతోఁ గూడి వినోదించుటకు బృందావనమునకుఁ బోవుచున్న వాడనితో మన కిక్కడ నేమిపని యున్నది? రమ్ము.

(మంజరితో నిష్క్రమించును.)

సునం—మిత్రమా! సత్యభామ యిక్కడనుండి వెడలుట వర్గము గుఱించి యూగినట్లున్నది. ఇఁక నీవు స్వస్థచిత్తుఁడవై రాధం గూర్చి ఈవిశారదునితో సవిస్తరముగ ముచ్చటింపవచ్చును.

విశా—గోపాలదేవా! నేను చెప్పవలసిన దేమున్నది. రాధికాసందేశముమాత్రము వినుము.

సునం—నాహితున కంతకంటెఁ గావలసిన దేమున్నది. శీఘ్రముగ వినిపింపుము.

విశా—ఇదిగో రాధాసందేశము.

సీ. నీమీఁద మది నిల్పి • నీరాకకై నిరీ
క్షించుచుంటిని సరసీరుహాక్ష!
నీ దివ్యరూపంబు • హృదయపీఠమునందు
నిల్పియుంటిని సదా • నిర్వికార!
మాధవ దయఁ గన్న • రాధ కేలోటు లే
దని గర్వమూనితి • కమలనాభ!

ఇంతకాలము నన్ను • నీ చెంత రాకుండ
పాడెగాదు సుమా • కరుణాపూరుష !

తే. గీ. తడవు సేయక నను జూడ • దయను బూని
బృంద కిఁక నీవు రాకున్న • విడుచు దాస
దేహమందలి ప్రాణముల్ • దివ్యతేజ !
యదుకులోద్ధార ! గుణధీర ! • యఘవిదార !

శ్రీకృ—అక్కటా ! రాధ నాకై యెంతపరితపించుచున్నదో కదా !
(సునందుని జూచి)

తే. గీ. చిరవియోగాగ్నిసంతప్త • చిత్త యైన
రాధికకు శాంతిఁ గొల్పవి • రాజలీల
బృంద కేగవలయుఁ గాని • వెలఁది సత్య
కినుక కొక్కింత శంకను • గనుచు నుంటి.

సునం—కృష్ణా! ఇట్టి శంక లన్నియుఁ జూచుకొనుచు నున్నచోఁ గార్యము కొనసాగనేసాగదు. నీవు బృందావనప్రయాణముఁ బెట్టుకొన్నప్పుడెల్ల—సాత్రాజితీదేవికి నాగ్రహము వచ్చుచుండుట నేను క్రొత్త కాదు. ఇదివఱకున్నదే.

శ్రీకృ—విశారదా! బృందావనప్రయాణమునకు సంసిద్ధుల మగుదము రమ్ము.

సునం—నీ ప్రయాణమన్న నెంతయో సన్నాహముఁ జేసికొనవలయును. నా కేమియున్నది. అంగవస్త్రము నడుమునకుఁ గట్టుకొని- చెంబు చేతఁ బట్టుకొని- కఱ్ఱ బుజమునఁ బెట్టుకొని- బయలుదేరుటయే. రమ్ము.

(అందఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది తృతీయాంకము.

శ్రీరస్తు.

రాధాకృష్ణ

చతుర్థాంకము

రంగము: బృందావనము.

[ఉద్యానవనమున రాధ, లలిత ప్రవేశము.]

రాధ—ఏమే లలితా! నాభగవంతుని- నామనోహరుని- ఇప్పుడే యిటకుఁ దోడ్కొని వచ్చెద నని చెప్పి పోయిన శారద యింకను రాలేదేమి?

లలిత—అమ్మా! వాసుదేవుఁడు వచ్చెనని చెప్పుటచే నీహృదయమునకు స్వస్థత చిక్కినదికదా. బృందావనమునకు వచ్చిన నాథుఁడు నిన్నుఁ జూడకుండఁ బోవునా? వచ్చునంతలోపలనే తొందరయా!

రాధ—ఏకదీక్షగాఁ బతి సమీపమునకు రాకమును పున్నచింత యొక విధమున నుండును; సమీపమునకు వచ్చినప్పుడు దర్శించుటకుఁ గలుగు తొందర యది యొక విధమున నుండును. ఇది యిట్టిదని చెప్పుట కలవి గాదు.

[సత్యభామ, మంజరి ప్రవేశింతురు].

సత్య—మంజరీ! నాథుఁ డింకను రాధోద్యానవనమునకు రాలేదు. నంద యశోదలను జూచివచ్చుట కాలస్యమై యుండును. అదిగో!

అక్కడ మాటలు వినఁబడుచున్నవి. రాధ వచ్చి మాధవుని కొఱకు నిరీక్షించుచున్నది కాఁబోలు! (ఇంచుక నడచుచున్నది).

మంజ—అమ్మా! అటుఁజూడుము. రాధ చెలికత్తెతోఁగూడ నక్కడ వేచియున్నది.

సత్య—(చూచి) చెలీ! రాధను జూడనవ్వు డేమోయని తలంచితిని గాని- మొత్తముమీఁద సౌందర్యవతియే. నాథుఁడు వచ్చునని కాఁబోలు! తన కున్న నగలన్నియు నొకటియైన గంగిరెద్దువలె దిగవేసికొన్నది. ఏమాయ వేషమునను- నాథుని రాగమునకుఁ బాత్రురాలు కావలయును గదా!

మంజ—క్రొత్తగ నట్టిపాత్రయత్న మక్కఱలేదు. శ్రీకృష్ణుని యనుగ్రహమున కీమె యిదివరకే పాత్రురాలయినది.

సత్య—మన మీ లతానికుంజముచాటున నిలిచియున్నచో నెవ్వరును గ్రహింపఁజాలరు. నాథునకును- రాధకును జరుగు సంభాషణము సొంపు వినవలెను. (కొంచెము చాటునకుఁ బోవుచున్నది.)

మంజ—నీవు చెప్పిన ట్లీప్రదేశము మనము రహస్యముగా దాగియుండుటకు బాగున్నది. వారి మాటలు మనకు వినఁబడుచుండును. మనము నెమ్మదిగా మాటలాడుకొనుచు నున్నచో- మన మాటలు వారికి వినఁబడవు.

రాధ—

తే. గీ. నగరి కేతెంచినట్టి మ ♦ న్నాథుఁ జూడ
తత్తరంబాడుచుండెఁ జిత్తంబు లలిత!
ప్వారమ్ముకుదిరిన మనుజుండు ♦ వశ్య మెపుడు
బెట్టుదురొయుంచు వేచెడి ♦ విధము గాదు.

సత్య—మంజరీ! వినుచున్నావా! దీని విరహాలాపము. ఊరిలోనికి వచ్చిన నాథునికొఱకెంత యుబ్బిపోవుచున్నదో!

లలి—దేవీ! శారదను కృష్ణుని వెంట నుండి తీసికొనిరమ్మని చెప్పితివా?

రాధ—అవును.

లలి—శారద పురుష వేష మెవ్వరైన నిచ్చటఁ జూచి యానవాలుబట్టి రేని పరిహాసింతురేమో ?

సత్య—మంజరీ ! శారద యేమి ! పురుష వేష మేమి !

మంజ—నేనును నదియే యాలోచించుచున్నాను. యేమియు బోధ పడలేదు.

రాధ—లలితా! శారద మంచి నైపుణ్యముకలది. అయ్యది మనయొద్ద నుండి పురుష వేషమున నా ప్రాణేశ్వరుని సన్నిధి కరిగి మరల నిక్కడకు వచ్చువఱకును నాప్రాణములు కొట్టుకొనుచునే యున్నవి.

సత్య—మంజరీ ! ఇప్పటికిఁ దెలిసినది. చూచితివా రాధచేసినపని యీమె దూతగావచ్చిన విశారదుఁడే శారద. అవురా! ఈ రాధ యెంతసాహసురాలు !

లలి—రాధా ! శారదను గురించి నీకేలభయము.

రాధ—అక్కడ సత్యభామ విశారదుఁడు శారదయని గ్రహించదేని మనప్రాణములు దక్కవేమో యని. ఆమె మహాకోపస్వభావ. అంతకంటె మఱేమియు లేదు.

సత్య—సత్యభామ విన్నచోఁ బ్రాణములు దక్కవేమో యని నీకు భయమా! ఇదివరకు లేనిభయము నీకిప్పు డేలవచ్చినది? ఇంత కుముున్న కృష్ణునకు నీ వెన్నివార్తలు పంపితివి. ఎన్నిసారులు బృందకఁ బిలిపించుకొంటివి. అప్పుడు నే నడ్డమువచ్చితినా ? సత్యభామ కోపస్వభావయంటివి. ఈమె కోపము నిన్నేమిచేసి నది. చెలీ ! దీనికి నాపై నెంతమనసూయయో కంటివా ! దీని

ననవలసినపని యేమున్నది ఈ రాధ కింత చనువొసంగిన నా నాధుని యనవలెను.

రాధ—(కృష్ణుని నుద్దేశించి) నాధా! వాసుదేవా!

సత్య—ఇదిగో!-నాధుఁడువచ్చి నీపరితాప మార్చును. ఇంతలోఁ బ్రాణములు పోఁగొట్టుకొనకుము.

రాధ—

సీ. ముదమూర నా నాధు ♦ మోహనాకారునిఁ
గంజాత నేత్రుఁ ♦ గాంచు టెపుడొ ?
కలవుదీరఁగ వాదు ♦ కమనీయగుణజాలు
గోపాలకుని దండఁ ♦ గూడు టెపుడొ ?
శ్రవణపావన మైన ♦ సంసీరుహాక్షు వా
క్యామృత మానుచు ♦ నలరు టెపుడొ ?
పరమమోదము నించు ♦ వసుదేవసూనుని
పరిరంభణము గాంచి ♦ పరగు టెపుడొ?

తే. గీ. వాదు హస్తములకును ధన్యతను గూర్ప
శ్రితజనావను చరణపం♦సేవఁ జేసి
భూరిసంతోషజలధిలో ♦ మునుఁగు టెపుడొ
చెప్పుమా! కాలహరణంబు ♦ జేసి నేల?

లలి—అమ్మా! రాధ! ఊరిముందుకువచ్చి యాలుబిడ్డలకై తొందరఁ జెందినట్లు, ఇఁక నొక నిముషములో జూడఁ గలుగు గోవిందున కై యింత తొందరపడెద వేల?

రాధ—ఫలాసన్నకాలమునఁ జిత్తముయొక్క వేగిరపాటు నడఁచఁ జాలము.

సత్య—మంజరీ! నాధుఁను ముందు నంద యశోదలను జూడకుండ నిక్కడకు వచ్చి యున్నచో వారు మిక్కిలిఁ బరితాపము గలు

గళ పోయియుండునుః భార్యలనువారలనే కదా తల్లిదండ్రులు!
అంతులో సామాన్యభార్య కాదు; వలచి మీఁదఁ బడిన వనిత!
ఇట్టి జారిణి కారాట మెక్కువయుండునులే.

రాధ—హా! కృష్ణా! గోవర్ధనోద్ధారా!

తే. గీ. నీదు చరణసేవకురాలు ♦ నిర్మలాత్మ
సంతతము నిన్ను కనఁ గోరు ♦ సదయహృదయ
నీకునై వేగఁ గొనియున్న ♦ నెలఁతరాధ
నేల రావేలొ? వేణుగోపాలబాల!

[శ్రీకృష్ణుఁడు, సునందుఁడు, విశారదుఁడు ప్రవేశము.]

విశా—వాసుదేవా! ఇటు రమ్ము. రాధ యాప్రదేశమున నున్నది.

సునం—రాధదగ్గఱకుఁ బోవుటకు మా మాధవునకు నీవు దారులు చూప నవసరము లేదు. ఇతని కివియన్నియుఁ గొట్టినపిండియే.

సత్య—మంజరీ! అదుగో నాథుఁడు! మన సునందునితోడను, దొంగవేషము వేసిన శారదతోడను వచ్చినాడు. చెలీ! ఈ శారదను జూచిన నా కొడలు మండిపోవుచున్నది. మోహపిశాచముచే నావేశింపఁబడి యొడలు తెలియక స్వైరిణి యగు రాధ తన వలపులకాఁడగు కృష్ణునిఁ దీసికొనివచ్చుటకుఁ బురుషవేషమునఁ బొమ్మనిచెప్పినఁ జెక్కఁగాక! సిగ్గువిడిచి యాశారదయుండ యిందుల కేమని సమ్మతించినది. పోయి శిఖఁ బట్టుకొని రెండు తన్నులు తన్నుదునా?

మంజ—నీ విప్పు డేమియుఁ దొందరపడవలదు. రాధామాధవుల సంభాషణ వినుచుందుము.

రాధ—కృష్ణా! నే నెట్లు కఠినహృదయుఁడ వైతివో నీకుఁ దెలియకయున్నదా! నందనందనా! నీయధరసుధారసస్రవంతి నా బాలెలమై బ్రోకహింపఁ జేయుము. వైఁ యాఁటి కస్తుభా

లంకృతముగ భవదీయ వక్షఃస్థలము నాకుచభాగమునఁ బెట్టుము. నీహస్తపద్మములు నాచికురబాధముకడఁ జేర్పుము. నీమృదు మధుర సల్లాపవాక్యములు నా శ్రీవణారంధ్రింబులఁ బ్రవేశ పెట్టుము. నీ కృపాలోకనము నాపై నిరంతరము నెఱపుము.

విశా—మాధవా! రాధ నీకై పరితపించుచున్నది. శీఘ్రముగ నామె ననుగ్రహింపుము.

సత్య—ఓసీ! శారదా! సిగ్గులేక పురుషవేషము వేసి తార్పుడు కత్తె వై శ్రీకృష్ణు నిటకుఁ దెచ్చితివి కదా!

శ్రీకృ—మిత్రమా! సునందా! సహజసౌందర్యవతియగు నీరాధ నేఁ డెట్లున్నదో కంటివా?

సీ. ప్రత్యూషమున నుండు ♦ ప్రాలేయబింబంబు
గతి మోము వెల్లనై ♦ గ్రాలుచుండె
జలసేచనము లేని ♦ లలితవల్లికలీల
సుకుమారదేహంబు ♦ సొక్కియుండె
పంకలిప్తం బైన ♦ వరబిసంబులమాడ్కి
మంజులహస్తముల్ ♦ మాసియుండె
పయిమంచు సోఁకిన ♦ వారిజంబులరీతి
ఘనబాష్పసిక్తలోచనము లుండె

సీ. గీ. రాధ కీగతి గల్గఁ గారణ మదేమొ
మదికిఁ దోఁచకయున్నది ♦ మహితసఖుఁడ!

విశా— నిన్నుఁ జూడకపోవుటే ♦ నీరజాక్షి
యట్టు లుంటకుఁ గారణం ♦ బంబుజాక్ష!

శ్రీకృ—ఇందుకు నేనే కారణమా! అక్కటా! రాధకు నేనింత వగపు గల్గించితిని.

సత్య—రాధకు బెంగ లేకుండ వమ్ముల నందజేని విడిచి యిచ్చటనే

కాపురముఁ జేయఁ బోయితివా? అహా! రాధను జూచిన నెంత జాలి! చేసికొన్న భార్యకంటెఁ జేరఁదీసినదానియం దనురాగ మధిక మందురు- ఇదియే కాఁబోలు!

రాధ—హా! గోపాలకృష్ణా! నందయశోదాతపఃఫలంబా! బృందావనవిహారా! నీసేవకై వేచియున్న యీసేవకురాలిని గరుణింపరావేమి?

తే. గీ. దీన నబలను నాకును ♦ దిక్కు నీవె
యంచు నమ్మినదాన ద♦యానిదాన
నమ్మటంచుఁ గొలిచినదాన ♦ రాధికాహ్వ
దయకమలభాస్కరా! యింక ♦ దయను గనవె.

సీ. కరుణారసకలిత ♦ కమనీయనేత్రంబు
లల్లనవిచ్చి న♦న్నరయరాదె
పాండురదీప్తులు ♦ భాసిల్ల నొక్కింత
చిఱునవ్వు జూపించి ♦ చెలఁగరాదె
మధురసుధఁ జిలుకు ♦ మృదువచో వైఖరి
సుఖము నామునుదటఁ ♦ జూపరాదె
యుల్లంబు సకలంబు ♦ పల్లవింపఁగ నన్ను
స్థిరమైన కృపఁబూని ♦ చేరరాదె

తే. గీ. చేరి, నాజన్మ సఫలంబు ♦ సేయరాదె
కాంతపై నింత మదిలోనఁ ♦ గరుణ లేదె
రాధికాకాంత దేహంబు ♦ నీదికాదె
మునిజనానంద! నందనందన! ముకుంద!

సునం—మిత్రమా! నీకై యారీతినిఁ బరితపించుచున్న రాధను నింకను జేరవేమి?

సత్య—మంజరీ! రాధ భక్తి పరిపాకమై పాటుచున్నది. ఇదియంతయుఁ గృష్ణునిఁ దన వశము చేసికొనుటకు సుమా! ఇంకను-ముందున్నవి-ఇది చేయు చిన్నెలు!

రాధ—(కృష్ణునినుద్దేశించి) కృష్ణా! రాధాకృష్ణా!

సీ. శారదజ్యోత్స్నలఁ ♦ జక్కఁగా హసియించు
చెలువొప్పు మోమువాఁ ♦ డెలఁగువాఁడ!
భక్తసంతతిపైఁ ♦ బరిపూర్ణకృపఁ జూపు
కమనీయ కమలనేత్రములవాఁడ!
శ్రీవత్సకౌస్తుభ ♦ శ్రీవనమాలికా
లంకృతవక్షస్థలంబువాఁడ!
నీలమేఘచ్ఛాయ ♦ నిరసించు మేనిపైఁ
భాసిల్లు పచ్చని ♦ పటమువాఁడ!

తే. గీ. కర్ణకుండల పత్కాంతి ♦ గండభాగ
ముందు మెండుకొని రుచుల ♦ నలరువాఁడ!
సుమతుల కభయ మిచ్చు హస్తములవాఁడ!
నన్నుఁ గావరా నందుని ♦ చిన్నవాఁడ!

శ్రీకృ—(తొందరగా రాధను సమీపించి)

మ. పరితాపంబును బొందనేమిటికి కాంతా ♦ భావంబులో నిన్ను నన్
విరహాంభోధిని ముంచి చూచుటకునై ♦ విచ్చేయుచున్నట్టి యా
కరుణాదూరుఁడు వాసుదేవుఁ డితఁడో! ♦ కల్యాణి! నీముందటన్
జిరమోదంబున నిల్చె నేలుకొనుమా! ♦ శ్రేయంబులన్ గాంచుమా!

సత్య—విరహాబ్ధిలో ముంచి యింతవఱకును నీయొద్దకు రాకయున్న యాకరుణాదూరుఁ డిప్పుడు నీయెదుట నిల్చినాఁడు; కావున నేలుకొనుమని పలుకుచున్నాఁడు. బృందావనమునకు వచ్చుట యాల

స్వామిల చేసితివని రాధ దండించుచు కాఁబోలు! అహా! గొల్ల దానిని జూచిన నెంతభయము!

రాధ—(సంతోషముతో) నా గోపాలదేవుఁడా! నా యిష్టదైవమా! నా ప్రాణనాథుఁడా! అహా! నా భాగ్యము వర్ణింపఁ దరము గాదు. దేవా! నీచరణదాసి యగు నీరాధ యొసంగు నమస్కారము లందుకొనుము. (శ్రీకృష్ణుని పదములపైఁ బడును.)

శ్రీకృ—రాధా! లెమ్ము నీకు సకల శుభములును జేకూరుఁగాక!

సునం—మిత్రమా!

తే. గీ. నిన్నుఁ జూడక బెంగచే ♦ నెగడు రాధ
మొగము నినుఁ జూచినంతనే ♦ మిగుల నార్ద్ర
కాంతి వహియించెఁ జూడుమా ♦ కమలనాథ!
లలితవాసంతలక్ష్మీవిలాసముఁ గని
వృద్ధి వికసించు నుద్యానవీథిఁ బోలె.

శ్రీకృ—తే. గీ. సంతతము నన్నుఁ గోరు నా ♦ సత్య యొక్క
యడుగయిన పురంబు విడిచి ♦ యమునవీయ
దండుచే రాకఁ దడసితిఁ ♦ గుందరదన!
శిక్షసేయుము వీనినిఁ ♦ జేరి వేగ
గటువుదీరఁగ నొకసారి ♦ కౌఁగిలించి.

(రాధను సమీపించును.)

రాధ—(దూరముగాఁ బోవును.)

సునం—సఖుఁడా! గోపాలకృష్ణా! సంభాషణకాలము మించిపోయిన తరువాత వచ్చిన భ్రాహ్మణునకు జరిగినంత గౌరవము నీకిప్పుడు రాధవలనఁ గలిగినది.

సత్య—మంజరీ! నాథుఁ డన్నమాట వింటివా? సత్యభామ రానీయక పోయిన కారణమున నీస్వైరిణినిఁ జూడ రాలేదఁట! నాకే రిచ్చట

నత్తవలదని చెప్పినను మానలేదు సరిగదా. లేనిదోసములుగూడ నాయం దీమెయుం దారోపించుచున్నాడు. నాథా! ఈసత్యభామను రచ్చ కెక్కించి నలుగురిలో నగుబాట్లు సేయఁదలంచితివా! శౌరా! రాధనుజూడఁబోవు నిన్ను వారించితినా! నిన్ను పురంబు విడిచి యెడుగైనను నవతలకుఁ బెట్టనీయక యుంటినా! నిన్నుఁ గట్టివేసితినా! రాధయం దనురాగమా! సత్యభామయందు విరాగమా! ఇట్టి యసత్యములేల పలికెదవు! రాధ మెప్పును బొందుటకా! ఛీ! అరకాసయిన విలువ సేయని గొల్లది. నామందిరంబునదాసిగానుండుటకయిన వర్హతలేని గొల్లది. ఎగ్గుసిగ్గులు లేక వయసు గడచినదయ్యు నభినవకందర్పుఁడవగు నిన్ను వలచినగొల్లది. ఛీ! దీని మెప్పా!. నీకుఁ గావలసినది!

శ్రీకృ—(రాధను సమీపించి)

తే. గీ. నీవు కోరిన కృష్ణుండు ♦ నేఁడు వచ్చి
గాఢపరిరంభణము గోరఁ ♦ గాంచ వేల?
రాధికారమణుని కీవు♦రాభవంబు
తగున! సద్గుణపేటి! రా♦ధావధూటి!

సత్య—రాధాగాఢపరిరంభణము లేకయున్నచో నాథుఁడు నిలువఁజాలఁడు కాఁబోలు! అందుకనే యీబ్రతిమాలుట. ఈ అనునయింపు; ఈయలుకఁదీర్పుట అంతకుముందు నాధుని కౌఁగిటఁ గిలవరించిన యీబానిసకూఁతురు-అతఁడు వచ్చినప్పుడు బెట్టుసరిచేయుచు కొమ్ము మెక్కుచున్నది. అబ్బా! జాణ! ఇంద్రజాలికవిద్య లన్నియు దీనియొద్ద నున్నవి.

రాధ—మహానుభావా! ఈరాజవేష మేమి! నాకు దీనితో సాహిత్యకరించు టేమి!

తే. గీ. ఇహలోకాదిసుఖముల నంసగోరు
వారి కత్యాది చూపింప వలయుఁ గాని
భక్తివిజ్ఞానవైరాగ్య భావ తైన
రాధికను నేల విడితో రమణ! కృష్ణ!

యదునాథా! ఇహలోక సుఖములు- అనఁగా భోగములు, సంపదలు మొదలగువానిపై నాసపడించి కామరాగాదులయందుఁ జిక్కి నిన్ను సేవించు వారికి మానసానందము గలుగుట కట్టిరూపమున నీవు పరిపన్నుఁడవగుచుండవలయును. ఎవ్వరట్టి విషయములయందుఁ జిక్కక నిన్నుఁ గొలుచుచుందురో వారి నీవిషయములతోఁ జూడఁబోమ్ము.

సత్య— మంజరీ! వింటివా! రాధ నోటనుండి వెలువడిన నుడులు. తన కట్టి మోహమునందుఁ బ్రియము లేదఁట. ఇహలోకసుఖముల నాసించి సేవించువారికేయఁట. తాను భక్తి విజ్ఞానవైరాగ్య భావయఁట. ఇహలోక సుఖములఁ గోరునది సత్యభామయే కావున, నామొద్దకే పొమ్మని చెప్పుటకు మారుగా నిట్లు బలికినది. ఓసీ! రాధా! సత్యభామ హృదయము నీకేమిగోచరమగును! నేను కామరాగాదులకుఁ జిక్కికొన్నదానవా! నీవు విరాగవా! అందులకే కాఁబోలు! వాసుదేవుఁ డెప్పుడును బ్రక్కనుండవలెనని కోరుచుంటివి. ఈతఁడు రాజయ్యున్నచో నెప్పుడు ప్రక్కన కోటివరిఁ జామలాడుచు మధురాపురమునకు పాత్రవిరాద పాత్రఁ బంపుచుందువు.

రాధ—(శ్రీకృష్ణునిఁ జూచి) స్వామీ! నా కట్టి రూపమునకుఁ బని లేదు.

సీ. సింహవాహనమునపాలు నెఱపు నవ్వులవాఁడు
శిరమునపై బించంబు చెలఁగ వాఁడు
కపురం బాలుకు కోమలంబో చూపులవాఁడు
కస్తూరి తిలకంబు వాఁడు

కమనీయ కాంచన ♦ కంకణంబుల వాఁడు
రమణీయ రత్నహారముల వాఁడు
కరమందు నెప్పుడు ♦ మురళి దాల్చెడువాఁడు
భువనముల్ దాచిన ♦ బొజ్జవాఁడు
తే. గీ. నంద గోకులమందు నానందమునను
బెరిఁగి పెద్దైనవాఁడు, గోపికల సిగ్గు
గొన్నవాఁడు, దేవకీదేవి ♦ కన్నవాఁడు
నాకుఁ బరమ దైవంబుఁ బ్రా ♦ ణంబు సుమ్ము
భవ్య మోహన బాలగో ♦ పాలమూర్తి!

కావున నా కట్టి రూపముతోడనే సాక్షాత్కరించి ధన్యురాలిఁగఁ జేయుము. ఇదిగో! నీకు నమస్కరించుచున్నాను. నాకితర రూపములతోఁబని లేదు. ఎప్పుడును నట్టి రూపమునే చూడఁ గోరుచుందును.

సత్య—మంజరీ! దీనిదగ్గఱ నన్ని టక్కులున్నవే! మోహన బాల గోపాలరూపము కావలయునఁట!

శ్రీకృ—(తనలో) నా బాల్యరూపమునందే చిత్తము నిలిపియుంచిన యీ రాధ కట్టిరూపమునే నాయందుఁ జూపించెదను గాక! (ప్రకాశముగా)

తే. గీ. బాల్యమాదిగ నాపైన ♦ భక్తి నిలిపి
సేవల ఘటించుచుండిన ♦ చేడె నీవు
దుర్లభంబేది నీకు నో ♦ తోయజాక్షి!
భవ్య బాలగోపాల రూపంబు గనుము.

రాధ—(పరికించి సంతోషముతో) కృష్ణా! నీవే నా ప్రాణనాథుఁడవు. నీవే నా దైవంబవు. దేవా! త్రిజగత్పూజితపాదకమలా! నమస్కారములు. (నమస్కరించుచున్నది.)

శ్రీకృ—రాధా !

తే. గీ. ముదురు మోటైన సత్యకు ♦ భూరిముదము
పరమహర్షము నీకును ♦ బాలలీల
మోదమందు దేవికయిన ♦ భోజపుత్రి
జిహ్వ కాకరుచి యిట్టిదే ♦ చిగురుఁబోడి!

సత్య—(కోపముతోఁ దొందరగా కృష్ణుని సమీపించి) ఆ! ఏమంటివి? సత్యభామ ముదురుమోటయినదా! నేను నీకంటి కట్లు కనఁబడుచుంటినా? రాధ నవయౌవనాంగిగఁ దోఁచినదా! అవురా! ఎంత పక్షపాతము!- ఆభీరవృద్ధకాంతయం దెంతయనురాగము! మహారాజాధిరాజులకన్న భాగ్యవంతుని కూతురగు సత్యభామయం దెంతవిరాగము!- ఈ బానిసకూతురు యెదుట నన్నుఁ దృణీకరించుచు మాటలాడు చుంటివా ?

సునం—(తనలో) అగ్ని లేకుండఁ గొంప పొక్కసాగి యంటుకొనినది. (ప్రకాశముగా) శ్రీధామా ! వాసుదేవా ! నీవు కాలికి బుద్ధి చెప్పుటకంటె నిప్పుడు చేయవలసిన పని లేదు.

సత్య—(కోపముతో) ఏమి వాధా ! మాట్లాడవు? నాయెదుట రాధతోఁ గులుకుటయే గాక నన్ను దూషించు చుంటివా ! సత్యభామ ముసలిది, మోటుది యని చెప్పుటకు నీకేమి యవసరము వచ్చినది? తనమగనికై యాకొంటెచెలికత్తెకు పురుషవేషము వేయించి మధురకుఁ బంపించి, నిన్ను రావించుకొనిన యీజారిణి- నీకు బరమయోగ్యురాలుగను దోఁచినదా !

సునం—ఇదేమిటి ! సత్యభామ నోటినుండి క్రొత్తసుద్ది వెలువడినది. స్త్రీకేమి ! పురుషవేష మేమి ! మధురకుఁ బంపుటయేమి ! కృష్ణుని రావించు టేమి !

శారద—(నిష్క్రమించును)

సత్య—అదిగో! ఉచ్ఛిష్టము తిని జీవించు నా శారదకు అబ్బా!- విశారదుఁడని పేరు బెట్టి- ఛీ!- నలుగురు నవ్వుదు రనియైన లజ్జ లేక దౌత్యము సేయుటకుఁ బంపితివా? రాధా! ఇట్టిది యెన్నాళ్ళనుండి సేయుచుంటివి? ప్రచ్ఛన్న వేషములతో నైన సత్యభామ కన్ను గప్పవచ్చును గదా యని తలఁచితివి కాఁబోలు!

సునం—కృష్ణా! నేను మొదటనే యనుమానపడి విశారదుఁడు శిఖండిజాతిలోని పురుషుఁడని చెప్పినాను.

రాధ—(తనలో) విశారదను గూర్చి యీమె యెట్లు తెలిసికొనినదో కదా!

సత్య—(శ్రీకృష్ణునిఁ జూచి) ప్రాణేశ్వరా! ఇన్నిదినముల నుండియు సత్యయందేమో యనురాగముఁ జూపుచుంటివని నేలనుండి నింగివఱకుఁ బొంగుచుంటిని. ఇప్పటికి నీవు నాయందు చూపుచున్న యనురాగసారళ్యము తెలిసినది.

శ్రీకృ—సత్యభామా!—

సునం—మిత్రమా! ఏదో సమర్థించి చెప్పఁబోవుచుంటివా యేమి?

తే. గీ. అగ్రిమాన్వాంత యగు నీమె ♦ కనఘ నీదు
వాక్యములు మఱి యింతకో ♦ పంబు దెచ్చు
నన్ని ప్రాణోపనిహితుఁడై ♦ యున్నవాని
కెలమి నిష్టాన్న మిడఁ దల ♦ కెక్కు గాదె

శ్రీకృ—సాత్రాజితీ! నీ కింత కోపంబునకుఁ గారణము నే నూహింపఁజాలక యున్నాను.

సత్య—కోపమునకుఁ గారణమా! నీ వెఱుంగవా! రాధతో మాట్లాడునప్పుడు సత్యభామపై రక్తి వలదని చెప్పినమాట మఱచితివా!

శ్రీకృ—ఇప్పుడు నేను నీయెడలఁ జేసిన యపరాధ మేమియున్నది.

సత్య—ఇంతకంటె నేమికావలయును. సత్యభామ ముదురుమోటయైన

దని చెప్పితివికదా! ఇక్కడ రాధాసత్యభామల సౌందర్య విమర్శనముతో నేమిపని యున్నది.

శ్రీకృ—ఇంతలకా నీ కాగ్రహము!- చూచుము నే ననినమాట-

తే. గీ. ముకురమోమైన సత్యకు ♦ భూరిముదము
పరమహర్షము నీకును ♦ బాలలీల
మోదమొసఁగు దేసికయిన ♦ భోజపుత్రి
జిహ్వ కొకరుచి యిట్టిదే ♦ చిగురుబోఁడి !

ఈమాటలేకద నే నన్నవి. ఇందు నిన్ను దూషించిన దేమున్నది. ముకురమోమైన రూపము సత్యకు ముదమని చెప్పుటయే నాయభిప్రాయము గాని- సత్యభామ ముకురమోటమునదని కాదు.

సత్య—"రంకు నేర్చిన యమ్మ బొంకు నేర్వదా!" జగన్నాటకసూత్రధారివగు నీ వనినమాటలు సమర్థించుకొనలేక పోవుదువా? వాసుదేవుని హృదయము సకల సుగుణములకును నాటపట్టు. అతండు నిరంతరకరుణామయుండు, భగవత్స్వరూపుఁడని తలంచి నాతండ్రి నన్ను నీ కొసంగినందుకు- ఎన్నఁడును నిన్ను విడిచి యుండుటకు సమ్మతింపని సత్యభామను- అందఱిభార్యలకంటె దనయం దెక్కువ యనురాగము భర్తకుగలదని గర్వించు నీసత్యభామను- ఒక్కొక్కప్పుడు పిచ్చికేకలు వేసినను నిష్కల్మషహృదయయైన యీసత్యభామను- అగ్నిసాక్షిగఁ గైకొన్న యీసత్యభామను- అప్పురా! మిండకత్తె యగు రాధయెదుట- వరుసవావులు లేక- వయసుతలంపక- మోహమే ప్రధానముగ జూచుకొని, యామోహజలధియందే మునింగి తేలుచు, మఱియొకవిషయము తెలియక పికానందమును గూర్చుచున్న రాధయెదుట- దూషింతువా?

శ్రీకృ—(సత్యభామను సమీపించి) రమణీ! నేను బుద్ధిపూర్వకముగా

గాని, పారబాటునఁగాని ని న్నేమియు దూషింపలేము. కాక పోయినను దూషించినట్లే యాగ్రహము బూనియున్నావు ఇదిగో- నమస్కరించుచున్నాను. ఆగ్రహం బుడిగి ప్రసన్నచిత్త వగుము. (నమస్కరించుచున్నాడు.)

సునం—దాసునితప్పు దండముతో సరికదా.

సత్య—(శ్రీకృష్ణుని శిరముపైఁ దన్నును.) నీమాయమాటల నెవ్వరు నమ్మ్మరు.

రాధ—అక్కా! అక్కా! ఎంతపనిఁ జేసితివి. నవశిరీషకుసుమ పేశలశరీరుని- ప్రివృద్ధ నశ్యామలుని నకలామరశిరోమకుటరత్నప్రభాభాసమానచరంకేరుహుని- సంసారార్ణవకర్ణధారుని- రాధానయనోత్పలపూర్ణచంద్రుని- భగవంతుని- మాగోపాలమూర్తిని- అమ్మా! తన్నితివా? ఎంతపాపము! ఎంతపాపము! ఈమహానుభావున కిట్టి శిక్షయా!

శ్రీకృ—(సత్యభామను జూచి నవ్వుచు)

తే. గీ. నకల మునిజనవిబుధశీర్షములపైన
నంతతముఁ బ్రకాశించు నా ♦ చరణయుగళి
ధళిర! నాశిరంబుపయి నీ ♦ పాద మిపుడు
దాండవం బాడె వాల్గంటి! ♦ ధన్య వీవు.

సున—అందుచేత సత్యభామ కున్నగౌరవ మెవ్వరికిని లేదని చెప్ప వచ్చును.

రాధ—(శ్రీకృష్ణుని సమీపించి) కృష్ణా! నిన్ను నేను చూడఁజాలక యున్నాను. (సత్యభామను జూచి) అక్కా!

సత్య—అక్కా! యని పిలిచెదవేమి? నేను నీకంటెఁ బెద్దదానిగఁ గనిపించుచున్నదాననా!

సున—అమ్మా! ఈవిషయములో నీవు రాధపై నాగ్రహింపవలదు.

ఆమె జన్మసంవత్సరము మఱచిపోవుటచేత నీవు పెద్దదానవో యామె పెద్దదో తెలియక యట్లు పలికినది.

రాధ—(సత్యభామను జూచి) చెల్లెలా! లోకారాధ్యుం డగు నంద సూతిని దన్ని యెంతపాప మొడిగట్టుకొంటివమ్మా! అక్కటా! మొగ మెట్లుకందినదో చూడుము. కమలంబులఁబోలు కన్నుల నుండి జలము లెట్లువచ్చుచున్నవో గనుము. (కృష్ణుని సమీపించి) నాథా! నాపైటచెఱగుచే నద్దుదునా? (అట్లు చేయుచున్నది.)

సత్య—ఛీ! స్వైరిణీ! నీకు సిగ్గులేదా? మహారాజపుత్రికనగు నేనిచ్చట నుండఁగనే నీవు నాథునితో సరససల్లాపములకుఁ గడంగితివాం భక్తియను నెపముఁ గల్పించుకొని నానాథుని వశము జేసికొంటివా? ఇదియేనా నీభక్తి.

రాధ—నాథా! గోపా! దేవా!

సీ. మార్గశ్రమమునాయు ♦ మంజులాంకారి! నీ
చరణాబ్జు లొత్తెద ♦ సరగఁ బ్రేమ
అలసియుంటివి యోప ♦ నా? బాహువల్లికా
డోలికయందు గో ♦ పాలబాల!
నిద్రింపుమయ్య నిర్నిద్రకృపానిధీ!
వరకుచమండల ♦ భాగమందు
పూలచే గూర్చితిఁ ♦ బొందుగా సురటి
విసరుదు హాయిగా ♦ జలజనయన!

తే. గీ. చెమ్మగిల్లె మొగము పైట ♦ చెఱగుచేత
నొత్తనా? బత్తితో నీదు ♦ చిత్తమలర
చిక్కుబడినవి కురులన్ని ♦ చక్కఁజేసి
ముడుతునా? పూలదండను ♦ ముద్దుకృష్ణ!

సత్య—రాధా! ఇంత సిగ్గుమాలినదానివయా! ఈతని పైమోహము నిస్సంధురాలిగఁ జేయుచున్నదే. కులటావృత్తిచే జీవించువారైనను నిట్లు తెగువకుఁ బూనరే. నీవు మా కెక్కడ దాపరించితివి. నా నాథుని బిశాచమువలె నావహించితివే-సత్యభామ యెదుట నుండఁగనే యిట్లు సేయుచుంటివి. లేకున్నచో నీమాధవుని శరీరము రొట్టెలపిండివలె సాగదీయుదువు కాఁబోలు! ఇంత నిర్భయమా! ఇఁకనైన జాగ్రత్తగ నుండుము.

రాధ—అమ్మా! నా నాథుఁడగు గోపాలదేవుని సేవించుటకు నే నేల సిగ్గును బొందవలయును. నన్ను గూర్చి యెవ్వ రేమనుకొన్న నేమి! భగవంతుని యెడల నీవు మహాపరాధ మొనర్చినావు. అట్టిది నేను చూడఁజాలను. ఈ మహానుభావుఁడు జగద్గురుఁడు. సర్వప్రాణులయందు నుండువాఁడు. అతఁడు నాప్రాణకాంతుఁడు. అతని నెప్పుడు సేవించుచుందును- పూజించుచుందును- గొలుచుచుందును- దలఁచుచుందును. అట్టివానిని నీవు తన్నితివి. నా కన్నులు కాలిపోవ! నేను చూచితిని. చూచి సహించు టెట్లు? నన్నుగూడఁ దన్నుము. ఇదిగో నాశిరము- నీపాదములముందు బెట్టితిని. (అట్లుజేసి) చూచెద వేమి! సంశయించెదవేమి! నా నాథునకుఁ జేసినశిక్ష నాకుఁ గూడఁ జేసితివేని- నాచిత్త మానందమును బొందును.

సత్య—(తనలో) ఆహా! ఏమిది! శ్రీకృష్ణునియందీమె కున్న భక్తి- అనురాగము చెప్ప నలవిగాక యున్నది. ఈమెంజూచిన నాకీమె యెడ నొకవిధమగు ప్రేమ జనించుచున్నది. కారణము మాత్ర మూహింపఁజాలక యున్నాను.

శ్రీకృ—(తనలో)

తే. గీ. నేని సౌందర్యవతిని; న ♦ న్నెదవుంబ
తేహ్యతోఁ జూచునంచును ♦ వెల్లిగర్వ
మూని యుండిన సత్యకు ♦ సుదతి రాధ
వలననే గర్వభంగంబు ♦ వలయు నిపుడు.

సునం—మిత్రమా! ఏదియో యాలోచించుచున్నావే! గతించిన దానికి ఆలోచించినచో లాభము లేదు. మరలనిట్టిది జరుగకుండ నెమ్మదిగా మధురకుఁ జేరుకొనుట మంచిది. నడవ లేకయున్న నెమ్మదిగా నాచేయి బట్టుకొని రమ్ము. ముకుందా! బహు భార్యలవలనఁ గష్టము- ఇది.

రాధ—కృష్ణా! నీకు జరిగిన పరాభవమునకు నే నేమని వగతును. అబ్బా! చూడఁజాలను. నాయంకపీఠిని నొక్కింతకాలము శిరం బుంచి శయనింపుము. విసరెదను.

సత్య—ఛీ! జారిణీ! సిగ్గులేకుండ మాటలాడెద వేల? ఇవతల సత్యభామ యున్నదని యెఱుఁగవా? దేహమున బ్రాణము లుండఁ జూచుకొనుము. ఇంక నెప్పుడును నా నాథునకు రాయబారము లంపకుము. పిలిపించుకొనకుము (కృష్ణునిఁ జూచి) నాథా! నే నెంతకాల మిచ్చట వేచియుందును. రమ్ము- మధురకు బోవుదము. రావేమి? రాధను విడిచి రాలేవా? పోనిమ్ము. ఆమాట యైనఁ జెప్పుము. నేను మధురకు బోవుటయో- యమునలోఁ బడి ప్రాణముల విడచుటయో చేసెద. నా ప్రాణములు బోవుటయే నీకు మంచిది లే రాధతోఁ గులుకవచ్చును- ఏమి! రాధా! పంతమేమి నా నాథుని!- మనోహరా! ఇటు రమ్ము. (చేయిబట్టుకొని తనప్రక్క నిలబెట్టును.)

సునం—అమ్మా! కలుపుత్రి జేమాయెనఁ జెత్తునా!

శ్రీకృ—(నవ్వును.)

సత్య—(రాధను జూచి) రాధా! ఇదిగో చూచితివా! ప్రాణేశ్వరుఁడు నాప్రక్కనున్నాఁడు. ఎప్పుడును నేనే దెల్లి యుండవలయును. నీ హృదయమును నీతివిని మధురముంచి వచ్చినట్లు చేయుకుము తెలిసినదా? అట్లుజేసిన సత్యభామ సైరింపదుసుమా! వింటివా? నామాట! మఱచిపోయెదవు సుమా! మఱచిపోయిన మాట దక్కదు. ముమ్మాటికిని దక్కదు.

రాధ—అమ్మా! నాథుఁడు నీప్రక్క నున్నాఁడనియా పలుకుచుంటివి. సంతోషమే. నాకు నానాథుఁడు నాహృదయమున నున్నాఁడు. నాశిరమునం దున్నాఁడు. కన్నులయం దున్నాఁడు. నామాటలయం దున్నాఁడు.

సత్య—ఈ మిట్టవేదాంత మెక్కడ నేర్చితివి. ఇది యంతయు మాకొంపఁ దీయుటకే కాఁబోలు! నిష్టాగరిష్ఠులైన తాపసులకైనను దెలియని భక్తియోగము నీకుఁ దెలిసినది కాఁబోలు! భక్తి యేవ్రని మీఁద- చిత్తము చెప్పులమీఁద- ఆహా! ఏమిభక్తి జ్ఞాన వైరాగ్య సంపత్తి!

రాధ—కృష్ణా! అటు చూడుము. నీరాకకు సంతోషమొందుచు నానా తరువులు తమ శాఖాహస్తములచేత నీకుఁ బ్రసూనఫలము లర్పించుచున్నవి. అదిగో! భువనపావన మైన నీయశంబును బాడుచుఁ దుమ్మెదలు నిన్నుఁ జుట్టుకొనుచున్నవి. నీలకంఠవంద్యుఁడ వగుటచే నీలకంఠము లాడుచున్నవి. ప్రియంబున గోపికలు చూడువిధమునఁ గురంగములు చూచుచున్నవి. నీవువిచ్చేయుటం జేసి మాకు బరమానందమయ్యెనని నిర్మలసూక్తులఁ బరభృతములు పలుకుచున్నవి. గోపాలకృష్ణా! నేఁడు నీపాదములు సోఁకుటం జేసి యరణ్య భూరుహంబులేయుఁ బావనమైనది. నానా

లతాతరుసంఘములు కృతార్థములైనవి. నీకృపాదృష్టిచే, వది శైలఖగమృగంబులు దివ్యకాంతి వందినవి.

సత్య—ఇవియన్నియుఁ జెప్పినదానవు మాధవుని శిరంబు నీయురంబున నుంచుటంజేసి నీపుట్టువ ధన్యమైనదని చెప్పకొన లేదేమి ?

రాధ—మహానుభావా ! గోపాలదేవా !

మ. పరమాశ్చర్యము నీదు శైశవము చ ॥ ప్పంజాల రెవ్వారు నీ
చరణాబ్జాతపరాగరేణువులు శ ॥ క్త్యద్భక్తి సేవించుటన్
మురళీగానవినోదమోహన ముఖాం ॥ భోజాత మిప్పట్టునన్
జిరమోదంబునఁ జూడఁగోరితిఁ గృ ॥ పన్ వీక్షింపవే మాధవా !

సత్య—ఓసీ జారిణీ ! నీకు బాల్యమునఁ గృష్ణుఁడు మురళి వాయించిన రూపము గావలయునా ! జారిణివగు నివపుగుటకుతు నీతఁడు. ఈ జారశిఖామణి- మునిముని నవ్వులు నవ్వుచుండుటకుడు వఁబోయినది.

రాధ—అక్కా ! భగవంతుఁ డగు నీనంద నందనుని జారచోరశిఖామణి యనిరూా వలుకుచుంటివి. అమ్మా ! ఈతఁడు సామాన్యుఁడు గాడు.

మ. సిరి యర్థాంగి, విలాసమందిరము పా ॥ ల్కడల్ వ్రపంచంబు, తా మరసోద్భూతుఁడు మన్మధుండు, సుతుల్ ॥ భవ్యుల్ శచీనాథుఁడున్
సురలున్ సేవకులౌ; జగంబున నిటుల్ ॥ శోభిల్లియున్ లీలనై
వర వ్రేపల్లెను జారచోరకృతిమై ॥ వర్తించె సాత్రాజితీ!

(కృష్ణునిఁ జూచి) భగవంతా! వాసుదేవా! నీకీవంగతి జ్ఞాపకమున్నదా?

చ. తరువులు మొగ్గలీనగను ॥ దాపుననుండిన యాశిలాతతుల్
కఱఁగఁగ సాగ; గోపకుల ॥ కామినులెల్లరు నీ వ్రపంచమే
మఱచి త్వదీయగానరస ॥ మాధురిఁ గోలుచు బొమ్మలట్లుగా
వరలగ నాఁడు వేణువును ॥ బాడవె! గోపకుమార శేఖరా!

చ. పదములు వక్రరీతినిడి • బంగరుచేలము నేల జీర ప
య్యెదమున గాలి వ్రేలొకటి • భూమిని వ్రాపి మనోహరంబుగాఁ
బెదవిని వేణువుంచి ఘన • బృందము ముంగనునటింప గానసం
పద వెలయింపఁ జేసె! యదు • బాలక! నామది యుల్లసిల్లఁగన్.

తే. గీ. అలకళిందజాతీరంబు • నందు, విమల
సైకత స్థలమందు ని • శాసమయమున
గోప గోపికల్ ముదమంద • గోపబాల!
వినవె! మోహనగానంబు • వేడ్క-మీఱ.

ఉ. శారద రాత్రిలందుఁ గడు • సంతసమేర్పడ నన్నుఁగూడి వా
చారు రుచిప్రకాశమగు • సద్వన భూములఁజొచ్చి గోపికా
వారము సంతసింపఁగను • వన్యములున్ దనియంగ భవ్య వం
శీరవమాధురిన్ వెలయఁ • జేయవె! శ్రీధర! నందనందనా!

(కృష్ణునిచేయిఁ బట్టుకొనును.)

సత్య—(రాధను జూచి) నాథునిచేయి వదలుము. (కృష్ణునితో) నాథా! నన్ను దీనియెదుటఁ బరాభవము సేయుటకా నేనెంత పిలిచినను పలుకక. మనునకుఁ బోవుదము రమ్మనిన రాక యున్నావు. రాధ నీకు సంతతారాధనీయ యైనదా! రాధా తనుస్పర్శనంబున నీకు శరీరము పొంగుచున్నదా! మాటలైన వినిపించుకొనవి యంత మమతలో మునిఁగిపోయితివా! అగ్ని సాక్షిగఁ బైకొన్న భార్య యెదుటనుండఁగనే, జారు గొంకులు లేక- ఎవ్వరైన విన్న పరిహసింతురని యైనఁ దలఁపక- సరసములా! హాస్యములా! పిల్లనగ్రోవి పాటలా! గంతులా! బాలికతోడ- ఆభీరాంగనతోడ- లజ్జావిరహిత యగు కాంతతోడ- అవురా! సాహసము! ఇట్టిది నాకన్నులయెదుట నేనా! చూడఁజాలను. చూడఁజాలను. మనోహరా! నావెంట మధు

రకు వచ్చెదవా లేదా! నలుగురిలో నన్ను నగుబాటు చేయుటకేనా వివాహ మాడితివి. అయ్యో! నేను వంచింపఁబడితినే గా! నేను ఇక్కడి కెందులకు వచ్చితిని. ఈ కన్నులతో.. ఈ యకృత్యములు- చూచుటకే కాఁబోలు! అబ్బా! ఇక్కడనున్న కొలఁది నాశరీరము గంప మెత్తుచున్నది. హృదయములో మంట బయలు దేరుచున్నది. నేనిక నిముసమైన నిచ్చట నిలువఁజాలను. నాథా! నీవు నావెంట వచ్చెదవా! లేదా! రావా!— ఏమి! పలుకవు! రాధతో నిచ్చటనే కాపురము సేయుదువా! మన కాపురములో- ఆసౌధములు- ఆనందనవనశయానవనారామ విహారములు- ఆ భాగ్యభోగములు- ఆ కాంతలు- అక్కట లేదా! గొల్లవేషము వేసికొని గోవులఁ గాచుకొనుచు- రాధతోఁ గలసికొని బృందావనమున నిల్లు గట్టుకొని కాపురము సేయుదువా!— చెప్పవేమి! తలవంచుకొని చూచెదవేమి! నీ యభిప్రాయము వెల్లడింపవేమి? ఏదిగాని యొకటి నిర్ధారణ సేయుము. నాకోరిక నేను చూచుకొందును. అదిగో! యమునాస్రవంతి సమీపముననే యున్నది—ఏమందువు—వచ్చెదవా! లేదా! గట్టిగ చెప్పుము. (ఏడ్చుచున్నది.)

సూకం—జగడమాడి ఏడ్చినవారితో నెవ్వరును గెలువఁ జాలరు.

కృష్ణ—(తనలో)

తే. గీ. ఎంత కఠినచిత్త యయిన ♦ నాతికోప
భావమైనను నిజనాథు ♦ వశము జేసి
కొనఁగఁ గొంత దుఃఖించి నంతన మనంబు
కరఁగు గాదె; నిరుపమమునఁ ♦ బురుషునకును.

పురుషుని వశముఁ జేసికొనుటకుఁ గాంతలకు గన్నీరు నించుచు దుఃఖంచుటకన్న మరియొక సులభోపాయము లేదుకదా.

తే. గీ. అధికకోపచిత్తయయిన • యతివకే ని
జేశుపై రాగ మెక్కుడై • యెప్పుడొప్పుఁ
గఠినచిత్తముఁ బూని నిర్మలుపమతిని
మాటలాడెడు వానికే • మమత హెచ్చు.

(ప్రకాశముగా)

తే. గీ. కంటి నీటి బిందువులు పాతుమునఁ గాల్వ
యగుచు బోరఁగా విలపింప • నగున నీకుఁ
గొఱంత గల్గినదేమి ! సేవకుడు విధేయుఁ
డైన వాసుదేవుండు నీ • యంతనుండ.

(కౌఁగిలించు కొనును.)

సత్య—ప్రాణేశ్వరా ! ఆగ్రహావేశమున నొడలు తెలియక నీయెడలఁ జేసిన నాయపరాధమును మన్నింపుము.

శ్రీకృ—తే. గీ. తరుణి ! అపరాధ మదియుంచుఁ • దలఁపు, నధిక
రాగ మాకీతిగా మాతె • యాగ్రహంబు
గలుఁగఁజేయ నీభంగి శిక్షవిధియించి
నావటంచుఁ బొంచెదను నానంద మెలమి.

సత్య—రాధా ! చూచితివా ! ఇప్పుడు నా నాధుడు నాకెట్లు వశ్యుఁ డైనాడో !

సునం—"దండం దశగుణం భవేత్" అన్నారు.

రాధ—అమ్మా! నీ నాధుని నీవు బాహుబంధముచే వశ్యునిగాఁ జేసి కొంటివి. నే నాతనిని నిర్మలచిత్తముచేత- భక్తిచేత- సేవచేత- వశము జేసికొని యుంటిని. ఇంతకంటె నాకుఁ గావలసిన దేమున్నది ?

శ్రీకృ—(లోనలో)

తే. గీ. రాధపైన నుండిన యనురాగమహిమ
పోవనీయదు మధురకుఁ బోవకున్న
పీడ దీనత్వ; మెట్లైన వెడలవలయు
నన్నిచోట్లను రాధ వన్నెరయఁ జేసి.

సత్య—(తనలో) రాధను జూచిన కొలఁదిని నాకుఁ దొలుతనున్న యసూయ క్రమక్రమముగాఁ దగ్గిపోవుచున్నది.

శ్రీకృ—(రాధను జూచి)

తే. గీ. బ్రహ్మరుద్రులకైన దుర్లభుఁడనైన
నన్ను నీభక్తిచేత మానసంబునందు
గట్టిగాఁ గట్టివావు మోహమును గాంచ
జన్మమనఁగను నీయదే జన్మ రాధ!

తే. గీ. పోయివచ్చెద మధురకుఁ బొలఁతిమిన్న
జగమునందున నెల్లెడ సర్వవస్తు
సమితియందు నన్నే చూచు సతివి నీకు
నఖిలశుభములు సంతత మలరుఁగాక!

రాధ—మహాభాగా! దయయుంచుము.

సత్య—నాథా! రమ్ము. (శ్రీకృష్ణుఁడును, సత్యభామ, మాజఁ నిష్క్రమింతురు.)

లలి—రాధా! ఇక మన కేమిపని. రమ్ము.

(రాధా లలితలు నిష్క్రమింతురు.)

ఇది చతుర్థాంకము.

శ్రీరస్తు.

రాధాకృష్ణ.

పంచమాంకము.

రంగము:—యమునానదీప్రాంత వనభూమి.

[ప్రవేశము—శారద]

శార—అకటా! రాధకుఁ బిచ్చియెత్తినదా యేమి! కృష్ణా! కృష్ణా! యని గంతులువైచుచు వెఱ్ఱిపాటలు పాడుచు మేని యాభరణములన్నియుఁ బాఱవేసి చీనిచీనాంబరముల విడిచి కాషాయవసనము ధరించి 'వలదు వలదు' అని దారి కడ్డమై యెందఱు వారించినను నిలువక మనోవేగమునఁ గేవలము యోగినివలె నిట్లు వచ్చినది. ఇప్పుడు నే నేమిసేయుదును? ఏదారిని బోయినదో కదా! హా! రాధా! రాధా! శ్రీకృష్ణునిపై నున్న ప్రేమ-మోహము-అనురాగము-తుదకు నిన్నీభంగిని మార్చివేసినవా? రాధా! రాధా! ఎక్కడనున్నావు? పిలిచినఁ బలుకవేమి? కృష్ణా! మధురాపురవిహారా! నీమీఁదనే చిత్తము నిలిపియుండిన మా రాధ నిట్టిస్థితికిఁ దెచ్చుట ధర్మముగునా? కృష్ణా! కృష్ణా!

[తెరలో]

కృష్ణుఁడా! నా గోపాలకృష్ణుఁడా! మధురాపురవిహారుఁడా! ఏడీ! ఏడీ!

శార—(ఎదురుగా జూచి) అదిగో! రాధ! ఈమార్గముననే వచ్చుచున్నది. అతిసుకుమారశరీరయైన రాధ- శీతాతపంబులు కొం[illegible]లయు నోర్వఁజాలని రాధ- భువనమోహన లావణ్యజలధి యగు రాధ- వివిధమణిభూషణప్రభాపటలవిభాసిత యగు రాధ- అయ్యో! కుసుమవాసంబులచే శరీరముఁ గృశింపఁ జేసి సమస్త భాగ్యభోగముల రోసి- అహా! ఎట్టి వేషమును వేసినదో! ఈ తులసిపూసలదండ లెక్కడ దొరకినవో! (మరలఁ జూచి) అదిగో! మట్టికొంకరదారిఁ బట్టుచున్నట్లున్నది. వేగ నెమ్మదిగాఁ దీసికొనివచ్చెదఁ గాక! (నిష్క్రమించును).

[రాధ ప్రవేశించుచున్నది.]

రాధ—ఏడీ! నా గోపాలకృష్ణుఁడు! నా ధనము తండ్రి!

శార—(ప్రవేశించి) రాధా! ఈ వెఱ్ఱియేమి? గోపాలకృష్ణుఁ డిచ్చట నెలయుండును?

రాధ—ఎక్కడి నున్నాఁడో చెప్పుము. నా ధైర్యము నంతయుఁ జూపుము. నీకుఁ బదివేల నమస్కారములఁ జేసెదను.

శార—మధురలో నున్నాఁడు.

రాధ—అది వట్టిమాట. ఇక్కడనే యున్నాఁడు. ఇంతకు ముందు- నేను వెనుక- తిరిగి నే గృహము నుండి వెడలితిని. ఇంతలోఁ గను గప్పి తొలఁగి యేగినాఁడు. గోపాలకృష్ణా! బృందావనము విడిచి యెచ్చటి కేగితివి? నీవు లేకుంటచే బృందావనమంతయుఁ జిన్నవోయినదే!

శార—రాధా! గోపాలకృష్ణుఁడు బృందావనమున నిప్పు డున్నాఁడు. అతఁ డున్నది మధురయందు గదా!

రాధ—కాదు. కాదు. అతఁడు బృందావనమునందే నాయొద్దనే యున్నాడు. నా బాలకృష్ణుఁడు నన్ను విడిచి యొక క్షణమునకాల మయినది. అందుకనే నా బాలగోపాలుని నన్వేషించుచు నిప్పు శాంతసంధ్యాసమయమున నిట్లు వచ్చితిని.

తే. గీ. శ్యామ నాన్నాపిరు బన్యా ♦ నదిగో చూడు
గోకులవనంబు నీవు లే ♦ కుంటచేత
గోప గోపికాతతి నీవి ♦ గోడు బాప !
యొదురుచున్నది, గానరా ♦ వేమి చెపుమ !

తే. గీ. ఏకాంత లేగల బగ్గలు ♦ ఏకాకిల్ల
జగము లెల్లను బానంద ♦ జలధి ముంచఁగ
నీ వొనర్చెడు గానము ♦ వినకయుంట
నీపవారిజాక్షులు ♦ నేడు విన్న
దనము నహించె శ్యామసుందర ! ముకుంద !

క. కోమలవల్లి కావృతని♦కుంజము లందు మహీజవాటికా
రామము లందు శీతలత♦రంగవిరాజిత వాహినీతటిన్
సీమ వనీయపూరణము ♦ నేఁ గనఁజాలక యూఁటి నేల? కృ
ష్ణా! మధురాధరామృత♦హార! యెటుగితి నీవసీడలిన్.

తే. గీ. నీలకాళిందిహంస♦శ్యామలతరం
గాలికలు గూడ భవదీయ ♦ మహిత కీర్తి
గానగీతానురాగర♦సమరత మార
శిల్ల శ్యామికావేశను ♦ వెకలి తెలకు
వనములందున నొంటిగా ♦ బాలకృష్ణ !

తే. గీ. తావులం జిమ్ము దివ్యల♦తాంతచయము
నుండి కోకిలల్ బాడుచు ♦ నుండు తేన

భంగి నొప్పు నీ మురళీర ♦ వంబు లేమి
గోకులము చిన్నవోయెను ♦ గోపబాల!

తే. గీ. పాలు ద్రావక, కోరక ♦ పచ్చికదినఁ
గనుపులు విషాద మేదురా ♦ కృతిని నట్లు
నలుదెసలఁ జూచుచుండెఁ గ ♦ న్గొనుము నీవు
నందనందన! యుండేగి ♦ నాడ విపుడు.

తే. గీ. మావిగున్నలపై నుండి ♦ మది కలంగఁ
బాటఁ బాడదు కోయిల ♦ పాటలందు
దుఃఖభావప్రకటనము ♦ తోఁచుచుండ
నీవు గన్పడకుంటచే ♦ నీరజాక్ష!

తే. గీ. మురళి వినరానిహేతు వే ♦ మో యటంచు
బాలహరిణముల్ మేతలఁ ♦ బదలి దెసల
హృదయనిర్వేదమునఁ జూచు ♦ నిపుడు; నిను
జూడ తెలియకుండె నదేల ♦ జలరుహాక్ష!

తే. గీ. లాలనము చేసి ప్రోదిలు ♦ లఁ జిగురాకు
జొంపమున నుయ్యెలలనూఁగి ♦ సుధచరిత్ర!
భవ్యభవదీయవేణు ర ♦ వంబు సోఁక
కుంటచే మారుతుండు వ్యా ♦ కులమునగును.

కృష్ణా! ఎక్కడ నున్నావు. ఇదిగో! నీచరణదాసి యగు రాధ నిన్నర యుచు నీ వనప్రదేశమునకు వచ్చినది. చూడవేల?

ఉ. గోవుల మేపుచుఁ గుసుమ ♦ కుంజము నీడల విశ్రమించి; యి
చ్ఛావిధి వంశనాదమును ♦ సల్పుచు; నీవు గనఁ గృతార్థయై
యావని నొక్కతీవ నయి ♦ యేల జనింపకయుంటి నంచుఁ జిం
తావశచిత్తయై చరణ ♦ దాసిని రాధను జూడవా హరీ!

శారి—రాధా! నీకు మతిపోయినదా యేమి? ఈవనములోఁ గృష్ణుఁ డెందు కుండును? అతఁ డిచ్చటకు రాలేదే?

రాధ—అయ్యో! రాకపోవుట యేమి? నీ వట్లు చెప్పిన నే నేమనఁ గలను. ఇంతకు ముందేకదా నాకడ కాతఁడు వచ్చినాఁడు.

సీ. తులసిపూసలహార♦ములు దాల్చి తేమని
మించు మనవ్వునఁ గౌఁగి♦లించినాఁడు
పింఛయువసనంబుఁ♦ గట్టినా వేమని
చీరకొంగుఁ దొలంగఁ♦ జేసినాఁడు
చిక్కుపడెను గురుల్ ♦ చక్కఁ జేతు నటంచు
జడలోనఁ బుష్పముల్ ♦ ముడిచినాఁడు
వాడియుండె నిదేల ♦ వదనుఖంబని వాని
మోము మోమునఁ జేర్చి ♦ ముదిసినాఁడు

తే. గీ. సరసవాక్య సంభాషణ ♦ సలిపినాఁడు
యిప్పుడే నన్ను విడిచి తా ♦ నేగినాఁడు
వన్నకాఁడు దేవకిదేవి ♦ కన్నవాఁడు
చూడవె వానిజాడ; నో ♦ సుదతి! నీవు.

పాము. సత్వరముగ నా నాథుని వెదకుము.

శార—అమ్మా! నీనాథుఁ డిక్కడకు వచ్చియుండినఁ గదా నేను వెదకవలయును.

రాధ—రాకేమి! వచ్చినాఁడు గనుకనే నే నతని నన్వేషించుటకు వచ్చితిని.

శార—సఖి! నీచిత్త మొక్కింత చలించియుండుటచే నట్లు పలుకు చుంటివిగాని, మధురలో నున్న కృష్ణుఁ డింతకుముందు నీకడకు వచ్చుట యెట్లు సంభవించినది?

రాధ—నేను నిత్యమారుచుంటినని తలఁచుచుంటివా? చూడుము:

తే. గీ. జడను ముడిచిన పూవులు ♦ విరుగలేదు.
అధరమందున గంటులు ♦ నారలేదు.
ఆత్మలోఁ దన ఝంకను ♦ నాఁగలేదు
పులకలైనను మేనిపైఁ ♦ బోవలేదు.

కృష్ణా! రాధాకృష్ణా!

తే. గీ. యతులు పరమనిష్ఠను దపం ♦ బాచరించి
నిష్కృతుం గాంచి ధన్యులై ♦ నాగడుచుండ్రి
సతిని యటనైతి నీకునై ♦ జలజనేత్ర!
బ్రోవవే దాసురాలిని ♦ పూర్ణకృపను

తే. గీ. మెఱుఁగు మెఱసిన కరణి న ♦ మేఘచరిత!
యిట్టె కనుపించి యంతలో ♦ నట్టె మాయ
మైతి వేమందు; నిజాన ♦ నరయలేక
తిరుగుచుంటిని, రావేల ♦ కరుణసేల?

విశా—రాధా! మధురయందున్న మాధవునికొఱకు, నారాట ముందుచు నీవనమున వెదగినఁ బ్రయోజన మేమియున్నది. నీ చేష్టలు జూచిన నా కంతకంతకుఁ బరితాపము హెచ్చగుచున్నది. నామాట విని యింటికి రమ్ము. మనస్సు చెదరకుండఁ గుదురు పఱచుకొనుము.

తే. గీ. మా మనోహరునకు నొక్క ♦ మధురయే ని
వాసమంచును దలఁపంగ ♦ వలదు నీవు
సర్వలోకంబు లందున ♦ సర్వవస్తు
సమితియందుం దలం చుండుట ♦ సత్య మబల!

(ఇంచుక నడచి) ఆహా! ఇదిగో! ఇదిగో! చూడుము. నామాట

యనర్ఘ్యమంత్రమే. బాగుగాఁ బరిశీలింపుము. ఈ పాదచిహ్నము లెవరివి?

సీ. భువనపావన మైన ♦ దివిజ స్రవంతికిఁ
బుట్టిన యిల్లౌటఁ ♦ బొలిచె నెద్ది?
బలిదైత్యనాథు దుర్వార గర్వ మడఁచి
పాతాళమును జేరఁ ♦ బంచె నెద్ది?
బృందారకేంద్ర కిరీటరత్నరుచిచే
నంచితంబుగఁ బ్రకా ♦ శించు నెద్ది?
రాధాసతీమణీ ♦ రమణీయ మానసా
భరణమై సతతంబుఁ ♦ బరఁగు నెద్ది?

తే. గీ. అద్ది నందనందను చర ♦ ణారవింద
యుగ్మ మిదిగో చూడు మిచట ♦ నుండెఁ గనుల
నద్దుకొనుము; నుతింపుమా ♦ యఘము లెల్లఁ
బాయు; సకలసౌభాగ్యశు ♦ భములు వొడము.

(సాష్టాంగనమస్కారముఁ జేసి) శారదా! నీవు నమస్కరింపవేమి? పవిత్రమైన నా నాథుని పాదములు సోకుటం జేసి యీ ప్రదేశ మంతయుఁ బావనమైనది. ఈ రజమునకుఁ గూడ మహాప్రభావము గలిగి యుండును సుమా! దీనిచే నా దేహము నలంకరించెద. శిరమున ధరించెద. (క్రింద మన్ను దీసి శరీరమునకుఁ బూసికొని) ఆహా! నాథుని పాదధూళి సోఁకుటం జేసి నా కపరిమితానందము కలుగుచున్నది. నే నిప్పు డెచ్చటనున్నానో తెలియకున్నది. శారదా! వినుము. వినుము. అదిగో! నా ప్రాణేశ్వరుఁ డేదియో పలుకుచున్నాఁడు. (చెవియొగ్గి) నాథా! ఏమనుచుంటివి?

తే. గీ. "పరమపావన మైన నా ♦ పాదధూళి
దేహమందున శిరమందు ♦ దివ్యమతిని

దాల్చితివి గాన నీజన్మ ◆ ధన్యమయ్యె
యతుల మించిన పదవిని ◆ నందఁ గలవు. ”

అనియా, కృష్ణా! నీవు వచించుచుంటివి. నిశ్చయముగా నీ కృపనందిన నేను ధన్యురాలనే. పుణ్యాత్మురాలనే. ఏదీ! ఒక్కసారి నీరూపము జూపుము. నమస్కరించి సంతసించెదను. గోవిందా! చూపవా? చూపవా? సేవకురాలిని నాదరింపవా? ఎండనక వాననక, గుట్టనక చెట్టనక, రాయియనక- రప్పయనక, ఇక్కడి కొంచములకు వచ్చితిని! నీకొఱకు- తెలిసినదా? కృష్ణా! నీకొఱకు- అయ్యో! పాపము! నాచరణసేవకురాలు- నన్ను నిరంతరము నమ్మియున్న పరమభక్తాగ్రగణ్య - అమాయకురాలు - అగు ఈరాధ - ఈసంధ్యాసమయమున- నాకొఱకు వచ్చినదని జాలి వహింపవా? మన్నింపవా? కృప సింపవా? ప్రేమఁ జెంపవా?

శార—అయ్యయ్యో! రాధా! నీకుఁ జైత్తదోష మధికమైనట్లున్నది. కాకున్న యీ వెఱ్ఱియేమి? ఇక్కడ శ్రీకృష్ణుని పదచిహ్నము లున్నవని తెలుపుచు నేవో పిచ్చపనులు సేయుచుంటివి. నాకేమియుఁ గనిపించుట లేదు.

రాధా—ఏమీ! ఈప్రదేశమున నీకు నాగోపాలదేవుని పాదచిహ్నములు కనిపించుట లేదా! ఇవిగో! నాకన్నులు పెట్టుకొని చూడుము. ఇయ్యవా!

శార—వలదు. వలదు.

రాధ—ఈయదుకులజాతుఁ జూడఁగా భగవానుఁ డగు వాసుదేవుఁడీ మార్గముననే పోయియుండును. నే నాతనిని వెదకి పట్టుకొందును గాక! అతఁడు నన్ను వదలినను- నే నాతనిని విడువను. కృష్ణా! రాధను విడిచి నీ వెచ్చటికి బోయెదవు. రాధ నిన్ను విడుచునని తలంచితివేమో! విడువదు. విడువదు. నిశ్చ

యముగా వినుమను. ఇదిగో! రాధ పాటాడుచున్నది. నీపంతమే నెగ్గునో - దీనిపంతమే నెగ్గునో - (ఇంచుక యూరక కూర్చుండి) మధుసూదనా! గోపకుమారా! నేను నీతోఁ బంతమాడుట కంతటిదానను. నిన్నుఁ జూచి వలచితి. నీసేవఁ జేయుచుంటిని. నిన్నుఁ బ్రేమించుచుంటిని. యట్లుంటిని. కాని పంతము కాదు. స్వచ్ఛగాలికిఁ బంతము నేమిపనియున్నది.

శార—రాధా! నీవాక్ప్రవాహము నాపి గృహమునకు రావా? అదిగో! చంద్రోదయముగూడ నైనది. వనమునం దుండఁ దగదు. వెన్నెలలోఁ బాములు. సర్పములు బయలుదేరును.

రాధ—సర్పములా! నన్నేమిచేయును. నా గోపాలకృష్ణుని పేరు వినిన సర్పమైన తల యెత్తదు. మా కృష్ణుఁడు కాళీయఫణిఫణా రంగత్ప్రదేశమున నాట్యమాడిన సంగతి నీ వెఱుఁగవా? పాములసంగతిఁ జెప్పి నన్ను భయపెట్టెదవా? నేను భయపడను. శ్రీకృష్ణపరబ్రహ్మము నా హృదయమున వసించుచున్నంతవఱకు నా కేవిధమైన భయము లేదు. నీవు పొమ్ము. నేను గృహమునకు రాను. గృహములో నాకుఁ బనియేమి యున్నది. కృష్ణుఁడే నాకుఁ గావలయును. కృష్ణుఁడు లేని బృందావనమున నే నుండను. అతని నీవనమునందుఁ గలిసికొనితీరెదను. ఇట్టి కలిసికొనవలెనా! ఎట్టి నుండిన నన్నుఁ జీకే యనిశను. (పాడుచు) కృష్ణా! యదునందనా!

తే. సీ. పండువెన్నెల మొల్లెన ♦ నిండుకొనియె
కంటి కింపుగ నుండె నా♦కాశవీధి
ప్రకృతియంతయు శాంతభా♦వమును దాల్చె
రమ్ము! గోపాలకృష్ణ! యీ♦ రాధ నేలు.

తే. గీ. రమ్యముగ నుండె శారదరాత్రి యిద్ది
కళలఁ జిమ్ముచుఁ జంద్రుండు కాంతినించె
మందవాయువుల్ వీచె వాసంతమునను
రాధకగపడ లేదాయె నమ్మ కృష్ణ !

తే. గీ. కోమలా బ్రైకఁ పూలతాకుంజమునకు
వచ్చెనా వెల్లమాకుల పాన్పురాదా
శారదాసిని నేను సేవల ఘటింపఁ
బవ్వళింపఁగ రమ్ము గోపాలబాల !

అయ్యో ! ఎంతపిలిచినను బలుకవేమి? మొగముఁ జూపవేమి? అక్కటా! నా కర్మ మింతయేనా? నేను నిన్నుఁ జూడఁజాలనా? శారదా ! నా నాథుని జూపవేమి ? అతని జాడ నరయవేమి ? నన్నింతలో నాయఁ జేసినాడె ! (ఇంచుక నడిచి) ఇదిగో ! అశోకవృక్షము. వెన్నెలరాత్రి యగుటచే నానవ్వాలుబట్టుచుంటిని. మున్ను నా నాథుండు యీవృక్షమును సంకేతముగ నేర్పఱచి- యిచ్చటికి వచ్చి నన్నుఁ గలిసికొమ్మని చెప్పి, తాను నాకంటె ముందు వచ్చి వృక్షాగ్రము నారోహించి, నేను వచ్చుసరికి గనఁబడక ,మున్నుత్రిప్పలు బెట్టి తుదకు నవ్వుచు దర్శనమిచ్చి సంతసం బొదవించినాఁడు. అట్లే, యిప్పుడు గూడ నట్లు చేసినాడేమో ! వృక్షము నెక్కి చూచెదఁగాక !

(వృక్షము నెక్కఁబోవును)

శార—(వారించి) రాధా ! రాధా ! వృక్షము నెక్కెదవేమి !
చెమపురుగు లుండును. అదియునుగాక వాసుదేవుఁడు చెట్టుపై నుండునా ! ఇంత యవివేకురాల వగుచుంటివేమి ! రాత్రివేళ నెమ్మదిగా గృహమునకుఁ దీసికొనిపోవుదును. రమ్ము. నీకు నమస్కరింతును,

రాధ—ఈవ్యర్థురాలికి నమస్కరించిన లాభ మేమియున్నది. గోపాల మూర్తికి నమస్కరింపుము. అతని కథలఁ బాడుము. అతనిని కీర్తింపుము. అతనిని జూడఁగోరుము. రా- నా వెంట. ఈతార హారములు- ఈమాణిక్యకంకణములు- తీసివేయుము. పావనమైన తులసీమాలలు ధరింపుము. ఈ దుకూలము విడువుము. కట్టుము జేగురుగుడ్డ- బయలుదేరుము నాతోడ- కృష్ణుని జూచుటకు—ఏమి! వచ్చెదవా! అబ్బో! నీ వెక్కడవచ్చెదవు. నీవు సంసారభ్రాంతిని విడువలేవు. దధిఘృతక్షీరభోజనాసక్తినిఁ బరిత్యజింపలేవు. పొమ్ము. పొమ్ము. నీకుఁ గృష్ణుఁడు కనిపింపడు. నేనే కృష్ణునిఁ జూచెదను.

శాం—(తనలో) ఈమె నేచెప్పినమాటలు వినకయున్నది. శ్రీకృష్ణునిఁ గూర్చిన సంభాషణముతప్ప నన్య మేమియు శ్రవణరంధ్రములఁ బ్రవేశించుటలేదు. నే నేమి సేయుదును.

రాధ—నా నాథుఁ డే యశోకవృక్షాగ్రమున నున్నాఁడేమో! (చెట్టును జూచుచు)

శా. అందెల్ పాదములందుఁ గంకణము లా ♦ హస్తంబులన్ మేనమే
ల్గందం బాదలపింఛమున్ నుదుటపైఁ ♦ గస్తూరికారేఖ మే
లందం దాల్చిన నందసూను తరురాజా! కూర్మినీయందు నా
నందం బేర్పడ దాచినావె చెపుమా ♦ నాకున్ ముదం బియ్యఁగన్.

శా. మందర్ మాపటివేళవచ్చి కను ప్రేమన్ నన్ను వీక్షించి నా
చందంబులయి యాలకించి పరిహాసంబాడి; గోపాంగనా
బృందం బెంతయుఁ గన్ను లెత్తివవడి దర్ ♦ వీక్షింప నన్నే ముదం
బందం జేసెడువాని దాచితివె య్యా ♦ హా! భూరుహశ్రేష్ఠమా.

(పూంచుకయూరికుండి) ఏమనుచున్నావు. నీయందు లేడా! అట్లయినసీతో నాకేమి పనియున్నది. నే నిచ్చటనుండి పోయెదను. (నడచుచున్నది.)

శార—రాధా! ఎచ్చటికి బోవుచుంటివి.

రాధ—గోపాలకృష్ణుని జూచుటకు—

శార—నేను చూపించెదను. నా వెంట రమ్ము.

రాధ—చూపించుము వచ్చెదను. నా దేవదేవుని జూపిన నీకు సమస్కారశతము జేసెదను. ఇదిగో- సమస్కరించెదను.

శార—పైత్యప్రాబల్యముచేత నీకు కన్నులు తిరుగుచుండి యట్టిమాటలు బలుకుచున్నావు. ఇట్టికృత్యముల సేయుచున్నావు. కొంచెముకాలము కన్నులు మూసికొనుము. (కన్నులుమూయుచున్నది.)

రాధ—అహా! శారదా! నీ వెంతి పుణ్యాత్మురాలవే! ఓహో—హో! ఆదివ్యమంగళ విగ్రహము వర్ణించుటకు నాకుక్షిలో బదములు చాలకయున్నవి. బాలకృష్ణా! అదుండగమేమి! వల్లవాంగన గృహము జొచ్చి- ఉట్టి యందకపోవులచే గుండకు జిల్లి గల్పించి- పెరుగుదాగ్రవుటకు నోరు బెట్టుచున్నావా? కానిమ్ము అరుగో వ్రేతలందఱును బయలుదేరినారులే. నీదుంటగములు యశోదతో జెప్పి శిక్షింపజేయుటకు- రాధ వారించినట్లు యునుకొన్నావ? కాబోలు- యశోద నిన్ను విడువదులే.

శార—కన్ను మూసినను నివాక్ప్రవాహ మాగలేదు కదా- అంతకంతకు బిచ్చ యధికమగుచున్నది. (కన్నులపైనుండి చేతులు తీసివేయును.)

రాధ—అయ్యో! శారదా! కన్ను తెఱచినంతనే బాలగోపాలుడు మాయమయ్యెనేమి? కృష్ణా! ఐంద్రజాలికుని విద్యలన్నియు రాధయొద్ద బ్రయోగించుచు గపటనాటకసూత్రధారి యను పేరు సార్థకము జేసికొనుచుంటివా? అక్కటా! రాధయొద్ద నా నీవు మాయలు సేయుట!

మ. జలజాక్షా! ఘన యోగమార్గముల నిచ్చల్ గ్రాలు యోగీశ్వరా
వళికైనన్ భవదీయ మాయ గడవన్ ♦ వశ్యంబుగా దట్టిచోఁ
గలకంఠిన్ భవదీయదాస్యకలనా ♦ కామన్ దరంబా నె, నీ
యలసంశ్లిష్టల మాయలన్ గడవఁ గృష్ణా! మన్మనోవల్లభా.

(శారదను జూచి) శారదా! నీవు నాకన్నులు మూయుటచేతనే నానా థుఁడు కనిపించినాఁడు. నీవు నా కుపకారమే చేసితివి. కన్నులు తెఱచి నంతనె మరల మాయమైనాఁడు. శారదా! నాయెడలఁ గృపవహించి మఱియొక్కసారి నాకన్నులు మూసి పుణ్యము గట్టుకొనుము. ఏవి నీ చేతులు!

శార—నీకంతకంతకుఁ బిచ్చి యధికమగుచున్నది.

రాధ—నాకుఁ బిచ్చియనుచుంటివా? ఎక్కుపిచ్చి - ప్రపంచమంతయుఁ గృష్ణమయముగఁ జూడవలయునను పిచ్చి.

శార—అమ్మా! నీవు నామాట వినవా?

రాధ—విన కేమి! ఏమాటఁ జెప్పినను కృష్ణసంబంధమైన దైయైన విందును.

శార—నీ కా కృష్ణుని విషయమే చెప్పెదను. నెమ్మదిగా గృహంబునకు రమ్ము.

రాధ—గృహమునకా! నేను వచ్చుటయా! చాలు. చాలు. నాబాల గోపాలుఁడు లేని యీబృందావనమునకు - రసికాగ్రేసర చక్రవర్తియగు నందనందనుఁడు లేని బృందావనమునకు - భక్తజన రక్షణ ధౌరేయుఁడైన గోపాలదేవుఁడు లేని బృందావనమునకు- శారదా! నేను రాను- రాను- రాను. నా నాథుని జూడవలెను. చూచెదను. చూచితీరెదను. తెలిసినదా! నా హృదయమును దొంగిలించితివా? నా పట్టుదలను గ్రహించితివా? ఇఁకఁ బొమ్ము బృందావనమునకు- ప్రియాన్వేషణతత్పరనై వచ్చిన నన్ను వారింపవలదు.

శార—(తనలో) అక్కటా! ఈమె దుస్థితికి నే నేమని వగతును. నిరంతరము శ్రీకృష్ణపదసరసీరుహధ్యానముకంటె ప్రపంచమునం దనకు నితరమేమియు లేదని చరించు ఈరాధ- అక్కటా! కృష్ణునిపై భ్రాంతిచే- అక్కటా! భోజనపానీయములు మఱచి, నిద్రకుదూరమై, పసిడిపీతాంబరములు గట్టుట మాని, హంసతూలికాశయ్యలను రోసి, కాషాయంబరము ధరించి, తులసీమాలలే రత్నహారములుగఁ జేసికొని, యీవిధమున బయలుదేరి వచ్చినది. అయ్యయ్యో! కమలపత్రసన్నిభములయిన యీమె చరణము లెంత గందిచున్నవో కదా! విసుగులేక శ్రీకృష్ణ నామస్మరణము సేయుచుండుటచే గొంతుక గూడ గుసపోయినది. (కృష్ణుని నుద్దేశించి) హా గోపాలకృష్ణా!

రాధ—ఏదీ! ఏది! నా గోపాలకృష్ణుఁడు. నీకుఁ గనిపించినాఁడా! నాకుఁ జూపుము. నీవు చూపనక్కఱలేదు. నాకే కనిపించుచున్నాఁడు. ఉండు, ఉండు- అదిగో! శ్రీకృష్ణభగవానుఁడు నాకు సాక్షాత్కరించినాఁడు.

శా. మౌళిన్ బింఛపుదండ యుంచవమును బంగారు గాళ్ళకున్ గజ్జియల్
శ్రీలంగూర్పంగ వేణుగానరవమున్ ♦ జెల్వొప్పఁ గావించుచున్
గోలన్ జేతనుబూని మోదమలరన్ ♦ గోపాలక శ్రేణితో
వాలన్ గాచుచునుండెఁ జూడు మదిగో ♦ యాత్మేశుఁడా కృష్ణుఁడున్.

గోపాలకృష్ణా! ఇప్పటికి నేను కృతార్థురాలనయితిని. నీదర్శనము జేసికొనుటకు నన్నెన్ని తిప్పలు పెట్టితివి. ఇఁక నెక్కడకుఁ బోయెదవు. నిన్ను విడిచెదనా? (కొంతదూరము నడిచి) అమ్మయ్యా! దొరికినావు. మాధవా! ఇదిగో- నీపాదములకీ సేవకురాలు శిరసా నమస్కరించు చున్నది. (క్రిందపడి నమస్కరించుచున్నది.)

శార—అయ్యయ్యో! ఇదియేమి క్రిందఁబడి యొడలంతయు మన్ను జేసి

కొనుచున్నావు. ఇప్పుడు కృష్ణు డున్నాడని సమస్కరించుచు న్నావు. ఏడీ! కృష్ణుడు.

రాధ—ఇదుగో- నాస్వామియగు వసుదేవసూతి. మహానుభావా!

సీ. ౧. జలజసన్నిభంబైన నీ ♦ చరణయుగము
కఠిన నేలను మోపుచు నీ ♦ కందియుండు
గాన; కృపబూని యిప్పుడు ♦ కమలనాథ
నాశిరంబున బెట్టుము ♦ నందనందన.

నెమ్మదిగా ముందు కుడికాలు బెట్టుము. తొందరపడవలదు. కఠినమైన నాశిరము దాకి నీచరణములు నవయునుకదా!- స్వామీ! ఎన్నాళ్లకు దర్శనమిచ్చితివి.

నారద—రాధా! నీకు మతిత్రప్పినట్లున్నది సుమా! ఇక్కడ కృష్ణుడేడీ?

రాధ—ఇదుగో! ఇక్కడనే యున్నాడు. స్వామీ!

సీ. పరమాన్నభోజన ♦ పానీయములు మాని
యుపవాసకష్టంబు ♦ నొందిదియుట్లు
పట్టుదుకూలముల్ ♦ కట్టుట విడనాడి
కాషాయ వసనముల్ ♦ గట్టియుట్లు
ఘనరత్నహారముల్ ♦ ధరియించుటలు మాని
తులసిపేరులఁ దాల్చి ♦ చెలగుచిట్లు
భాగ్యభోగంబుల ♦ వర్జించి నిశ్చల
చిత్తంబుతో నీదుసేవ ♦ జేసి యుట్లు

సీ. ౨. వెదకుచుండిన నిన్నునే ♦ సనకాదులు
చరణ సేవకురాలిపైఁ ♦ గరుణఁ బూని
యిచ్చినాడవు దర్శనం ♦ బింపుమీర
ఓ భక్తసంతానశీల! గోపాలబాల!

స్వామీ! ఇంక నేను నిన్ను విడువను. గట్టిగా నీపాదములు పట్టు కొన్నాను.

సీ. సర్వలోకాధార! ♦ సంశ్రితమందార!
నిగమాంతసంచార! ♦ నిర్వికార!
నీలనీరదగాత్ర! ♦ నిర్జరవనమైత్రి!
సాధుజనస్తోత్ర! ♦ సరోజనేత్ర!
ఘనదానవవినాశ! ♦ కమనీయ సుహాస!
కంసాసురవిభంగ! ♦ ఖగతురంగ!
శ్రీవిరాజితవక్ష! ♦ శ్రిత పావన కటాక్ష!
వరభక్త సంరక్ష! ♦ సరసిజాక్ష!

తే. గీ. సకలభువనైకనాయ! మోక్షసముపాయ!
నందనందన! సచ్చిదానందమూర్తి!
దాసురాలను రక్షింపు ♦ దయను గాని
ధన్యకారుణ్య గుణహార! ♦ భవవిదూర!

స్వామీ! రక్షింపుము. ఈ సేవకురాలి దాస్యమును గైకొనుము.
(పట్టుకొనఁబోయి మూర్ఛనొంది పడును.)

శార—రాధా! ఎంతకష్ట మెంతకష్టము.

రాధ—(లేచి) దేవా! నన్నుఁ దప్పించుకొని పోవుచుంటివా! నిలువుము. నిలువుము వచ్చుచుంటిని. (ముందరగా నడచుచు) అక్కటా! ఇంతలోనే అదృశ్యుఁడవైతివి. నీ వొసఁగిన యుపాధ యేమి? నన్ను విడనాడకుము. నేనును నీవెంట వచ్చుచుంటిని. (పరుగెత్తుచున్నది.)

శార—అక్కటా! నే నేమి చేయుదును. ఈమె యమునానదివంకఁ బరుగెత్తుకొని పోవుచున్నది. ఏమియుపద్రవము వాటిల్లునో కదా! హా కృష్ణా! మధురాపురవిహారా! శౌరీ! బాల్యమాదిగ మనోవాక్కాయకర్మములయందు నిన్ను నమ్మియున్న రాధ. ఎవరేమనుకొన్నను లజ్జాభిమానములు విడిచి, భవదీయ

దివ్యచరణ సరసీరుహదాస్యమే మోక్షసౌభాగ్యలక్ష్మీ నిలయమని నమ్మిన రాధ- నీవు కనఁబడని నిముష మొక యుగముగా గడపెను రాధ- అక్కటా! నేఁడు నీకొఱకు సకల సౌభాగ్యములను విడిచి, మందిరావాసము బరిత్యజించి, చీని చీనాంబరముల వదలి, మహనీయమణిమయరత్న భూషణంబుల ద్రోసి, కేవలము యోగినివలె కాషాయాంబరము ధరించి, తులసిపేరులు దాల్చి, యిట్లు బయలుదేరి పోవుచున్నది. కృష్ణా! రక్షింపుము.

రాధ—(యమునానది నుద్దేశించి) హా కృష్ణా! చిక్కితివా! ఈ యమునలో దాగితివా! ఇక్కడ దాగినంతమాత్రముచేత నిన్ను విడిచి పోవుదుననుకొంటివా? విడువను. విడువను. కృష్ణా! నిలు. నిలు. (నిష్క్రమించుచున్నది.)

శార—రాధా! నిలువుము. నిలువుము. యమునలోఁ గృష్ణుఁడుండునా! (పరుగెత్తి) అబ్బా! పరుగెత్తఁజాలకయున్నాను. (పరికించి) హా! ఇఁకేమున్నది. కృష్ణా! ఎక్కడనున్నావు? ఏమూలదాగినావు? రాధయొక్క చిత్తము పరీక్షించుచుంటివా! ఇంకను నేమిపరీక్ష సేయుదువు? ప్రాణములు పోఁగొట్టియా నీవు పరీక్ష సేయుదువు. అదిగో! నీవు యమునలోనుంటివని తలఁచి యందులోఁ బడినది. నందనందనా! రక్షింపుము. దాసురాలిపై దయఁజూపుము. నిన్నుఁదప్ప ప్రపంచమున నన్యమెఱుంగని రాధను- వనంబులయందుండు సమస్త పుష్పములచేత నీచరణముల నశ్రాంతము బూజించు రాధను- నాకుఁ జెలికత్తెయైన రాధను- గోపాలదేవా! గోవర్ధనోద్ధారా! రక్షింపుము. రక్షింపుము. ఉయ్యాయ్యో! నీటిలోఁబడి కొట్టుకొనిపోవుచున్నది.

(నిష్క్రమించును.)

ఇది పంచమాంకము.

శ్రీరస్తు.

రాధాకృష్ణ

షష్ఠాంకము.

రంగము:—మధురాపురము.

[లలిత ప్రవేశము]

లలిత—(తనలో) ఏమికారణమోగాని ఈమధ్య కొన్ని దినములనుండి మా సత్యభామాదేవిగారికి కొంచెము కోపము తగ్గినది.

[తెరలో]

లలితా! నిలువుము. నిలువుము.

లలి—ఎవ్వరో పిలుచుచున్నవారు. (పరికించి) ఓహో! సునందవా ఏమి?

సునందా—(ప్రవేశించి) ఏమి లలితా! ఎక్కడికో తొందరగాం బోవుచున్నావు.

లలి—తొందరపనులు కొన్ని తగ్గినవి కదా!

సునం—అవునవును. నేనును నట్లే వినియుంటిని. లలితా! ఇందులకుం గారణము నీవు చెప్పంగలవా?

లలి—కారణము నాకును గోచరము గాలేదు. కాని యొక్క విషయము

మాత్రియున్నది. ఆమున్న బృందావనమున శ్రీకృష్ణుని తన్ని నప్పుడు రాధ చింతఁ బొంది కృష్ణునియందుఁ జూపిన భక్తినిఁ జూచిన నాఁటనుండియు నీవు కొంచెము శాంతభావము వహిం

సున—నిజము. నిజము. కాని ఆమె చేష్టలకు గృష్ణుఁడు సైరించి యూరకొనుటవలన చేతగానివాఁడని భావింపరాదు సుమా! సత్యభామకు స్వర్భూజమును నాతఁడు బూర్తిగ నొసఁగనిచ్చి, యెక్కుడుసారిగ సమరాంగణములఁ జెల్లఁగించి వేయఁదలఁచినదే యట్లు ప్రీతివిషయమున శాంతము దాల్చియున్నాఁడు.

లలి—నీవు చెప్పినది నిజమే యైయుండును. కాని సత్యభామమాత్రము వట్టి యమాయకురాలు. అందుచేతనే అంతకోపము. కాని ఆకోపమును నేవిషయమున నేవిధమునఁ బ్రయోగింపవలయునో తెలియదు. మగనిని దండించుటచేతను, దూషించుటచేతను, తన్నుటచేతను, నాథునకుఁ బ్రేమ హెచ్చునా?

తే. గీ. భక్తి యమునానదము గాఁగ । [illegible] యొప్పఁగ
భక్తితో, ప్రేమఁ జూపించి । వనితలందుఁ
దాని, [illegible] చేసెను । కలుగఁ జేసె
మాటివాసన ప్రేమలును । సంచితములు
వింతరాసిన కురుపంక్తి । యొనుగు గాని
సత్ప్రవర్తనతో వృద్ధి । నొందఁగలదె.

సున—అంతమాత్రపు జ్ఞానము సత్యభామకున్నచో నీతిప్పలెందుకు వచ్చును. రాధను జూడుము. ఆమె భక్తిలో, కృష్ణునియందుఁ జూపునను రాగములో, వినయతలో, సత్యభామకు సహస్రాంశమైనను లేదు. దానికితగినట్లుగానే కృష్ణుఁడు గూడ నిరంతరము

రాధికాహృదయపీఠమున వసింపుచుండును. ఈవిధముగా నా రాధ తనజన్మమును సార్థకపఱచుకొనుచున్నది.

లలిత—ఆ! మాసత్యభామకగాదా!—

సునం—అప్పనప్పను. మానిని దన్నుటచే తనజన్మము సార్థకపఱచుకొ నుచున్నది. ఇదియే కదా నీవు చెప్పందలంచినమాట.

లలి—సునందా! సత్యభామ చేసిన చేయుంగాక! నీవిట్లు బలుకుదువా?

సునం—కొంపతీసినావు. ఎప్పుడయినా మాటల సందర్భములో నే ని ట్లంటి నని సత్యభామతోఁ బలుకకు సుమా! నాప్రాణములు నిలువున దీసివేయును.

లలి—నీకొక నా సత్యభామవలన బరాభవము జరుగునప్పుడు చూడ వలయునని నాకు మిగుల కోరికయున్నది.

సునం—ఇదివఱ కెన్నిసారులు చూడలేదు. నోటమాటజాఱినది కాని నీవు దీని నంతగా పాటింపవలదు. (ఇంచుక యూరకుండి) సరే గాని- మాధవుఁ డిప్పు డేమిసేయుచున్నాడు.

లలిత—సత్యభామాదేవితో మందిరమున నున్నాడు. ఏదో విషయము మాట్లాడుచున్నాడు.

సునం—మరల బృందావన ప్రయాణ మేమైన యున్నదా యేమి! ఈసారి బృందావనమునకుఁ గృష్ణుఁడు పోదలంచినచో సత్య భామ వారింపదని నాయభిప్రాయము.

లలి—వారింపదు. రాధయందు గృష్ణునకు గలిగియున్న విధమైన యను రాగము కలిగినట్లామె మాటలవలనఁ దెలియుచున్నది.

సునం—సరే. నే నిప్పుడు కృష్ణుని యొద్దకుఁ బోయెదను.

లలిత—నాకును వేళయైనది. నీవు కనిపించినచో నేదో యనవసరసం భాషణఁ గల్పింతువు. (నిష్క్రమించును.)

సునం—(నిష్క్రమించును).

రంగము :—మధురాపురములో సత్యభామాంతఃపురము.

[ప్రవేశము:—శ్రీకృష్ణుఁడు, సత్యభామ, సునందుఁడు.]

సత్య—నాథా! నిద్రనుండి యట్లులికిపడి లేచితి రేమి?

సునం—మిత్రమా! ఆపహాస్య మేమో కొంచెము నాకును వినఁదగిన వాఁడనేని చెప్పుము. సంతసించెదను.

శ్రీకృ—రమణీ! అది నిసంబాధమైనది కాదు. దానివలన నీకుఁ బ్రయోజనము లేదు.

సునం—అమ్మా! సత్యభామా! ఈవిషయములో నేదో యొకగొప్ప తిరుగు మున్నది. లేకున్న నిట్లు నిశాసమయమున శ్రీగోపాలదేవుఁడు స్థల మీయనేల ?

సత్య—నాథా! మీరు నిద్రలో నులికిపడి లేచుటయే గాదు. "ఓభక్తశిఖామణీ! ప్రమాదవశమున నీవిట్లుబడితివి. అయినను నీకుభయము మాత్రమైనను లేదు. నిరంతరభక్తజనసంరక్షణ దీక్షాబద్ధకంకణుఁడయిన వాసుదేవుఁడు నిన్ను రక్షించు"నని పలికితివి. ఇది యేమి!

శ్రీకృ—రమణీ! యమునాపావన జలంబులలో నొక్క భక్తశిఖామణి నానిమిత్తము బడినాఁడు.

సత్య—ఎంతకష్టము. ఎంతకష్టము. నీకొఱకు యమునలోఁ బడనేల ?

శ్రీకృ—ఆ పరమభక్తశిఖామణి [illegible] నాసహాయమున యమునలోఁ గనఁబడుటయే కారణము.

సత్య—పాప మాతని కేవిధమయిన యపాయము రాలేదు కదా!

శ్రీకృ—లేదు. లేదు. నాభక్తుల కెట్టియపాయమును రానీయక కాపాడు భారము నాయందున్నది కదా! అందులో ఆవ్యక్తి సామాన్యమైన వ్యక్తి కాదు. మందిరావాసము విడిచి, భోగములఁద్రోసి,

సర్వసంగమపరిత్యాగము గావించి, కాషాయాంబరముల ధరించి వానికై యన్వేషించుచు బయలుదేరిన వ్యక్తి.

సత్య—నాథా! అట్టి దివ్యమంగళవిగ్రహ సందర్శనము నాకగునా?

సునం—స్వామీ! యతులలో ననేకవిధములు. లోకులకు ఋణము తీర్పఁజాలక తల బోడిచేసికొనువారు కొందఱు; భార్యపోరు బడలేక కొందఱు; ఇట్లనేకవిధములు. మీరు చెప్పినయతి యేతెగలోఁ జేరినవాఁడు.

సత్య—సునందా! ప్రతివిషయమున నేదియో యొక అడ్డు గల్పించుచుందువుగదా!

సునం—ఈనోటికి బీగము వేయుటకనేకసారులు ప్రయత్నించితిని కాని లాభము లేకపోయినది.

సత్య—నీకొకసారి సర్వప్రాయశ్చిత్తము కావలెను.

సునం—ఇప్పుడగునేమో యని సంశయించుచున్నాను.

సత్య—నాథా! ఆయతి దర్శనము నాకగునా?

శ్రీకృ—ఇప్పుడే యగును.

సేవకుఁడు—(ప్రవేశించి) దేవా! నారదమునీంద్రుఁ డొక బాలయోగితో వచ్చి ద్వారమునందు నిలిచియున్నారు.

శ్రీకృ—శీఘ్రముగఁ బ్రవేశపెట్టుము.

సేవ—(నిష్క్రమించి వెంటనే నారదునితోడను యతివేషముననున్న రాధతోడను బ్రవేశించును.)

నార—

తే. గీ. భవ్యయాదవాన్వయఘన ♦ వార్ధిచంద్ర!
భక్తరక్షణపారీణ! ♦ భవవిదూర!
నీరజాసనసన్నుత! ♦ నిర్వికార!
సకలభువనైక పరిపాల! ♦ జయము జయము.

శ్రీకృ—మునీంద్రా! నమస్కారములు.
సత్య—మహర్షివర్యా! వందనములు.
నార—దీర్ఘసుమంగలీభవ.
సత్య—నాథా! నీవు చెప్పిన భక్తునిఁ జూపించెదనంటివే.
శ్రీకృ—చూపింపుటకు సంశయము లేదు కాని, చూచినపిదప, నేవిధమైన యనుమానము చిత్తమున గలుగునోయని సంశయము.
సత్య—నావిషయమై యట్లు తలంపఁదగదు. నే నవివేకురాలను గాను.
నార—కృష్ణా

సీ. బాల్యమాదిగ నీయందు ♦ భక్తియుంచి
భవ్యభవదీయ పదసేవ ♦ పరమమోక్ష
మనుచుఁ దలఁచి నీమోహాగ్ని ♦ నరసి కరఁగఁ
దాల్చె నీకింపు నందనందన! ముకుంద!

ఇదిగో భక్తురాలు.

సత్య—ఈమె భక్తురాలా! భక్తుఁడు గాదా?
శ్రీకృ—భక్తికి స్త్రీపురుష భేదము లేదు.
రాధ—హా కృష్ణా! (మూర్ఛిల్లును).
శ్రీకృ—(రాధను జేరి) రాధా! లెమ్ము. లెమ్ము.

తే. గీ. శ్రమలఁబడితివి నాకునై ♦ జలజనయన!
బాల్యమునుండి నాయందు ♦ భక్తి నిలిపి,
తుదకు ధన్యతఁ గంటివి ♦ తోయజాక్షి!
కలరె నిను బోలు ధన్యులు ♦ క్ష్మాతలమున.

రమణీ! ఇంక సంశయింపకుము. నీకు శాశ్వతముగ వశుఁడనగుదును.
రాధ—(లేచును).

సత్య—ఆహా! రాధమ్మా! రాధా! రాధా! యోగినివైతివా? నిన్నుఁజూడఁగ నాకుఁగలిగిన యానందమునకు మేరలేదు. శ్రీకృష్ణునిపై భక్తి నిన్నింతగాఁ జేసినది. నీవంతిధన్యురాలవై తివి. (కృష్ణునిఁ జూచి) కృష్ణా! నీవు చెప్పిన భక్తురాలీమెయేకదా!

నార—అవును. చంద్రుని బింబము యమునయందుఁ జూచి కృష్ణుఁడని భ్రమించి యందుఁబడి కొట్టుకొని పోవుచుండఁగా నాశిష్యులు తీసినారు.

శ్రీకృ—మహాత్మా! వారు నాకు మహోపకారము జేసినారు.

సత్య—రాధా! నేటినుండి నేను నీకు శిష్యురాలను నాకు భక్తిమార్గము నుపదేశింపుము.

నార—కృష్ణా! పరతరాబాల్యవస్థ భక్త్యుద్రేకమున నిన్ను రాధ గాంచినది. కృతార్థతఁ గాంచినది. రాధా! ఇంక నేమికావలయును.

రాధ—మునీంద్రా! నాకుఁ గావలసిన దేమున్నది.

తే. గీ. భక్తపరతంత్రుఁడైనట్టి ♦ వాసుదేవుఁ
డెపుడు నామనఃపీఠి వసించుఁగాక!
భక్తులెల్లరు నీతని ♦ భజన జేసి
ముక్తి గాంతురు గావుతఁ ♦ బుడమియందు.

నార—(తథాస్తు.)

(అందఱు నిష్క్రమింతురు).

ఇది షష్ఠాంకము.

సంపూర్ణము.

శ్రీరస్తు

రాధాకృష్ణ

పాటలు

[శ్రీయుత సోమరాజు రామానుజరావుగారిచే రచింపబడినవి.]

1 లలిత—త్రిశ్రగతి.

లలిత—రాధా యీవెస గనుగొనుమా॥ రాధా॥
రాజితశయ్యాతలంబు॥ రాధా॥
ఈ ధారుణిజలజాక్షు లిందీవరాక్షు లందరిలో।
మాధవసతి। నీయదృష్ట మహాహా సామాన్యమా॥ రాధా॥
ఈవెస విద్యుద్దీపము లింపుగ నమరించితిగా।
మోదముతో విరజాజులు మొగ్గలు బరచితిగా।
ఏదీ యిటుర మ్మొక సారి నీకురులు చెరగ।
సాదరముగ సవరించెద।
సరసుడు కృష్ణుడు మురియగ॥ రాధా.

2 సురటి—ఆదితాళము.

రాధ—కన్నులలేవె। [illegible]
కన్నా॥
కన్నులతోంగని తనువుని నాగనుడు [illegible]।
సారు లలితని మతియింపగ వినవే॥ కన్నా॥
దివ్యమంగళవిగ్రహుడే।
దేదీప్యమాన తేజుడు వినవే। నవ్యకోమల శ్యామలాంగుడే।
నవనీతచోరుడే యదుబాలుడు॥ కన్నా॥

3 లలితరాగం—ఆదితాళం.

లలిత—ఇష్టదైవమగు గోపాలునికయి యీహారము ధరియింపుమా॥ఇ॥
కృష్ణహార మిది కీర్తికరము మది ।
రాజుల కతిశోభాస్పదమగు నీ॥ ఇష్ట॥

4 సురట—ఆదితాళము.

రాధ—ఖిన్నముగనుంటినా । నాథుడు పనివడి వడిదెల్పుమా శారదా ॥ప॥
ఏసారసాక్షియొ నియ్యాజగన్మోహనుని యాకర్షించెనో ॥ప॥
పలుకవదేల । పలికింతు వేల ।
సలలితాంగుడేమాయెను శారద ।
నిలచిద్వారమున తెనకై వేచితి ।
యికనైనను రాడేమి కర్మమో ॥ప॥

5 సింహేంద్రమధ్య—ఆదితాళ.

రాధ—తీసివేయుమీ యలంకారము మడియాసలేల నిర్భాగ్యురాల నే॥తీసి॥
మోసగించి యాగోపకుమారుడు నాసవతుల నెవ్వరినో చేరగ ।
గాసిలి కాసెడు దేహంబు కిక కాల్పనా ।
ఘనదలంకారములు॥ తీసి॥

6 యమునకల్యాణి—అటతాళం.

కృష్ణుడు—రామా సుధామా । శ్రీలలామ సోమానన । రామా సుధామా॥ రామా॥
ఆ మోహనాంగి యా । య్యారె శుభాంగి ।
నారీవరాకారీ నాగే లతాంగి॥
సుకుమారి వయ్యారి । వయ్యారి నారీ యేది।

లోకమంది సాటిగా । గనజాలూ పద్మాక్షీ ।
మొందైన । వయ్యారి వాకి యేరీలోకమందిసాటిగా॥

రామాసుధామా॥

7 హంసధ్వని—గి అటతాళములు.

సత్య—ఎవ తెమూలిశ్రము నన్నేమి చేయు ఇంత తారకయుంటినను మ ।
ననుచూచిన గుసగుసలాడెద రిపు॥ ఎవ తె॥
కుట్టకున్న విసముంగల తేలును కుమ్మరిపుర్వాని యంమరుగదనా
ప్రితాపమును గను బరతు నిం॥ ఎవ తెమా।

8 బీక్ ఫలాస్—త్రిశ్రగతి.

సత్య—గౌరకాలమహిమ సవతియయ్యె నిపుడు రాధ ।
వాద అఅఅఅఅఅ గౌరకా కాల ।
ఈయుడవికోతికి మరి । ఈగడసానికి నాథుడు ।
పాయకవసుడయ్యెను । ఋటులయ్యెను ।
విధివ్రాత । వ్రాత ఆఆఆఆఆఆఆ॥ గౌరకా
కులమహితను గుణపహితను విలాసవతినగు నేనే ।
కొలువుననెలయు నే దీనిని గుణముమూని ।
మేగా ... గా ఆ... ఆఆఆఆ॥ గౌరకా॥

9 బ్యా... —అదితాళం.

సత్య—చెప్పెరవా లేదా । నిచేష్టలు సైపను శతమ్ముటముా । చె॥
ఇప్పటికిని రాయభారములు సైచుటలా । రాధకడనుండి॥ చె॥
ఎప్పటికేగతి ముప్పుదెచ్చెదవో ।
యింక నిన్ను విసువను విను శారదా ।
చప్పునహాస్యాస్పదంబుగ మొగమును గాంచకేసిగాని యేమి చెప్పి
తివో॥ చెప్పె॥

కృష్ణు—వలదువలదు సువతిరో । వలవ దితని ప్రిహరించుట

సత్యా—పరిహరింపవలెన । ప్రాణవల్లభుడా ।
పాపాత్ముడ । కారుణ్యగానని॥ చె॥

శౌర—చూడు ఈచెలిని ముందునీవు । నిన్నింతో నేను వేరు ।
కానుచుంటి సంతోగాడు॥

సత్యా—చెప్పెదవా లేదా । నీచేష్టలసైపను కలమర్కటమా॥

10 సారంగ—రూపకము

కృష్ణ—ఏలనీలల వగలింగాగులవగున । హరిణనయన అలుగ ఏ॥
కరుణగనవె । నీదాసుని మరచితివె ।
వగగాదలచెనవే । గురుసదయా ।
కరహృదయా । దరహాసితా । వనవినుతా ।
యదువనితా । వందనమిదె సాదరముగా॥ ఏలనీలల॥

11 బీగ్ వలాస్—త్రిశ్రగతి.

సత్యా—మేలోయి గోపాలబాలా నీమాటలు ।
చాలించు మింకా నాకాశంపుకోటలు॥ మేలో॥

కృష్ణ—ఏలనె నాపై నానేడీకోపము । కరుణగనుము కమలనయన ।
నిరుపమశీల । మనోజలీలము॥

సత్యా—అనృతములాడంగా । తగునటర వెన్నదొంగా ।

కృష్ణ—పడతినిను బాహులతలను బంధింపగరాదటే ।

సత్యా—మేలోయి గోపాలబాలా నీమాటలు

కృష్ణ—ప్రాణసతి నాతో పోరాటమిక చాలనే

సత్యా—నళిననయన నీమృషాభినయములకిక నేమి లెమ్ము చనుము వేగ ।

కృష్ణ—చనగచాల ।

సత్యా—మొండితనమా ।

కృష్ణ—దండమిదిగో॥

సత్య—మేలోయి గోపాల బాలా నీకాటలు॥

12 సారంగ—ధృపద్.

రాధ—సామగానాలోలా। శ్రీగోలాగోపాల॥ సామ॥
ఓనీరజాక్షా। నీనామా। మేపాకు। జీవనా।
ధారమా। ఆనంద గోవిందా॥ సామ॥
బాలగోపాల నీశుభరూపము ప్రత్యక్షమయ్యె బ్రహ్మానందము।
కలిగెశరీరము। పరవశమయ్యెను।
జాలమేల కరుణాలవాల। నన్నేలుకోర మరి
మరివేడితి నిను శ్యామలాకార నిర్వికారా॥ సామ॥
చరాచరములన్నిట గోచరము నీరూపము।
దోషహరణ। దాసభరణ। నిరాకార। నిరంజనా।
పాహిపాహి మాంపాలయ। దయాసింధు దీనబంధు॥ సామ॥

13 సురటి—ఆదితాళం.

సత్య—తగునా తగునా। అతివినయమునను మతి
గలసవతి పదముల కెరగుట॥ తగు॥
కులకాంతలకు సరిచేసెదవా।
ఇదియవమానము వినుమా। యదుకులజుమా॥ తగు॥
కపటవచనములను బలికి। కులట పాలబడితివా।
గడసరి యమునాకాంతకొరకు మురిసి మురిసిపోతివా॥ తగునా॥

14 మాయామాళవ గౌళ—త్రిశ్రగతి.

రాధ—సుమహితశీలా। సుమహితశీలా॥ సు॥
మోహితరీ యకార్యము నొనరించితివమ్మా॥ సు॥
పద్మమాలాతకాగ। భూరిసరితెంబగు సాధుని

పదముపాదప రాగ । పాంసులమగునటు ।

సలిపితి వయ్యా॥ సుమ॥

దాసురాలగుట నా । తనిబాధను గనిసైపను ।

భాసురాంగి నాశికమును । బకనేయుమిక । గమకిచకన్॥

15 సురట—ఆదితాళం.

కృష్ణు—సుందరవదన మదనమోహిని । చంద్రబింబము నారీ ।

నారీ నారీ వయ్యారీ॥ సుంద॥

కనులనీరు ధారగాగ । వగవనేల కోమలీ తగునా ।

ఈవిధమూ । అగునా । సుగుణా । ధరణా॥ సుందర॥

16 రాధనామక్రియ—రూపకం.

మధుర—ఎందుబోయె మా రాధా । సుందరిగనుపడదాయె॥ ఎందు॥

బృందావనవనవీధుల సుందరగోపాలునకై॥ ఎందు॥

ఆందమునందేగతి యాందోళనమందినదో ।

ఇంకను ఈ వియోగంబున । నేగతిదలచినదో । ఎందు॥

17 వాచస్పతి—ఆదితాళం.

రాధ—ఏడి యేడి నా । మనోహరుడు గో ।

పాలకృష్ణుడు । సత్కృతిగాత్రుడు॥ ఏడి॥

కోపమువిడయయి వీడనివాడు । దూరముననని ।

నవ్వెడువాడు । మూడుసారులీవె దొంగవయితివని ।

మురియుచుదాగుడు మూతలాడు వా॥ డేడి యేడి॥

ప్రణయకోపమును బాయగజేసి । పరితాపమునుమది ।

దూరముజేసి । మోహము మోయుచును ।

గరియాగజేసి । ముద్దులాడి మురిపెంబుల జేసి ।

నేను విడచు మానంద బాష్పముల యొప్పునిటికిదవ్వులచప్పరించి

యిది యేమని । నేనడుగగ ।
నీయధరామృతమున కమపానమునిష్ఠైయత॥ దే॥

18 సింహేంద్రమధ్య—ఆదితాళం.

కృష్ణ—కమలముఖి । విమలసఖి యిటు నీకేగతికలిగెగా॥ కమ॥
సుమసుకుమారివి వనమార్గములన మా। నుమనుసుమా॥ కమ॥
(సాకీ) ఓయబలా పరమమునీంద్రులకైన గానరా
నీభక్తియోగంబున కృతార్థవైతివి గా।
వనితాలోకమున శిరోమణివై । వెలుగితివిగా ।
శ్రీమహాయగనీవిం । జామునమున ।
వినరెదగా । కరుణాలోకనముల లో ।
లాక్షి విలోకింపగదే॥ కమ॥

19 మాయామాళవగౌళ—త్రిశ్రగతి.

నారదుడు—ఇదేమిటను ముచితరుణమూ । శ్రీరాధకా కృష్ణనాటక
మంగళ సన్నివేశ॥ ఇదే॥
కనులపండువయ్యెగా । కమలాక్షుని దర్శనమున
ఘనతరప్రేమ స్వరూపకవితాంచిత సుస్వరూపరాధ ।
ప్రణయరసాగాధ । కనులుమూయకు॥ ఇదే॥

20 బేగఢలాస్—త్రిశ్రగతి.

కృష్ణ—ఎందుల కీయలుకా । నీ కెందుల కీయలుకా॥ ఎం॥
సుందరాంగి యాగ్రహింబుజూపదగునె నాపైని॥ ఎం॥
మందయానయిపుడు నీముఖేందుమండలము గనుగొని ।
యానందంబుగ నాదుమహానందసాగరమున దేలె॥ ఎం॥
లక్ష్మీకళానాదశని డందిపుడు నీకెల్లెడ నొక్కుగ ।
తారుణ్యమృతమను గరియింపుడు యింపుగ॥ ఎం॥

21 సురట—ఆదితాళం

సత్య—ఎంతోవచ్చెను తెరగా | దూరపుకొండలు నునుపనుసామెత|| ఎ||
కింటివలెను రాధికయందంబగా ఎంతేని [illegible] వర్ణనచందంబగా
కొండెకృష్ణ [illegible]కోరి వలసినే |
[illegible]వంటి [illegible] | [illegible]మ్మనినాసను [illegible]

22 బ్యా[illegible]—ఆదితాళం.

కృష్ణ—జగంబులను పరిపాలింపగ | భగవంతుడై | జనియించితిని || జగం||
అఘంబులను భూస్థలి దొలగించి | సుఖంబుగా భువినవలోకించి |
దిగింతెముల శాంత్రసి ఘటించి [illegible] |
వగన్ దొలగించి మా[illegible]బుగ | జగం|

23 రాధ నామక్రియ—ఆదితాళం.

రాధ—రాధాకృష్ణయనెడు చతురాక్షరిమ్యా మంత్రమిది వినరమ్మా||
ఆధారంబికముందు జనించెను | నవనీజనులకు మోక్షసాధనము||
రాధయేకృష్ణుడు కృష్ణుడేరాధ | మాధవ మంగళశాసనంబిది||
[illegible]న్మమున [illegible]జన్మమున మందా|జన్మనుమరియేజన్మమునైన |
[illegible]మురహరు [illegible] వనవాలు[illegible]నైనను [illegible]వియించెద||

ఆంధ్రనాటకములు.

[illegible]సాపాసము	0-12	సీతాకల్యాణము	0-8
రామకపోతారము	0-8	సీతావిజయము	1-0
ధీమద్విజ్ఞ	0-12	ప్రహ్లాద	1-0
కరీద్ దావీదము	0-12	రామరావణ సంగ్రామం	1-0
కృష్ణరాయవిజయము	0-12	లంకాదహనము	1-1
ఫాలాక్ష విజయసర్	0-12	మహాభారతము	1-4
సంపూర్ణ భాగవతము	1-0	చిత్తూరు ముట్టడి	0-12
రతికంఠాభరణము	1-0	సంపూర్ణ శ్రీకృష్ణచరిత్ర	1-0
శారదావిజయము	0-12	తులసీదేవి	1-0
రుక్మిణీకల్యాణము	1-0	సతీతులసి	1-4
సత్యహరిశ్చంద్రీయము	1-2	మురారి	0-12
సత్రాజిత్ తీయము "	0-14	మాళవిక	0-12
బుద్ధిమతీవిలాసము "	1-0	ప్రభాకర	0-8
ఉత్తరరాఘవము	1-4	సురాజ్ఞద్దాల	0-8
జయంతజయపాల	0-12	హాస్యప్రహసనలు	0-6
రసపుత్రవిజయము	1-0	ప్రియమానసోపారము	0-10
రాణాప్రతాపసింగ్	1-0	శ్రీరామప్రవాసము	0-8
ప్రతాపరుద్రీయము	1-8	శ్రీరామోద్యోగము "	0-8
కన్యాశుల్కము	1-0	శ్రీరామ విజయము "	0-8
కోవనారా	1-4	శ్రీరామాశ్వమేధము "	0-8
గులేబకావళి	1-0	పాదుకాపురము "	0-12
జనకచంద్ర చంద్రరేఖావిజయం	0-12	రాయచూరు ముట్టడి "	0-8
ప్రజ్ఞామాదవము	0-12	శ్రీనివాసకల్యాణము "	0-8
తులసీదాస్	1-0	రసపుత్రవిజయము "	1-0
ఆంధ్రనాటకకృతులు	1-0	సారంగధర "	0-12
డిటో రెండవభాగము	0-12	విజయలక్ష్మి "	0-12
మణిమాల	0-12	వేశ్యావరధర్మము భా I "	1-0
అపవాదకళంకము	0-6	వేశ్యావరధర్మము భా II "	0-12
ధీమద్విజ్ఞ	0-12	విచిత్రవిచిత్రమాల	0-12

కంధుల గోవిందం,

[illegible] అండ్ పబ్లిషర్,

బెజవాడ, కృష్ణాజిల్లా

ఆంధ్రనాటకములు.

నవరత్న చింతామణి	1- 0
అనసూయ	1- 0
బొబ్బిలియుద్ధము కో॥ కృ॥	1- 0
వేణీసంహారము వే॥ సు॥	1- 0
విక్రమోర్వశీయము ,,	0- 8
చండకౌశికము ,,	0-10
అభిజ్ఞాన శకుంతల ,,	1- 0
సంపూర్ణోత్తర రామాయణం	1- 4
కుశలవ వే॥ సు॥	0-12
సారంగధర	0-13
సువర్ణపాత్రి రా॥ నా॥	1- 0
సుమతీదేవి బు॥ కో॥	0-12
సంపూర్ణ భారతము పిం॥ న॥	1- 4
భక్త కబీర్ కో॥ సు॥	1- 0
పాదుకాపట్టాభిషేకం	1- 0
శ్రీకృష్ణ తులాభారము	0-12
కనకతార	0-10
సౌగంధికము గుం॥ జా॥	0- 8
మాతృదాస్యవిమోచనము	0-12
సంస్కారిణి దా॥ పుం॥	1- 0
సత్యహరిశ్చంద్ర కా॥ వీ॥	0-12
లంకాదహనము	0- 8
ప్రతిజ్ఞాపాండవము	0-12
గర్వభంగము	0-10
పకీరుబకావళి	1- 0
మహానంద కో॥ సు॥	0-12
చింతామణి రా॥ నా॥	1- 0
మహానంద	11 0
సావిత్రి ద్రో॥ సీ॥	0-12
కన్యకాపరమేశ్వరి కా॥ పా॥	1- 0
రంగరాయకదనము	1- 0
చిత్రనళీయము బు॥ శ్రీ॥	1- 6

హరికథలు.

ఓ. బాలాజీ దాసుగారివి.

నలచరిత్ర	0- 8
గయోపాఖ్యానము	0- 8
జయప్రద	0- 8
రుక్మాంగద	0- 8
కుశలవ	0- 8
ద్రౌపదీమానసంరక్షణం	0- 6
కృష్ణానందదాయిని	0- 6
పురందరదాసు చరిత్ర	0- 6
నారదాసు చరిత్ర	0- 6
ప్రియంవద చరిత్ర	0- 6
హరిశ్చంద్రోపాఖ్యానము	0- 6
[illegible]	0- [illegible]
డిటో రెండవభాగము	0- 6

ఆ. నారాయణదాసు గారివి.

సావిత్రీచరిత్రము	0-12
మార్కండేయ	0-13
జానకీశపథము	1- 0
ధ్రువచరిత్రము	0- 8
అంబరీషచరిత్రము	0- 8
గజేంద్రమోక్షము	0- 8
హరిశ్చంద్రోపాఖ్యానము	0-12

కందుల గోవిందం,
బుక్కు సెల్లరు అండ్ పబ్లిషర్,
తెనాలి, కృష్ణాజిల్లా

14999